ఆంధ్రపత్రిక

సచిత్రవారపత్రిక



4 అణాలు

16-5-51

విషయానుక్రమణిక
16 మే 1951

ఆంధ్రపత్రిక

సంవత్సరచందా
రు. 12-0-0
విడిపత్రిక
4 అణాలు

ప్రతి బుధవారము
ప్రకటింపబడును
Founder : K. NAGESWARA RAO

సంపుటము 43
సంచిక 35
16-5-51

ఖర సంవత్సర వైశాఖ శుద్ధ దశమి బుధవారము

రాజ్యాంగ నిబంధనలలో సవరణలు

[సీతారామ్]

రిపబ్లిక్ రాజ్యాంగం అమలుజరిగిన 18 మాసాలలో నిబంధనలను సవరణ చెయ్యవలసిరావడం, లిఖిత రాజ్యాంగాలు అములులో ఉన్న పాశ్చాత్య దేశాలవారికి ఆశ్చర్యం కలిగించవచ్చును. కాని మన రాజ్యాంగాన్ని పరిశీలించినట్లయితే, ఇందులో ఆశ్చర్యపడవలసినదిలేదని తెలుస్తుంది. శాసన నిర్మాణం, పరిపాలనా విధానం, ప్రజల స్వత్వాలు మొదలైన వానిని పదాల ఇనపగోడలమధ్య బంధించి నిర్వహించడం సామాన్యంకాదు. కాలమాన పరిస్థితుల పరిణామాలకు మన రాజ్యాంగం బొత్తిగా తావివ్వదు. కనీసం రాజకీయపక్షా లన్నిటికీ సమ్మతమైనదని కూడా చెప్పుకోడానికి వీలులేదు. కాంగ్రెస్ అధికారంలోనుంచి నిష్క్రమించవలసిన రోజున, మరే రాజకీయపక్షం అధికారంలోకి వచ్చినా, రాజ్యాంగ నిబంధనల్ని సవరణచెయ్యక మార్గాంతరం ఉండదని అందరికీ తెలిసినవిషయమే. అయితే కాంగ్రెస్ తన అధికారాన్ని సుస్థిరపరచుకోడానికి ఇటువంటి రాజ్యాంగం నిర్మించిందని చెప్పడంలేదు. కాని ఆస్తిహక్కులు, వ్యక్తి స్వత్వాలు, న్యాయస్థానాల అధికారాలు, శాసననిర్మాణ విధి మొదలైన అంశాలలో రాజ్యాంగం విధించిన నిబంధనలు అన్నీ అన్యరాజకీయ పక్షాలకు సమ్మతం కాజాలవని మాత్రమే ఇక్కడ చెప్పదలిచినది.

ఈ అంశాలలో ఆదినుంచీ కాంగ్రెస్ నాయకులకు స్థిరమైన అభిప్రాయాలు లేవని రాజ్యాంగ పరిషత్తులో పూర్వచర్చలే నిరూపించాయి. ఆస్తిహక్కుల విషయమై అనుభవాన్ని గమనించినట్లయితే ఇది స్పష్టపడుతుంది. పూర్తి నష్టపరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం ఎవరి ఆస్తినీ హరించరాదనీ, ఆస్తిహక్కు అనుల్లంఘనీయమనీ, పరిపాలనా వ్యవహారంలో అవసరమైనప్పుడే ప్రభుత్వం ఆస్తులను వశపరుచుకోవచ్చుననీ, అప్పుడైనా పూర్తి పరిహారం ఇవ్వాలనీ నిబంధనలు విధించబడ్డాయి. కాని ప్రభుత్వం హస్తగతం చేసుకుని నిర్వహించే వ్యాపార పారిశ్రామిక వ్యవహారాలలో వ్యక్తులు, వ్యాపార సంస్థల పోటీని అణచడానికి యత్నిస్తే ప్రజలకు మార్గాంతరం ఉండదు. ఈ రెండు తత్వాలకీ ఎలా పొందుకుదురుతుందో కాంగ్రెస్ ఆర్థిక రాజ్యాంగ నీతివేత్తలకే తెలియాలి. ఆస్తిహక్కులు అనుల్లంఘనీయమని నిర్వచించిన కాంగ్రెస్ ప్రభుత్వం, అంతర్జాతీయ సంస్థలో ఆస్తిహక్కును వ్యక్తిస్వత్వాలలో చేర్చరాదనే తీర్మానానికి అనుకూలంగా ఓటు చేసింది.

ఈ రీతిగా పరస్పర విరుద్ధ తత్వాలకు చోటిచ్చిన రాజ్యాంగంలో ఇప్పటికిప్పుడు సవరణలు చెయ్యవలసిరావడం ఆశ్చర్యం కాదు. కాని ఆశ్చర్యం కలిగించే విషయం ఏమిటంటే, పండిట్ నెహ్రూ ఆదిలో ప్రతిపాదించిన ఆశయతీర్మానంలో కొన్ని ముఖ్యాంశాలకే విరుద్ధమైన నియమాలనిప్పుడు ఈ సవరణలద్వారా ప్రవేశపెట్టడానికి యత్నించడం.

ఇటీవల న్యాయస్థానాలిచ్చిన తీర్పుల మూలంగా ప్రస్తుత సవరణలు చేవలసి వస్తున్నదని భారత ప్రభుత్వం చెప్తోంది. ఈ సవరణలు ముఖ్యంగా జమీందారీల రద్దు, ప్రభుత్వం వశంచేసుకునే పారిశ్రామిక వ్యాపారాది సంస్థలు, వాక్స్వతంత్ర్యం, హీనస్థితిలో ఉన్నవారి సముద్ధరణ, జమీందారీ రద్దు శాసనాలకు సంబంధించినవి. ఈ సవరణలవల్ల ప్రభుత్వం ఇప్పుడు కోరుకునే మార్పులకంటె, వీని ఆధారంతో వివిధరాజ్యాలుచేసే మార్పులు అధికం కాగల అవకాశం ఉంది. పారిశ్రామిక వ్యాపారాది సంస్థలను వశపరుచుకోడంలో ప్రభుత్వాలు పక్షపాతం చూపినట్లయితే ఎవరూ నోరెత్తడానికి వీలుండదు. హీనస్థితిలో ఉన్న వర్గాలవారెవరో నిర్ణయించే అధికారం పూర్తిగా రాష్ట్రప్రభు

అంకెలు, అక్షరాలు

ఉత్తర దక్షిణాలకి, తూర్పు పడమరలకి
కొరియాలో యుద్ధం జరుగుతోంది ;
కొరియా దేశపటం మొహం మీదికి
చీకట్ల చావు ముసుగు లాగబడుతోంది.

మరో ప్రపంచయుద్ధం తాలూకు నిప్పురవ్వ
కొరియాలో నెమ్మదిగా రాజుకుంటోంది ;
మెడవిరిగి, రెక్కలు తెగిన శాంతి గువ్వ
కొన ఊపిరితో కొట్టుకుంటోంది.

"ఈవారం ఎనభైవేలమంది హతులయ్యా"రనివార్త.
అంకెలు. పగలవు. పలకవు. ప్రవహించవు.
"నూటెనభైవేలమంది గాయపడ్డా"రని మరోవార్త.
అంకెల్లో వ్యక్తుల ప్రత్యేకముఖాలు కనిపించవు.

దురాక్రమణదారుల్ని తీవ్రంగా ఖండిస్తాం.
సంపాదకీయాలు చదివేసి ఆవులిస్తాం.
మిత్రుల్తో 'ఇజాల'లో నిజానిజాలు చర్చిస్తాం.
మరీ గుండె బరువెక్కితే గేయాలు రాస్తాం.

కొరియా భూగర్భాన కిక్కిరిసిన కంకాళాల్లో
ప్రతీకారవాంఛ గలగల మోగుతోంది ;
మధ్యాహ్నవేళ హాన్‌నది కెరటాల్లో
ఎర్రరంగు తన కర్థం ఏమిటని అడుగుతోంది.

"కొరియా ఈ నాడొక శ్మశానవాటిక"
అక్షరాలు పలకవు. పగలవు. గుర్తులుకూడా మిగలవు.
"కొరియా తెరదించని విషాదాంతనాటిక"
అక్షరాల్లోంచి వ్యక్తుల త్రివర్ణచిత్రాలు పెగలవు.

—సవ్యసాచి—

త్వాలకే ఇవ్వబడుతోంది. దేశంలో వ్యావసాయికాభివృద్ధికి ప్రస్తుత శిస్తు విధానం భూమి యాజమాన్యపుహక్కు, కౌలుదారీ విధానాలలో పెద్దమార్పులు తీసుకురావాలంటే ఈ సవరణలు చాలవు. ఇటువంటి సవరణలవల్ల దేశానికి ఉపకారంకంటె అపకారమే ఎక్కువ కలగవచ్చును. అయితే ఈ రాజ్యాంగ నిబంధనలు కాలపరీక్షకు ఎలానూ తట్టుకోలేవు కాబట్టి ఇప్పుడు తెచ్చే సవరణలే శాశ్వతమని కాని, ఈ నిబంధనలే శాశ్వతమని కాని భయపడవలసిన అవసరం ఉండదు.

ప్రజాస్వామ్యంలో అధిక సంఖ్యాక వర్గాల పరిపాలనకు తావేర్పడుతోందనుకోడం పొరపాటు. పార్లమెంటరీ రాజకీయాలు ఆ రీతిగా వర్తించవు. అల్పసంఖ్యాకవర్గాలవారికీ అధిక సంఖ్యాక వర్గాలవారికీ సమానంగా న్యాయం చేకూర్చగలిగినప్పుడే ఏ రాజకీయపక్షమైనా ప్రజల విశ్వాసం పొంది పరిపాలనను సుస్థిరపరచగలుగుతుంది. ప్రస్తుతం కాంగ్రెస్ రాజకీయాల దృష్ట్యా ఇటువంటి ఆశకి ఆధారం లేదు.

వాక్స్వాతంత్ర్యానికి సంబంధించిన సవరణను సరిగ్గా ఎన్నికలముందు ఈరీతిగా తీసుకురావడంలో న్యాయం కనపడదు. హత్యలకు పురికొల్పే ఉపన్యాసాలను చర్యలను అరికట్టవలసిన మాట నిజమే. కాని నేరవిచారణద్వారా (కుట్ర నేరంతో చేర్చి) అరికట్టవలసినదిపోయి, దీనికోసం ప్రభుత్వాలకు అసాధారణ అధికారాలిస్తున్నారు. ఈ లోపాన్ని సరిదిద్దడానికి బదులు రాజకీయ పాక్షికావసరాలను నెరవేర్చుకోడానికి అధికారులు ఈ సవరణను ప్రయత్నించినట్లయితే, దానికి మందుండదు. పరువునష్టం మొదలైన నేరాల నిర్వచనను విస్తరింపచేసి పత్రికా స్వాతంత్ర్యాన్ని అరికట్టడానికి ఈ సవరణ దోహదం కాగలదు. జాతీయ జీవనంలో అన్యనేరాలకంటె వ్యాపార రాజకీయ నేరాలు అధికమౌతున్న ప్రస్తుతకాలంలో, అత్యవసరమైన పత్రికా స్వాతంత్ర్యాన్ని, వాక్స్వాతంత్ర్యాన్ని ఈరీతిగా అరికట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. ప్రజాస్వామ్య విధానం పూర్తిగా వోట్లువేసే ప్రజల విచక్షణాశక్తి, రాజకీయ పరిజ్ఞానం మొదలైనవాని పైనే ఆధారపడి ఉంటుంది. మన రిపబ్లిక్ వ్యవస్థను సార్థకపరుచుకోవాలంటే, పత్రికలద్వారా ప్రజలకు సర్వ విషయాలనూ తెలియచెప్పవలసిన అగత్యం ఉంది. ఈ ఏకైక సాధనాన్ని అరికట్టినట్లయితే మన ప్రజాస్వామ్యం నిరర్థకమౌతుంది.

ప్రపంచశాంతి ఒక్కటే కాక అన్ని దేశాలూ ఈనాడు అంతర్జాతీయ వ్యవహారాలపైన ఆధారపడి ఉన్నాయి. మన దేశం బాగోగులు, ఆర్థికాభివృద్ధి, మన ఆహార సమస్య అన్నీ అన్యదేశాలతో బాంధవ్యంపైన ఆధారపడి ఉన్నాయి. ఈ స్థితిలో అన్యదేశాలపట్ల విమర్శలను నిషేధించ యత్నించడంవల్ల ఎంతైనా హాని జరిగే వీలుంది.

తాత్కాలికావసరాలకోసం ప్రవేశపెట్టబడుతున్న ఈ సవరణల ఫలితాలు విపరీతంగా పరిణమిస్తే, త్వరలోనే సవరణలకు మళ్ళీ సవరణలు ప్రవేశపెట్టవలసిన అవసరం వచ్చినా ఆశ్చర్యపడ నక్కరలేదు. ★

డైరీ

సోమవారం, మే 7:

—జపాన్‌తో సంధికోసం అమెరికా సూచించిన ప్రతిపాదనలను రష్యా నిరాకరించి, కమ్యూనిస్టు చీనా ప్రభుత్వాన్ని కూడా సంధి సమాలోచనలలో ప్రవేశ పెట్టాలని చెప్పింది.

—ఫ్రెంచి ఎన్నికల విధానంలో సంస్కరణలు ఫ్రెంచి నేషనల్ ఎసెంబ్లీ ఆమోదం పొందినాయి.

—ప్రపంచ ఆరోగ్య సమావేశం జినీవాలో సమావేశమయింది.

—దేశంలో శాంతి భద్రతల నిమిత్తం సవరణ చెయ్యబడిన ప్రివెంటివ్ డిటెన్షన్ ఆక్టు రాజ్యాంగ నియమాలకు విరుద్ధం కాదని సుప్రీంకోర్టు, మద్రాసు శాసన సభ్యుడు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు మొదలైన వారి పిటషన్‌లో తీర్పు ఇచ్చింది.

—జిల్లాబోర్డుల పరిపాలనా విధానాన్ని సంస్కరించడానికిగాను విషయ పరిశీలన నిమిత్తం మద్రాసుప్రభుత్వం ఏడుగురు సభ్యుల విచారణసంఘాన్ని నియమించింది.

మంగళవారం, మే 8:

—మానవస్వత్వ నిర్వచనసంఘంలో ఆస్తి హక్కును చేర్చరాదనే తీర్మానం ఆమోదించబడింది. ఈ తీర్మానానికి రష్యా, బ్రిటన్, భారతదేశం మొదలైనవి అనుకూలంగానూ, అమెరికా, పాకిస్తాన్ మొదలైనవి ప్రతికూలంగానూ వోటు చేశాయి.

—పెకింగ్ ప్రభుత్వం ప్రమేయానికి సమ్మతించక, రష్యా కలిసిరాకపోయినా సరే జపాన్‌తో శాంతి ఒడంబడిక యత్నాలను కొనసాగించగలదని అమెరికన్ విదేశాంగ కార్యాలయం ప్రకటించింది.

—చీనాలో హాంకో, చుంకింగ్, చాంగ్‌షా, చింగ్‌టావో నగరాలలోని షెల్ ఆయిల్ కంపెనీ ఆస్తులను ప్రభుత్వం వశపరుచుకుంది.

—సిరియా, ఇజ్రాయల్ ప్రభుత్వాలను యుద్ధం మానాలని ఆదేశిస్తూ భద్రతా మండలిలో ప్రవేశపెట్టబడిన తీర్మానాన్ని ఇజ్రాయల్ ప్రభుత్వం ముందే నిరాకరించింది.

—జనరల్ మెకార్థర్ అనంతరం సైనిక వ్యవహార విచారణసంఘం (అమెరికన్ కాంగ్రెస్) జనరల్ మార్షల్‌ను పరిశీలించ నారంభించింది.

—దక్షిణాఫ్రికా ప్రభుత్వం జాతి విచక్షణ విధానాన్ని నిరోధించడానికి శ్వేతజాతేతరులందరూ ఏకమైనారు.

—పారిశ్రామికాభివృద్ధి నిమిత్తం టారిఫ్ కమిషన్ నియామకంకోసం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబడిన బిల్లు సెలక్టుకమిటీ పరిశీలనకు ఒప్పగించబడింది.

—ఢిల్లీ సంప్రదింపుల అనంతరం మద్రాసుప్రభుత్వం పంచవర్ష ప్రణాళికను ఎలా సవరణచేయవలసి వస్తున్నదీ మంత్రి భక్తవత్సలంగారు వివరించారు.

బుధవారం, మే 9:

—క్రిముల వల్ల అంటువ్యాధులను వ్యాపింపచేసినట్లు అమెరికన్ సేనలపైన కొరియా కమ్యూనిస్టుప్రభుత్వం ఆరోపించింది.

—ఉత్తరకొరియాలో సిన్యుజూ నగరం సమీపంలో ఉన్న ఒక రహస్య విమానాశ్రయాన్ని అమెరికన్ విమానాలు పూర్తిగా ధ్వంసం చేశాయి.

—పర్షియా నూనెపరిశ్రమ విషయమై సంప్రదింపులకు తావులేదని పర్షియా ప్రధాని డా॥ ముసాదిక్ బ్రిటిష్ విదేశాంగ మంత్రికి తెలియపరిచాడు.

—బియ్యం సప్లైనిమిత్తం బర్మాతో భారతదేశానికి అయిదు సంవత్సరాల వ్యాపారపు టొడంబడిక కుదిరింది.

—టార్కేలో అంతర్జాతీయ వ్యాపార సమావేశం ఫలితంగా భారతదేశానికి వ్యాపార సుంకాలరీత్యా కొంతభారం తగ్గించడానికి ఏర్పాటయింది.

—హైదరాబాద్ కమ్యూనిస్టు నాయకుడు మక్దుం మొహియుద్దీన్ హైదరాబాద్‌కు ఆరుమైళ్లలో ఉప్పలవద్ద అరెస్టయినాడు.

—ఆంధ్రరాష్ట్ర నిర్మాణం అర్థిస్తూ అయ్యదేవర కాళేశ్వరరావు, నీలం సంజీవి రెడ్డిగార్లు మంత్రి రాజగోపాలాచారిగారి వద్దకు రాయబారం వెళ్లారు.

—వస్త్ర పంపకం గురించి ఢిల్లీలో సప్లయి శాఖామంత్రుల సమావేశం చర్చించి కొన్ని మార్పులు చెయ్యడానికి నిశ్చయించింది.

—దేశంలో ఆహారస్థితి క్రమంగా బాగుపడుతున్నదని మంత్రి రోమ్ విక్టోరియా చెప్పారు.

గురువారం, మే 10:


—చీనాకు రబ్బర్ సప్లైలు నిలిపివేయబడినాయనీ, వ్యాపార నిర్బంధాల విషయమై బ్రిటన్ అమెరికన్ విధానాన్ని అనుసరిస్తుందనీ షాక్రాస్ బ్రిటిష్‌పార్లమెంట్‌లో ప్రకటించారు

—జపాన్ తిరిగి సాయుధ బలాలను నిర్మించుకోడం వ్యక్తిగతంగా తన కిష్టం లేదని జపాన్ ప్రధాని యొషీడా చెప్పాడు.

—ప్రభుత్వ వశం కానున్న పర్షియా నూనె పరిశ్రమను నిర్వహించడానికి రష్యా నిపుణులసహాయం ఇవ్వచూపినట్లు బ్రిటిష్ అధికారులు చెప్పారని అమెరికన్ యునైటెడ్ ప్రెస్ లండన్ విలేఖరి తెలిపాడు.

—దక్షిణకొరియా ప్రభుత్వం దుష్పరిపాలనపట్ల నిరసనతో ఉపాధ్యక్షుడు రే షియుంగ్ రాజీనామా నిచ్చాడు.

(43-వ పేజీ చూడుడు)



సోమనాథ దేవాలయం, పార్శ్వ దృశ్యం.

సోమనాథ దేవాలయం
జ్యోతిర్లింగ పునఃప్రతిష్ఠ

★

దౌర్జన్యంతో ప్రజల మత విశ్వాసాలను అణచడం అసాధ్యమని సోమనాథ దేవాలయచరిత్ర నిరూపిస్తుంది. పాశుపత సంప్రదాయానికి చెందిన ఈ శైవమతకేంద్రం, మహమ్మదీయుల పరిపాలన కాలంలో హిందువుల విశ్వాసబలానికి ఆలంబనమయింది. ఈచరిత్రాంశాన్ని బట్టి, హిందూమత తత్వం నాశరహితమైనదని హిందువులు విశ్వసిస్తారు.

సోమనాథ దేవాలయం సౌరాష్ట్ర రాజ్యకూటంలోని జునాగఢ సంస్థానానికి చెందిన ప్రభాస పట్నంలో ఉంది. ఈ ఆలయానికి రెండు ఫర్లాంగుల దూరంలో శ్రీకృష్ణుడు నిర్యాణం చెందిన పుణ్యతీర్థమని హిందువులు విశ్వసించే "దేహోత్సర్గం" ఉంది.

ఆలయప్రాకారాలనంటి ఘోషించే సాగర తరంగాలవలెనే సోమనాథ దేవాలయంకూడా అనాదినుంచీ ఇక్కడే ఉందనీ, అది నాశరహితమైనదనీ హిందువుల విశ్వాసం. పూర్వశిథిల దేవాలయాలన్నీ ఈక్షేత్రంలోనే ఉన్నట్లు పురాతత్వశాస్త్రజ్ఞులు కూడా నిరూపించారు.

సోముడని నామాంతరం కల చంద్రుడే సృష్టిప్రారంభంలో ఇక్కడ జ్యోతిర్లింగం ప్రతిష్ఠించి పశుపతిని ఆరాధించాడని పురాణాలు చెప్తున్నాయి. భారతదేశంలోని మొత్తం 12 జ్యోతిర్లింగాలలో ఇదొకటి. సరస్వతీనది సాగరంలో లీనమయేచోట స్నానమాచరించి మహేశ్వరుని కాళరాత్రిలో ఆరాధించగోరి దక్షప్రజాపతి చంద్రుని శపించాడనీ, అందువల్లనే ఆరాత్రి వచ్చేసరికి చంద్రుడు క్షీణించి తరవాత వృద్ధిపొందుతాడనీ ఒక పురాణగాథ ఉంది. చంద్రుడే ఆలయాన్ని బంగారంతో నిర్మించాడట. తరవాత ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడిక్కడ రజతదేవాలయం నిర్మించాడట.

ఇక్కడ మొదటి దేవాలయం క్రీస్తుశకం మొదటి శతాబ్దంలో నిర్మించబడిందని చరిత్రకారుల అంచనా. దీని శిథిలాలపై


రెండవ దేవాలయం వల్లభపురరాజులచేత నిర్మించబడింది. మూడవ దేవాలయాన్ని ఘూర్జర ప్రతీహారులు నిర్మించారు. ఈ దేవాలయాన్నే అరబ్బీయాత్రీకులు, మార్కోపోలో మొదలైన వారు దర్శించి వర్ణించారు. గర్భగుడిముందు రెండువందల మణుగుల బంగారు గంట ఉండేదిట. గర్భగుడి ప్రక్కనే హేమ, రజత ప్రతిమలు, ఆభరణాలు, లక్షలకు లక్షలు విలువైన వజ్రాలు రత్నాలు, నగలు ఒక మందిరంలో గుప్తపరచబడేవి.

ఘజ్నీ మహమ్మదు 1025 లో ఈ ఆలయంపైన దాడి చేశాడు. హిందువులనేకులు దేవాలయాన్ని కాపాడ్డానికి ప్రాణాలు బలిచేశారు. అది మొదలు ఈ దేవాలయం హిందూమత సంరక్షణకు చిహ్నమయింది. ఘజ్నీ మహమ్మదు మూడవదేవాలయాన్ని పడగొట్టి, లింగాన్ని బ్రద్దలుకొట్టి గుప్తమందిరంలోని సంపదను కొల్లగొట్టి స్వదేశం తీసుకుపోయాడు. అనతికాలంలోనే మాల్వరాజైన భోజుడు, గూర్జరదేశ రాజైన భీముడు నాలుగవ దేవాలయాన్ని నిర్మించారు. 1169 లో కుమారపాలుడనే ఘూర్జర దేశరాజు అయిదవ దేవాలయాన్ని నిర్మించాడు. దీనిని 1297 లో అల్లా ఉద్దీన్ ఖిల్జీ పనుపున అలఫ్‌ఖాన్ ధ్వసం చేశాడు.

(48-వ పేజీ చూడండి)



సోమనాథ దేవాలయంలో మంటపం.



శ్రీకృష్ణుడు నిర్యాణం చెందిన 'దేహోత్సర్గ' పుణ్యతీర్థం.

సీరియల్ నవల:

కౌంట్ ఆఫ్ మాంటే క్రిస్టో

అలెగ్జాండర్ డ్యూమా

33

మరునాటి ఉదయం ఫ్రాంజ్ ముందుగా మేలుకున్నాడు. పరిచారకునికోసం గంటమోగించగా హోటల్ యజమానే స్వయంగా వచ్చాడు: "అయ్యా! నిన్న నేను చెప్పినట్లే సరిగ్గా జరిగిందండి" అన్నాడు విజయగర్వంతో. "మీరు మరీ ఆలస్యంగా వచ్చి పొరపాటు చేశారు. నగరం మొత్తంమీద ఒక్క బండికూడా లేదు. అంటే ఉత్సవం ఆఖరు మూడురోజులికీ బండి ఉండదండి."

"అసలు అవసరమైనది ఆ మూడురోజులికే."

"ఏమయింది?" అంటూ ఆల్బర్ట్ వచ్చాడు. "బండి దొరకనే లేదా?"

"అంతే. నువ్వనుకున్నదే" అన్నాడు ఫ్రాంజ్.

"బలే! నాకెరగని నగర మంటారు. బలే గొప్ప నగరం!" అన్నాడు ఆల్బర్ట్.

హోటల్ యజమాని చెప్పాడు: "అంటే ఆదివారంనించి మంగళవారం సాయంకాలంవరకూ బళ్లులేవు. ఇవ్వాళనించి ఆదివారందాకా కావాలంటే నూరు బళ్లుకూడా వస్తాయి."

"పోనీలే. అదీ కొంత మెరుగే" అన్నాడు ఆల్బర్ట్. "ఇవాళ గురువారం. ఆదివారంనాటి మాట కదా? ఈలోగా ఏం జరుగుతుందో ఎవరికి తెలుసు? చూద్దాంలే."

"ఏం జరుగుతుంది? పదిహేనేండు వేలమంది యాత్రికులు వచ్చిపడతారు. అప్పుడసలే దొరకదు. పోనీ కిటికీ ఒకటి పిలుంటుందా?" అన్నాడు ఫ్రాంజ్ యజమానివైపు తిరిగి.

"ఎక్కడండి?"

"కార్సోవైపు వీధిలోకి చూడ్డానికి."

"ఆ కిటికీలా?" అన్నాడు యజమాని పకపకనీ. "లాభం లేదండి. బొత్తిగా వీల్లేదు. ఆ పక్క భవనంలో అయిదో అంతస్థులో ఒక్కటిమాత్రం ఉండదండి. దాన్ని ఒక రష్యన్ రాజకుమారుడికి రోజుకి ఇరవై బంగారునాణేలకి అద్దెకిచ్చేశాం."

యువకు లిద్దరూ తెల్లబోయి ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు.

ఫ్రాంజ్ ఆల్బర్ట్‌తో ఇలా అన్నాడు: "సరే, ఇంక ఇప్పుడేం చేస్తాం? ఉత్సవాలకి ఈ మాటుకి వెనిస్‌నగరంలో గడుపుదాం. ఇక్కడ బళ్లు దొరక్కపోతే, అక్కడ వీధిబోట్లు దొరక్కపోవు."

"అలాకాదు. ఏమయితే అయింది, ఇక్కడే చూడాలి. ఉత్సవాలు చూడ్డానికే రోమ్‌నగరం వచ్చాను. స్తంభాలెక్కైనా సరే ఇక్కడే చూడాలి."

"పోనీ ఆదివారంవరకూ బండిమాట్లాడి పెట్టమంటారా?" అన్నాడు యజమాని.

"మంచిమాటే అడిగారు!" అన్నాడు ఆల్బర్ట్. "బండి లేకపోతే ప్లీడరు గుమాస్తాల్లాగ రోడ్డవెంబడి పరుగులెత్తుతా మనుకున్నారా?"

"అయితే ఇప్పుడే బండిమాట్లాడతాను. ఇప్పుడే తీసుకు రమ్మంటారా?"

"గంటలో రమ్మనండి."

గంటలో బండివచ్చి హోటల్ముందు నిలిచింది. అసలది పూర్వాశ్రమంలో ఏ గడ్డిబండో తెలియదు కాని ఉత్సవాలకోసం మార్చి, అలంకరించి తయారుచేశారు. ఎలాఉంటేనేం? ఆఖరి మూడురోజులికీ ఈ బండైనా వస్తే బాగుండు ననుకున్నారు యువకు లిద్దరూ.

ఫ్రాంజ్, ఆల్బర్ట్‌లు ఇద్దరూ బండెక్కి కూర్చున్నారు. నౌకరు వెనకబల్లపైకెక్కాడు. "ఎక్కడికి పోనివ్వమంటారు బండిని?" అని అడిగాడు.

"ముందుగా సెంట్ పీటర్స్ చర్చికి, తరవాత కలోసియమ్‌కి" అన్నాడు ఆల్బర్ట్. కాని సెంట్ పీటర్స్ చర్చిని చూడ్డానికైతే ఒక రోజు, పరీక్షగా చూడ్డానికైతే ఒకమాసం పట్టుతుందని ఆల్బర్ట్‌కి తెలియదు. ఆ రోజంతా చర్చిలోనే గడిచిపోయింది. ఉన్నట్టుండి అకస్మాత్తుగా పొద్దువాలినట్లు కనపడింది. ఫ్రాంజ్ జేబుగడియారం తీసి చూశాడు. అప్పుడే నాలుగున్నరయింది. ఇద్దరూ హోటల్‌కి తిరిగి వెళ్లారు. బండిని మళ్ళీ రాత్రి ఎనిమిదిగంటలకి రావాలని ఫ్రాంజ్ చెప్పాడు. కలోసియమ్‌ని వెన్నెలలో ఆల్బర్ట్‌కి చూపించాలని ఫ్రాంజ్ కోరిక. ఇద్దరూ భోజనానికి కూర్చున్నారు. భోజనం ఒక మోస్తరుగా ఉంది. అది పూర్తికాగానే యజమాని ఇద్దరివద్దకూ వచ్చాడు. భోజనం ఎట్లా ఉందని కనుక్కోడానికి వచ్చాడనుకున్నాడు ఫ్రాంజ్. అనుకుని పొగడ్డం ప్రారంభించబోతుంటేనే యజమాని అందుకున్నాడు: "మీకు చాలా బాగున్నందుకు సంతోషమే. కాని ఇందుకోసం రాలేదు నేను. ఎనిమిది గంటలకి బండి తీసుకురమ్మని మీరు చెప్పారుట కామా? కలోసియమ్ వెళ్లాలనుకుంటున్నారట నిజమేనా?"

"అవును."

"నగర ప్రాకారంచుట్టు తిరిగి వెళ్లాలనుకున్నారా?"

"అవును."

"కాని అలా వెళ్లలేరండి."

"వెళ్లలేమా?"

"లేరండి, ఆ దారి చాలా ప్రమాదమైనదండి, అక్కడ పేరుపడ్డ పెద్ద గజదొంగ లూగీవాంపా ఉంటాడు."

"కాని ఆ దారిని వెళ్లి గియవానీ పక్కనించి తిరిగి రావాలనుకున్నానే?"

"లాభం లేదండి. వెళ్లడం ఆ దారిని బాగానే వెడతారు కాని తిరిగి ఈ దారిని రావడం ఒట్టిదండి."

అనువాదం: సీతారామ్

"అదేమిటి ?"

"రాత్రిపడితేచాలు, ప్రాకారానికి ఏభైఅడుగుల్లోకి ఎవ్వరూ వెళ్లలేరు. వెడితే చిక్కుకున్నారన్నమాటే."

ఆల్బర్ట్ ఫ్రాంజ్‌తో అన్నాడు: "బలే. మంచి తరుణం దొరికిందోయ్ మనకి. ఇప్పుడు మన మంటే ఏమిటో తెలియ చేద్దాం. బండినిండా మందు, గుళ్లు నింపి తుపాకులు, పిస్తోళ్లు దాచిపెడదాం. మనల్ని పట్టుకోడానికి లూగీవాంపా వస్తాడు. మనమే వాణ్ని పట్టుకుందాం. పట్టుకుని తీసుకొచ్చి పోప్‌కి బహుమతిగా ఒప్పగిద్దాం. ఇంత సహాయం చేసినందుకు మనకి ప్రతిఫలం ఇస్తానంటాడు పోప్. అప్పుడు మనం ఒక బండీ రెండు గుర్రాలూ ఇప్పిస్తే చాలునంటాం. ఆ బండిలో తిరిగి ఉత్సవం అంతా చూస్తాం. రోమన్లు మనల్ని సింహాసనం ఎక్కించినంత పనిచేస్తారు. లోకరక్షకులని మనకి బిరుదు లిస్తారు."

ఆల్బర్ట్ ఈ ఉపాయం చెప్తున్నప్పుడు పస్త్రీనీ ముఖవైఖరి వర్ణించడం కష్టం. ఇలా అన్నాడు: "ఆ దొంగ లొచ్చినప్పుడు మీ రేమీ చెయ్యలేరు. డజనుమంది చీకటి చాటునుంచి అకస్మాత్తుగా వచ్చి పైనపడితే, మీరేం చెయ్యగలరు ?"

"అవును. బాగా చెప్పారు" అన్నాడు ఆల్బర్ట్. "ఏముంది ? నన్ను చంపుతారు."

ఫ్రాంజ్ అన్నాడు: "మహ సులువుగా చెప్పావ్ ! నీ జవాబు అమోఘంగా ఉంది. అయితే, ప్రాణాలకి ఇలా ముప్పు తెచ్చుకోడం శుద్ధ అవివేకం." తరవాత పస్త్రీనీవంక తిరిగి, "మాస్టండి. ప్రమాదం కోరి తెచ్చుకోవాలనే రకం కాదు నేను. అసలు లూగీవాంపా అంటే ఎవడు? అడవుల్లో గొడ్లుకాసుకునే వాడా? లేక పెద్దనవాబులా ఉంటాడా? యువకుడా? పెద్దవాడా? పొట్టిగా ఉంటాడా ? పొడుగ్గా ఉంటాడా ? ఎలా ఉంటాడో వివరంగా చెప్పండి. తటస్థపడితే గుర్తుపట్టాలి."

"వాణ్ని గురించి నాకంటె బాగా తెలిసినవా డెవడూ లేడండి. అతని చిన్నతనం నాకు బాగా తెలుసు. ఒకనాడు నేను అతనిచేతుల్లో చిక్కాను. కాని నన్ను గుర్తుపట్టి విడిచిపెట్టేశాడు. విడిచిపెట్టినందుకు డబ్బడగలేదు సరిగదా, నాకు జేబు గడియారం ఒకటి బహుమతిచ్చి, తన చరిత్రంతా చెప్పాడు."

"ఏదీ గడియారం చూపించండి" అన్నాడు ఆల్బర్ట్.

పస్త్రీనీ జేబులోనించి ఒక గడియారం తీశాడు. దానిపైన నిర్మాత పేరు, ఒక రాజచిహ్నం ఉన్నాయి.

"బలే బాగుంది" అన్నాడు ఆల్బర్ట్. "సరిగ్గా ఇటువంటిదే నాదగ్గిరా ఒకటుంది. ఇదిగో. ఇది మూడువేల ఫ్రాంకులికి కొన్నాను" అంటూ తన గడియారం తీశాడు.

"సరే అతని చరిత్ర చెప్పండి" అన్నాడు ఫ్రాంజ్. "అతన్ని చిన్నతనంలో ఎరుగుదు నన్నారు. అతి నిప్పుడు యువకుడేనా ?"

"యువకు డంటా రేమిటి ? అతని కిప్పుడు ఇరవై రెండేళ్లే ! పెద్దపేరే తెచ్చుకుంటాడు లెండి."

"పొట్టిగా ఉంటాడా? పొడుగ్గా ఉంటాడా?"

"మధ్యరకం అనచ్చు." ఆల్బర్ట్ వంక చూసి "మీ అంత పొడుగుంటాడు. ఒక కౌంట్‌కి చెందిన ఎస్టేట్‌లో అతను గొడ్లకాపరిగా ఉండేవాడు. అయిదేళ్లప్పుడు అక్కడ చేరాడు. చిన్నతనంలోనే అతనిలో అసాధారణమైన ప్రజ్ఞ కనపడింది. ఏడేళ్లప్పుడు ఒక ఫాదరీదగ్గరకువెళ్లి చదవడం నేర్పమని అడిగాడు. గొడ్లుకాసుకోడంలో అతనికాస్తే తీరికుండేదికాదు. చదువుకోడం కష్టంగా ఉండేది. ఫాదరీమాత్రం శ్రద్ధతీసుకునేవాడు. రోజూ ప్రార్థనలు చెప్పేచోటనించి తిరిగి వచేటప్పు డతన్ని కూడా రమ్మనేవాడు. దారిలో చిన్నచిన్న పాఠాలు చెప్పేవాడు. ప్రతిరోజూ ఉదయం తొమ్మిది గంటలవేళ రోడ్డు పక్క ఒక రాతిమీద కూర్చునేవారు. మూడుమాసాల్లో అతనికి చదవడం వచ్చింది. మరో మూడు మాసాల్లో వ్రాయడం నేర్చుకున్నాడు. అతని చురుకుతనం, తెలివితేటలు, చూసి ఫాదరీ ఈ సంగతి కౌంట్‌తో చెప్పాడు. కౌంట్ అతన్ని పిలిచి చదివించి వ్రాయించి చూశాడు. తన నౌకర్లతోపాటు అతనిక్కూడా బస, భోజనం ఏర్పాటుచేసి జీతం ఇచ్చేవాడు. ఈ డబ్బుతో లూగీ పుస్తకాలు, కలాలు కొనేవాడు. దేన్ని చూసినా దాని ప్రతిచిత్రం వ్రాయడానికి ప్రయత్నించేవాడు. వీలున్నచోటెల్ల తన కత్తితో బొమ్మలు చెక్కేవాడు.

"థెరిసా అనే ఒక చిన్నమ్మాయి కూడా గొడ్లు కాస్తూ ఉండేది. ఇద్దరూ స్నేహంగా ఉండేవారు. అప్పుడే ఇద్దరి సహజలక్షణాలూ కనపడేవి. ఒంటరిగా ఉన్నప్పుడు వాంపా చిత్రలేఖనం, శిల్పం సాగించేవాడు. కాని తరుచు అతన్ని ఉండుండి ఉద్రేకం, కోపం, మాత్సర్యం ఆవహించేవి. ఈ తత్వంవల్ల అతని కాస్తే మందిస్నేహితులు లేక పోయారు. ఇతన్ని లొంగ తియ్యగలిగింది థెరిసా ఒక్కర్తే. ఆడదానిచేతిలో కాక మగవాడిచేతిలో నైతే, ఆ ముక్కని విరగ్గొట్టవచ్చునే గాని వొంచడం సాధ్యం కాదు. థెరిసా అతన్ని వొంచగలిగింది. కాని థెరిసా గుణం మంచిది కాదు. మగవాళ్లని లోబరుచుకోడంలో గట్టిది. చలాకీగా తిరిగేది. వాంపా నెలకి సంపాదించుకునే రెండుస్పానిష్ డాలర్లు, చిత్రాలు అమ్మి తెచ్చే డబ్బూ ఆమె లోలకులకీ, హారాలకీ, బంగారు పిన్నులకీ ఖర్చు పెట్టేసేవాడు. థెరిసా సహజంగా అందగత్తె. అతను కొనిచ్చిన ఆభరణాలు అలంకరించుకుంటే అప్సరస లాగుండేది.

"ఒకనాడు తన పసవులమీదికి ఒక తోడేలు వచ్చిందని వాంపా ఒక నౌకరుతో చెప్పాడు. వాడు అతని కొక తుపాకి ఇచ్చాడు. వాంపా చాలరోజులనించి దీనికోసమే చూస్తున్నాడు. అది మొదలు నిత్యం గురి నేర్చుకుంటూ గడిపేవాడు. మందు, గుళ్లు కొనివాడేవాడు. అది చూసి థెరిసా మొదట భయపడింది. కాని అతని గురిచూసేసరికి ఆమెకీ ఉత్సాహం ఎక్కువయింది. అతను చెప్పినచోట గురితప్పకుండా కొట్టగలిగే నేర్పు సంపాదించాడు.

"ఒకనాడు అడివిలో ఒక మూలనించి తోడేలొకటి వచ్చింది. అది పదగుడులు ముందుకొచ్చిందో లేదో వాంపా గురిచూసి తుపాకితో కాల్చి చంపాడు. వాంపా గంతులు వేసుకుంటూ వెళ్లితోడేల్ని భుజంమీద వేసుకుని ఎస్టేట్‌కితీసుకువెళ్లాడు. లూగీకి మంచి పేరొచ్చింది. ప్రజ్ఞ కలవాడి చుట్టూ పదిమంది భళాభళీ అనే వాళ్లు చేరడం లోకంలో సామాన్యమే. అతని నేర్పు, సాహసం, బలం గురించి అందరూ చెప్పుకుని అతన్ని పొగుడుతూ ఉండేవారు. చుట్టూ ముప్ఫైమైళ్లదూరంలో అతని పేరు ఎరగనివాళ్ళు లేరు. థెరిసా దగ్గిర ప్రేమ ప్రసంగం ఎత్తే ధైర్యం ఎవరికీ లేదు. ఆమెకి వాంపా ప్రియుడని అందరికీ తెలుసును. అయితే ఆ ఇద్దరూ ప్రేమించుకున్నట్లు ఎప్పుడూ అనుకోనైనా లేదు. ఒకళ్లనొకళ్లు విడిచి ఉండలేక పోయేవారు.

"ఆరోజుల్లో లెపినీ పర్వతాల్లో పెద్ద దొంగల గుంపొకటి

(45-వ పేజీ చూడండి)

చిదంబర రహస్యం

శ్రీ రాంషా

ఉండి ఉండి ఖమ్మంమెట్టు కానిస్టేబుల్ బుర్రలో బుద్ధి వక్రించి పెంపొందటం ప్రారంభించింది.

అన్నీ కలుపుకొని నెలకి సుమారు ఏభై రూపాయల అధికార వేతనంతో ఎవరూ కానిస్టేబుల్ కాలేడని అతగాడు విశ్వసించటం ప్రారంభించాడు. ధర్మంగా తన డ్యూటీ పూర్తిచేసుకొంటే జూదగాడి నుంచి గజదొంగదాకా బుర్రనిబట్టి ఒకటి నుంచి పదిరూపాయలదాకా భత్యం దొరక్క పోదు. అయితే అది కష్టానికి తగ్గ ఫలం మాత్రం కాదు. ఇంక ఎటొచ్చీ సాధారణంగా అందరికీ కనిపించే ఇద్దరెక్కిన సైకిళ్లు, రాంగుసైడు కార్లు, లైసెన్సులేని కండక్టర్లు, దీపాలు లేని జట్కాలు ఇవి ఉన్నాయి. వీటివల్ల తను ఎంత మహా కక్కుర్తిపడ్డా పావలా కిట్టేను, అరణాలు కిట్టేను. పోనీ అవన్నీ జమ కట్టుకున్నా నెలకో పదిరూపాయలకు మించదు. పోతే పమ్మెకట్టి సాధించగలననే నమ్మకంకూడా అతనికి లేదు.


వాతావరణం అంతా ఇంత నిస్పృహగా ఉన్న సమయంలో ఆశాకిరణంలా దుండగీండ్ర ముఠా ఒక్కటే కనిపిస్తోంది. కింద నుంచి మీద దాకా, వాళ్ల వాళ్ల స్థాయిని బట్టి రెండువందలనుంచి రెండు వేలదాకా ఖరీదుచేసే బుర్రలుకూడా ఉన్నాయి. కనుక తమ తమ జిల్లాలలో రగుల్కొన్న కల్లోలం పోలీసువారికి అసాధారణమైన అధికారాలతోబాటు, అసాధారణమైన అదృష్టాన్ని కూడా ప్రసాదించింది. అదృష్టమయితే సమ్మంముందు కొచ్చిందికాని, అనుభవించటానికి కొన్ని అవకాశాలు కూడా కావాలి. ఈ అదృష్టదేవత ఎవర్ని వరిస్తుందో తెలియక పోలీసుల్లో ఎవరికి వారే పోటీ పడుతున్నారు.

అయినా వ్యాపారం అంత లాభసాటిగా లేదు. స్థానిక పోలీసు వారికి అష్టమస్థానంలో శని ఉండటంవల్ల కావచ్చు అప్పటికే కొత్తసైన్యాలు ఒక ఊపు ఊపి పంట పొలాల వన్నింటినీ ఊడ్చిపెట్టుకు పోయాయి. కుంచెడు బియ్యంనుంచి కోడి పెట్టలదాకా రిజర్వు పోలీసులకు మామూలైపోగా, బుర్రనిబట్టి పాతికనుంచి నూట పదహార్లదాకా వసూలు చేసికొందరు పెద్దలూ. మరికొందరు గజెటెడ్ ఆఫీసర్లూ పాప పరిహారపత్రాలిచ్చి లోక తుణా యింకారు. ఈ పెద్దలు బస్తీలకీ, ఆఫీసర్లు మన్యాలకీ బదిలీ అయ్యేసరికి కలుపు మొక్కల ఏరివేతకూడా పూర్తి కావొచ్చింది. అప్పటికే కటకటాలు కూడా కటకట లాడిపోతున్నాయి.

అయినా ఇంకా ఈ దుండగీండ్రలో కొన్ని పెంకిఘటాలు ఎలాగో ఎక్కడో దాంకొనే గడుపుతున్నాయి. కానిస్టేబుల్ బసవయ్యకూడా ద్విగుణీకృతోత్సాహంతో తన యావచ్ఛక్తి వినియోగించి ప్రయత్నిస్తూనే ఉన్నాడు. ప్రభుత్వం తనకు తాను తన నీడను చూసుకొని నిర్నిమిత్తంగా అదిరి పడుతున్న రోజుల్లో విస్సన్న చెప్పిందే వేదవాక్య మౌతుందనే సత్యంలో బసవయ్యకు అనుమానం లేదు. అందుకు కావలసినంత సాక్ష్యం కూడా ఉంది.

ఇలాంటి అవకాశమే ఆశ కల్పించక పోతే బసవయ్య కుటుంబం ఏనాడో శివసాన్నిధ్యాన్ని అలకరించి ఉండేది.

దుండగీండ్రంటే బసవయ్యకి గొరకు ఉన్నదీ లేదు; పోయిందీ లేదు. అయితే



ఇప్పుడు మాత్రం గౌరవం పెచ్చుపెరిగింది. వాళ్ల బుర్రలమీద ప్రత్యేక ధరలుంచటం, ఆ ధరలమీదికి అతగాడి మనస్సు ఉరకలు వేసుకొంటూ పరుగెట్టటమే దానికి కారణం.

ఉన్నట్టుండి ఒకసారి ఏదో తెలుగు దినపత్రికలో ఇలాంటి జాబితాయే తిరగేశాడు. అదృష్టమేమిటో చెప్పలేంగాని ఆడబోయిన తీర్థమే ఎదురైనట్టయి దగుల్బాజీ దానయ్య పేరు దృష్టిలో పడింది.

దానయ్యబుర్ర ఒక్కటే వెయ్యిరూపాయల ఖరీదు; బహుశా ఏనుగంతటి మనిషై ఉండాలి. కాని, దానయ్య గుర్తేమీ బసవయ్యకు తగిలినట్టులేదు; ఇలాంటి అదృష్టం తన కొక్కడికే కల్లబడ్డప్పుడు గుట్టుగా సంసారం గడుపుకోవాలిగాని రచ్చబంటె కెక్కకూడదని బసవయ్య తలపోశాడు. తండ్రి సంగతైతే ఒక పెద్ద దేశముఖే కాని తండ్రిదగ్గర కొడుకు ఉండటంలేదని అందరికీ తెలుసు. అయినా ఆ ఇల్లు చాలాసార్లు



సోదా అయ్యింది. ఎటొచ్చీ అనుమానించవలసిన మనిషి పట్వారీ చిదంబరంగారున్నారు. పోగా ఆయన ఇంట్లో చీకటికొట్టొకటిఉంది కూడా. వెయ్యిరూపాయల బహుమానం ఊరుకోకుండా బసవయ్య బుర్రలో కెర్రిపిల్లలా దూరి అతని అనుమానాన్ని ధృవీకరించింది. నిప్పు లేకుండా పొగ ఎలా పుడుతుంది కనుక.

బసవయ్య అప్రమత్తుడై విధ్యుక్తధర్మాని కుపక్రమించాడు. పట్వారీ చిదంబరంగారింట్లో చీకటికొట్టు ఎక్కడుందో కనిపెట్టి రమ్మని ఇద్దరు గుంపులాళ్లని బత్తాయించాడు. వాళ్లు ఋష్టికనె వంకతో వెళ్లి కాల్చి వచ్చారు. ఫలితంమాత్రం అంత ఆశావహంగా లేదు. అక్కడ నౌకర్లూ చాకర్లూ తప్ప ఇంకెవళ్లూ లేరని గుంపులాళ్లు ఘంటాపథంగా చెప్పారు. ఎవళ్లో కాల్చిచంపబడ్డారని విని 'రామరామ' అన్నందుకు ఇద్దరు పట్టివాళ్లకు ఆ పట్వారీ ఉద్వాసన చెప్పాడట కూడా! ఒక వంటవాడు, తోటమాలి, మంగలి తప్ప ఇంకెవ్వరూ ఆ ఇంట్లో లేరని నిస్సందేహంగా తేలిపోయింది.

బసవయ్య తనే పూనుకొని తోటమాలి నడిగాడు గాని ఆ ఫోగట్టాకూడా ఏమంత రుచించలేదు.

బసవయ్యకు ఒళ్లు మండిపోయింది. చిదంబరంగారి సంగతి అతనికి తెలియంది కాదు. చిత్తుగా తాగుతాడనీ, బూతులు కూస్తాడనీ, జుల్మాయిసరుకనీ అతని కిదివరకే తెలుసు. అలాంటి లుచ్చాకి తన భవనంలో అంత శుభ్రమైన చీకటికొట్టుంచుకొని - తనకు స్నేహితుడూ, యజమానీ, చుట్టమూ, సర్వమూ ఐన దేశముఖు కొడుకును దాచేపాటి ఔదార్యం లేకపోయిందే అని మనస్సులో లక్షసార్లు బూతులు తిట్టాడు. ఇంచుమించు తన జేబులో ఉన్నట్టే అని భావించిన బహుమానాన్ని ఆ పట్వారీయే దొంగిలించినట్టనిపించి జేబులు తడుముకొని దుఃఖపడ్డాడు. పాపం, బసవయ్య - మనుష్యమాత్రుడైన బసవయ్య ఒకడూ ఏం చెయ్యగలడు?

మరికొంచెం దీర్ఘంగా ఆలోచించేసరికి బహుశా పట్వారీ ప్రదర్శిస్తున్న ఖద్దరువేషమంతా ప్రభుత్వాన్ని వంచించటానికేనేమో అనే అనుమానం కలిగింది. మనిషంత మనుష్యులు చచ్చిపోతే - అందులోనూ బలవంతపు చావు - ఊరికే 'రామరామా' అన్నందుకే నౌఖరీ బర్తరఫ్ చెయ్యాలి? అని ప్రశ్నించుకొన్నాడు. ఇందులో తప్పకుండా మోసం ఉండిఉంటుంది. ఏదో రహస్యాన్ని దాచటానికే పైకి పెద్దమనిషిలా, దేశభక్తుడిలా నటిస్తున్నాడు.

ఆ నౌఖర్లే గూఢచారులై తన రహస్యాన్ని పసిగట్టి వెల్లడిస్తారేమో అనే భయమే కారణమై ఉండొచ్చు. లేకపోతే 'రామరామా' అన్నంతలో ఉద్యోగం ఊడిపోతుందా! తను ఎన్నిసార్లు 'రామరామ' అనలేదుగనక! అయినా తనింకా ఆ టోపీ పెట్టుకొనే ఉన్నాడే!

ఇలా ఆలోచించి, అఖరికి నిర్ధారణకొచ్చి, సరే చూదామని మళ్లీ నలుగురు మనుషుల్ని పురమాయించి పట్వారీ ఇల్లు కనిపెట్టడం ప్రారంభించాడు. దుర్మార్గం ఎంతకాలం దాగుతుంది గనక! కానిస్టేబుల్ బసవయ్య పుణ్యం పుచ్చింది. అచ్చు దానయ్య తండ్రిలాంటి మనిషి ఒకాయన ఒకరాత్రి పట్వారీ చిదంబరంగారింటి కొచ్చి రెండుగంటలసేపు గుసగుసలాడి వెళ్లిపోయాడని తేలింది.

అది చాలు బసవయ్యకు. ఇంక సంశయించవలసిన అవసరంకూడా లేదు. అలాంటి అర్ధరాత్రివేళ, తడుముకుంటూ తారుతూ దేశముఖంతటివాడే వెళ్లొచ్చాడంటే, అక్కడ అతని కొడుకు దాంకొని ఉంటాడనటంలో అనుమానం దేనికి?

బసవయ్య చర్య తీసుకొన్నాడు.

చీకటిపడుతున్న సమయంలో సూటిగా పట్వారీ ఇంటికి వెళ్లాడు. తలుపులు ఫడీలుమని తన్ని, హడలిపోయి తలుపు తీసిన బంట్రోతుని పక్కకి నెట్టేశాడు. చేతిలో లాఠీ ఆడించుకొంటూ ఠీవిగా, దర్జాగా - తానే ఆ ఇంటి యజమానినైనట్టు హాలంతా పచార్ చేశాడు. కిరసనాల్ దీపం వెలుగురులో, ముక్కివాసనకి ముక్కు మూసుకొని హాలంతా కలయవెదకాడు. మిద్దె అడుగు మట్టిముద్దలు బెల్లులుబెల్లులుగా రాలిపోయాయి. చిలకకొయ్యని వాసిన బట్టలు వేలాడుతున్నాయి. చేతులు విరిగిన కుర్చీలు రెండు. ఆ ఇంటి అందానికితగ్గ అలంకారం జిడ్డుముఖం ఓడుతూ చిరిగిన మురికిగుడ్డల్లో జేజెమ్మలాంటి బంట్రోతు.

పట్వారీ ఏడని పోలీసు బసవయ్య గర్జించేసరికి బంట్రోతు అప్పికొండకి సగం పక్షవాతం వచ్చేసింది. రెండుగుటకలేసి, కళ్లు గుండ్రంగా తిప్పి ఆచింకిరి జుట్టు అప్పికొండ "అయ్యగారు అన్నం తింటున్నారు" అన్నాడు.

బసవయ్యకి ఒళ్లు మండింది. అయ్యగారు అన్నం తింటున్నా గడ్డి తింటున్నా బసవయ్యకి ఒకటే. అయ్యగారంటే సూపర్నెంటు దొరగారా ఏం? ఒక్కసారి బూటుకాలితో నేలని ఫడీమనితన్ని, గిరుక్కున తిరిగి గబగబా వంటింటివైపు నడిచాడు కానిస్టేబుల్ బసవయ్య.

పట్వారీ చిదంబరంగారు సామాన్యం మనిషి కాడు. ఆస్త్రీ యాపాస్తీ యాలకు లోటు లేనివాడు; ఆహితాగ్ని. వ్యక్తిగతంగా తనెంత త్రాగుబోతు, లుచ్ఛా, తుంటరీ అయినా వంశగతంగా అనాచారి కాడు. ఆయన పొత్తుపంచె కట్టుకొని భోజనం చేస్తున్నాడు. ఉత్తరపర్వ్యం పట్టటానికి ఇంకా కొంత వ్యవధిఉంది.

బసవయ్య బూట్లు చప్పుడు చేసుకొంటూ తిన్నగా వంటింట్లోకొచ్చేసరికి చిదంబరం చూసి నిర్ఘాంతపొయ్యాడు. నిర్ఘాంతపోయిన చిదంబరాన్ని పరకాయించి చూసి చిరునవ్వునవ్వాడు బసవయ్య. నవ్వుతూ నమస్కారబాణంకూడా విసిరాడు.

"ఎవడివిరా నువ్వు?" గుర్రుమన్నాడు చిదంబరం. "నీకు మంచీ చెడ్డా లేదా? అడ్డమైన కుక్కలూ లోపలి కొస్తూంటే బంట్రోతు వెధవ ఎక్కడ చచ్చాడు?— వీడి మొహం తగలయ్య!" ఇంతలో అప్పికొండ అడుగుల చప్పుడు వినబడింది: "పందిలా తింటున్నావ్, నీ బుద్ధి ఎక్కడ చచ్చిందిరా?"

"నేను చెప్పానండయ్య గోరూ!" తలుపు వెనక నించి అప్పికొండ." ఈయన ఇనిందుకోడు!"

"పొండవతలకి, వెధవ్వ్రా!"

యజమాని ఆజ్ఞ వినటమే తడువుగా అప్పికొండ అవతలకి తుర్రుమన్నాడు. కాని స్టేబుల్ బసవయ్యమాత్రం రాయిలా నిలబడ్డాడు. చటుక్కున చెయ్యి కడుక్కొని చిదంబరం పీట మీంచి లేస్తూంటే, మెల్లిగా నాలికతో పెదవులు తడుపుకొని "కోప్పడకండి బాబూ" అని ప్రాధేయపడ్డాడు బసవయ్య. "నేను డ్యూటీ మీద అతి ముఖ్యమైన పనుండి వచ్చానండి. దేశముఖుగారి అబ్బాయి, దానయ్యగారు..."

పట్వారీ తెల్లబోయి చూశాడు. మళ్లీ తమాయించుకొని "కమ్యూనిస్టు" వెధవలు! అని, నిట్టూర్చి "నీకేమీ బుద్ధి లేదట్రా! నాకేమిట్రా సంబంధం?" అన్నాడు.

"అదే మిమ్మల్నడగాలని వచ్చానండి."

"ఓరి నీ పొగరు తగలెయ్య!

బసవయ్య ఒక అడుగు ముందు కేశాడు. నవ్వాడు. అతని కంఠం, ప్రవర్తనా అంతా ఎకసక్కెంగా ఉన్నాయి. "దొరగారు అత నెక్కడున్నాడో చెప్పి బైట పడతారనుకొన్నాను; మరేమీ లేదు లెండి." పట్వారీని కూడా 'ఒరేయ్' అనాలనిపించింది కాని, పలుకుబడిఉన్న కాంగ్రెస్ వాడని కొంచెం సందేహించాడు బసవయ్య.

"అదా నువ్వనుకున్నది! ఓరి తెలివి తక్కువ దద్దమ్మా! నామాట జాగ్రత్తగా విను. నిన్ను వట్టి తెలివి తక్కువ దద్దమ్మ వంటున్నాను. అదే నాకు తెలిసిన సంగతి." పట్వారీ బాగా చికాకుపడ్డాడు "ఈవెధవ ఎక్కడ చచ్చాడు?" అన్నాడు. ఆ 'చచ్చిన వెధవ' బంట్రోతు ఎదుబడ్డాడు. "ఒరేయ్, కాని స్టేబుల్ వెడతాడు. జాగ్రత్తగా సాగనంపిరా."

బసవయ్య ఒప్పుకోలేదు. "లేదండయ్యా, ఇంకా వెళ్లటంలేదు. నాకు సంగతంతా తెలిసింది. మీరనుకున్న దానికంటే నాకు చాలా తెలుసు. నిర్మొహమాటంగా చెప్పండి. దానయ్యని మీరెప్పుడు చూశారు?"

"నాకేమీ గుర్తు లేదురా అన్నాడు పట్వారీ. "నాకు సరిగ్గా జ్ఞాపకం లేదు. చాలా చిన్నప్పుడు చూశాను. ఈపాటికి ఎక్కడా ఆనమాలు దొరక్కుండా మారిపోయి ఉంటాడు."

"సరే లెండి! పోనీ ఒకటి చెప్పండి: గత రెండు రాత్రిళ్లూ మీరూ, దేశముఖూ ఏమిటి మాట్లాడుకుంటున్నట్టు?"

బసవయ్య ఒక తుపాకీ గుండు విసిరాడు. ఆదెబ్బకి పట్వారీ ముఖం ఎలా పెడతాడో చూడాలని బసవయ్య ప్రయత్నించాడు. కాని పట్వారీ చీదరించుకున్నాడు.

"అయితే నన్ను వెంటాడుతున్నావన్నమాట! ఓరి నీ దౌర్భాగ్యంకూల బడ! సరే అడిగావు గనుక చెప్తున్నా. నీలాగే ఆయనకూడా పొరబాటు పడ్డాడు. దొంగ వెధవలకి తలదాచుకొందుకు స్థలమిస్తానని- వాడి పొగరు తగలెయ్య - ఆయన అభిప్రాయపడ్డాడు."

"అంటే ఆయన తన కొడుకును దాచమన్నట్టూ తమరు తిరస్కరించినట్టూనా!" కానిస్టేబిల్ నవ్వాడు. "అదేనా మీ అర్థం?"

"నీ పీడ ఎంత చప్పున విరగడౌతుందా అని చూస్తున్నాను. అందుకని నిజం చెప్పేశాను."

"అయితే దయతో మీ చీకటికొట్టు తణిఖీ చేయనీయండి."

"చీకటికొట్టా?" బసవయ్యకళ్లు పట్వారీ ముఖంలో భయాన్ని పసిగట్టాయి. "ఇదేదో పేదరాజు పెద్దమ్మకథలా ఉంది."

"మీ మేడలో చీకటికొట్టున్న సంగతి పేదరాజు పెద్దమ్మకథేమీ కాదు. ఈ ఊరందరికీ ఆ విషయం తెలుసు."

"ఇదిగో తోకంటే అదిగో పులంటారు వెధవలు!"

"పట్వారీగారూ, మీ రాలస్యం చేస్తే నేను మా ఇన్‌స్పెక్టర్‌గార్ని తీసుకురావాలి."

"బెదరిస్తావ్ దేనికి? తీసుకురా!"

"దేశద్రోహులకి తలదాచుకోనిస్తే తల ఎగిరిపోతుందని మీకు తెలియని సంగతి కాదు. మా ఇన్‌స్పెక్టర్‌గారు వచ్చి దానయ్యను పట్టుకున్నారంటే మీ తల తాటాకు ప్రేళ్లాడాల్సిందే. మీఅంత మీరే నాకు అతగాణ్ణి అప్పజెప్పినట్లయితే ఎక్కడ దొరికాడో ఎవరికీ తెలియఖ్ఖర్లేదు. నే నెవరితోటీ చెప్పను లెండి. ఇదిగో మీకీ గొప్ప అవకాశం ఇస్తున్నాను. ఈ అదృష్టాన్ని చేజార్చుకోకండి."

"నువ్వు చాలా మంచివాడివే. కాని, నీకోసం దేశద్రోహుల్ని ఇక్కడ నేను దాచుకు కూచోలేదు. కనక వచ్చినదారంటే దయచెయ్."

బసవయ్య భల్లూకపు పట్టు పట్టాడు. "నన్ను వొదుల్చుకోవటం మీతరంకాదు. ముందు ఆ చీకటికొట్టు సోదా చెయ్యందే వదలను."

పట్వారీ ముఖంలో నెత్తురునాళాలు ఉప్పొంగిపొయ్యాయి. విపరీతమైన కోపం వచ్చింది. అంతనీ జేబుగుమ్మాలతో అణచుకొని "సరే, అయితే పద. ఒరేయ్, దీపం పట్రా!"

బంట్రోతు దీపం పుచ్చుకొని ముందు నడుస్తున్నాడు; తడబడే కాళ్లతో పట్వారీ వాణ్ణి అనుసరించాడు. ఠీవిగా లాఠీ ఊపుకొంటూ బసవయ్య వెంబడించాడు. ముగ్గురూ ఒక వరసలో నడుస్తున్నారు.

"ఆగరా, దీపం పెద్దది చెయ్యి!" బంట్రోతు ఆగి దీపం పెద్దదిచేశాడు. కొట్టు గొళ్లెం తీశాడు. ఆరడుగుల గది. ఆ గదిలో ఒక కుర్చీ ఒక బల్ల ఉన్నాయి. పట్వారీ పక్కకి వత్తిగిల్లి "ఈసారి ఆత్మసంతృప్తిగా సోదాచేసుకో!" అన్నాడు.

బసయ్య గడపకమ్మలు పట్టుకొని గది లోపలి చీకట్లోకి తొంగిచూస్తున్నాడు

వెనక్కాల పట్వారీ ఉరుముతూనే ఉన్నాడు. "లోపలికి తగులడు."

పృష్ఠంమీదికి ఒక తన్ను దూకి కానిస్టేబుల్ ని ముందుకు ఊపి, ఆ గదిలో బూడిదలో పడేసింది.

వెంటనే వికటంగా నవ్వు, తలుపు చప్పుడు, గొళ్లెం మోత వినిపించాయి. కానిస్టేబుల్ బసవయ్యని పూర్తిగా చీకటి చుట్టి ముంచివేసింది.

కానిస్టేబుల్ లేచి నించుని ఒక్కసారి నిట్టూర్చి తలుపు ఉన్నదన్న వైపుకు తూగి తల బొప్పికట్టించుకున్నాడు. కూర్చుని, తిట్టుకొని, శాపనార్థాలు పెట్టి, బెదిరించి, చివరకి మనస్సు చెదరగొట్టుకొన్నాడు. తన స్థితిని తానే సమీక్షించుకొని "ఒక ఊరి రాజు, ఒక ఊరిమాల" అనుకుని ఓదార్చుకొన్నాడు. 'భయంకర నారీ పిశాచి' మొదలైన తాను చదివిన డిటెక్టివ్ నవలలో అవస్థలు పడ్డ అపరాధ పరిశోధకుల జీవితాలతో సరిపోల్చుకొని కొంత ఊరట చెందాడు. 'ఈగదికి అడుగు ఒక మీట నొక్కితే ఊడి పోతుందేమో! లేదా ఈ గదినిండా నీరు చిమ్మి తన ప్రాణం తీస్తుందేమో!' ఇలాంటి కథావస్తువులన్నీ తలచుకొని ఏడ్చాడు. అతని ఏడుపు ప్రతిధ్వనించిందితప్ప, బైటనించి చీమ చిటుక్కుమన్న చప్పుడు కూడా వినిపెంచలేదు. ఈగదిలోనే తాను యావజ్జీవితమూ కుళ్లి కృశించి చావవలసి వస్తుందని భయపడి చెమట్లు క్రక్కుకున్నాడు. ఇంచుమించు అతడు జీవచ్ఛమాధిలో బంధింపబడిపోయినట్లయింది.

కాని, ఆశ్చర్యం! ఉదయమే ఆ తలుపులు తెరుచుకొనేసరికి అతను నమ్మలేకపోయాడు. కృతజ్ఞత చెప్పవలసిందే కాని గొంతుక పెకిలిరాలేదు. కోపం వచ్చింది కాని, కోపాన్ని పూర్తిగా భయం దిగమింగివేసింది.

"ఆ గదిలో ఎవడూ దాంకోలేదని తీరుబడిగా వెదకిచూసుకున్నావా?" బసవయ్య ప్రాణం చివుక్కుమంది. "నాలాంటివాడి దగ్గర నీ నక్కవేషాలేమీ సాగవని గ్రహించే ఉంటావ్. దేశద్రోహులకోసం ఇంకెక్కడన్నా వెదకు. ఇక్కడ కాదు. ఈ ఖమ్మం మెట్టులో దేశద్రోహుల్ని దాచి మెడకి ఉరి పోసుకునేటంత పిచ్చిఘటం ఎవరూ లేరు."

చీకటికొట్టు శూన్యంగా ఉండటం బసవయ్య ఊహాగానాలన్నింటినీ వమ్ము చేసింది. మనిషి ఎంత అగ్నిహోత్రంలాంటి వాడు కాకపోతే పోలీసువాణ్ణి ఇంత ధైర్యంగా ఏడిపించగలడు?—ఈ ఆలోచన బసవయ్యని లొంగదీసివేసింది. పట్వారీ దౌర్జన్యానికి కసి తీర్చుకోవలసిన బసవయ్య కాలు దువ్వలేకపోయ్యాడు. పాపం, తను కష్టపడి లెక్కపెట్టిన వెయ్యిరూపాయల జార్జిబుర్రలూ చేజారిపోయ్యాయని దిగాలు పడ్డాడు.

పట్వారీ తనమీద దౌర్జన్యం చేసినందుకు కాదుగాని, తన అదృష్టాన్ని వెక్కిరించినందుకు కత్తుగట్టాడు బసవయ్య. తల ఎత్తుకొని ఠీవిగా ఆ ఇంట్లోకెళ్లిన తను — తల వంచుకొని, తోక ముడుచుకు పరిగెట్టే కుక్కలా ఇంట్లోంచి బైటకు రావలసివచ్చిన దృశ్యం తలచుకొని కుమిలిపోయ్యాడు. వెంటనే అతనికి పట్వారీ చెప్పిన రెండు ముఖ్యవిషయాలు జ్ఞాపకం వచ్చాయి. వాటిని తను గత రాత్రయితే నమ్మలేకపోయాడు. కాని ఇప్పుడు అసలు సందేహించవలసిన అవసరమే కనబడలేదు. మొదటిదేమంటే పట్వారీ, దానయ్యను చాలా చిన్నప్పుడు చూశాడు. రెండవది: ఒకవేళ పట్వారీ దానయ్యని తిరిగి చూడవలసివచ్చినా ఇప్పుడు గుర్తుపట్టలేడు. జాగ్రత్తగా ఆలోచిస్తే ఈ రెండుసూత్రాలు పట్వారీ బసవయ్యకుచేసిన అన్యాయానికి నష్టపరిహారం ఇప్పించగలవ్. ఆ ఆలోచనలోని దుర్మార్గం బసవయ్యని ఒక్కక్షణం నిలబెట్టింది. అయినా అతని చేతుల్లో కరిగి మాయమైపోయిన బంగారానికి మాత్రం అది దుర్మార్గం కాదు సరిగదా — సన్మార్గం అని కూడా తోచకమానదు.

అప్పటికి మూడు రోజులు గడిచిపోయ్యాయి. ఒక నాటి మధ్యాహ్నం, రామాయణం చదివి చదివి అలిసిపోయిన పట్వారీ నిద్దరపోతూండెగా కిటికీ తలుపులు బాదిన చప్పుడయింది. పట్వారీ తృళ్లిపడి, కళ్లుతెరిచి గుండెలమీది రామాయణంతీసి ఆ శబ్దం వచ్చిన వైపుకి చూశాడు.

కిటికీ ఊచల్లో తల దూర్చి ఒక యువకుడు నిలుచున్నాడు.

పట్వారీ మంచం దిగి గొణుక్కుంటూ ఆవచ్చిన వాడెవడో ఎందుకొచ్చాడో వాకబు చేద్దామని వెళ్లాడు.

"మానాన్నగారు నన్ను మీ దగ్గరికి పంపించారు." ఆ వచ్చినతను తడబడుతూ చెప్పాడు. మనిషి చూస్తే బక్కపలచగా ఉన్నాడు. పాతిక ముప్పై ఏళ్లుంటాయి. కొంచెం ఒగరుస్తున్నాడు. పల్చనిముక్కు. కొనదేరిన గడ్డం. బట్టలు మాసినవీ, సామాన్యమైనవైనా పెద్ద వంశం వాడ స్పష్టం చేస్తున్నాయి. "ఎలాగో నిన్న రాత్రి బైటపడ్డాను. అప్పట్నుంచీ ఇప్పటిదాకా ఈ ఊరి బయట చెరుకుతోటలో తలదాచుకున్నాను." నుదిటిమీది చెమట ఊడ్చుకున్నాడు. "మీరు నన్ను కడుపులో పెట్టుకోవాలి." అంటూనే పట్వారీని తప్పించుకొని గదిలోకి దాటేశాడు. "మానాన్నగారు మీరాయనకి పుత్రదానం చేస్తారని, ఆయన కోరిక మన్నిస్తారనీ విశ్వసిస్తున్నారు."

పట్వారీ ముఖంలో అగ్నిహోత్రం రగులుకొంది. కనుబొమలు బాణాల్లా ఒంగాయి. "విశ్వసిస్తున్నాడు! ఎవడ్రా వాడు? ఎవడ్రా మీనాన్న? నువ్వెవడివిరా? శనిముండా కొడక!"

ఆ కొత్తాయన నాలుగడుగులు లోపలికి వేసి "లోపలికి రండి బాబూ, లేకపోతే కనబడిపోతాను."

పట్వారీ ఆశ్చర్యంతో అచేతనుడవటంవల్ల తనకు తెలియకుండానే గోడ చాటుకు నడిచాడు. అక్కడికి మళ్లీ మనిషయ్యాడు" ఎవడివిరా నువ్వు, నీ మొహం తగలెయ్య!"

"అయ్యో, మీరే నన్నుమరిచిపోయారా! నేను దానయ్యని."

"నువ్వా నాయనా, దానయ్యా!" పట్వారీ పళ్లు గిటకరించాడు. "ఇప్పుడర్థమయింది. ఈడ్చి తంతే వెళ్లి పోలీస్ స్టేషన్లో పడతావ్. అబ్బాయి, నీసంగతి నిజం చెప్పకపోతే నీగతి అంతే."

"ఓరి భగవంతుడా! మీరింకా నన్ను గుర్తుపట్టలేదా?" ఆ అబ్బాయి, పాపం, బిక్కమొఖం వేశాడు. "నేనండీ కమ్యూనిస్టు దానయ్యని."

"ఏమిటి నువ్వా?" పట్వారీ ఉరుముతూ ముందు కురికాడు "నీ..." నోటి చివర కొచ్చినమాటని అదుముకున్నాడు. కోపంతో ముఖం కందగడ్డలా అయిపోయింది. కొరడా అందుకుని పనిపట్టాలనుకున్నాడు కాని, చేతులు స్వాధీనం కాలేదు. కొంతసేపటికి ఎలాగో తమాయించుకొన్నాడు. "మీ నాన్నతో వల్లకాదని చెప్పినప్పటికీ తల బిరుసెక్కి వచ్చావన్న మాట! దేశద్రోహుల్ని దాచేటంత నీచుణ్ణి కానని నేను చెప్పలేదా?"

పాపం, ఆ కుర్రముఖం తెల్లబోయ్యాడు. ఆ కళ్లల్లో ప్రార్థన నింపేలా చూస్తూ "నాస్థితి కొంపములిగేటట్టుందండయ్యా. నన్ను వెనకాలే తరుముకొస్తున్నారు. ఆ స్థితిలో కనీసం మా నాన్నగారి ముఖం చూసన్నా నన్ను తరిమివెయ్యరనే ఆసతో వచ్చాను. మీ ఇంటి చీకటికొట్లో పడుంటాను. కోపులు కూసింది లగాయతు పట్నం మాటుమణిగేదాకా కిక్కురుమనను.

దీనివల్ల మీ కొచ్చే నష్ట మేమీ లేదు; పోగా ప్రాణదానం చేసినవా రౌతారు."

పట్వారీ అతగాణ్ణి పూర్తిగా చెప్ప నిచ్చాడు. ముకుళించిన కనుబొమలమాటు నుంచి ఒక కంట కనిపెడుతూనే ఉన్నాడు. అతని మొర పూర్తికాగానే కొంచెం సకిలించి.

"నీకుళ్లు ప్రాణాన్ని కాపాడటం నా పూచీ అనుకుంటున్నావేం?" అన్నాడు చిదంబరం.

"అయితే నేను చావటం మీ కిష్టమేనా ?"

"నువ్వు ఉంటే నాకేం, ఊడితే నాకేం ఛస్తే చావు; బ్రతికితే బ్రతుకు. నువ్వు దానయ్యవే అనుకుందాం. అయినంత మాత్రంలో నేను దేశద్రోహం ఎందుకు చెయ్యాలంట ?" ఏమైనా నిర్దాక్షిణ్యంగా ఉండాలనే పట్వారీ నిశ్చయించుకున్నాడు.

"మా నాన్నగారికి మీ మీదున్న..."

"అయితే ఉరిపోసుకో మంటావా ? ఇంక వెళ్లిపో బాబూ, నీకు పుణ్యముంటుంది. నిన్ను పోలీసుల కప్పగించే విధిని నేను నిర్వర్తించక పోవటమే నీకు ఉపకారం. దయచెయ్."

"అయ్య బాబోయ్! ఎల్లాగ!" పాపం, ఆవుద్రాగు ఒక్కసారి నిట్టూర్చాడు; కన్నీళ్ల పర్యంతం అయ్యాడు. ఇక తప్పదు కదా అని తెగించి ఇటూ అటూ చూసుకొని "అమ్మయ్యో, చచ్చాను!" అన్నాడు.

చిదంబరం కన్నెత్తి చూశాడు. ఇంకేముంది. బసవయ్య ప్రత్యక్షమయ్యాడు. "నమస్కారం చిదంబరంగారూ; ఓపిక కొద్దీ లాభమని తెలుసు నాకు. దొంగ దొరికాడు; ఇంకెక్కడికి పోతారు?"

"అదా సంగతి! ఇంతేనా!" అన్నాడు చిదంబరం. అని నవ్వాడు.

"అదే సంగతి; అంతే" బసవయ్యకూడా ఒప్పుకొన్నాడు. రెండడుగులు ముందుకేసి "ఈసారి నాకు టోపీ వెయ్యలేరు లెండి." అన్నాడు బసవయ్య.

"నాకేమొచ్చె! అడుగో నీకు కావలసిన మనిషి. తీసుకుపోయి నీ ఇష్టంవచ్చినట్టు చేసుకో."

"అది మీరొద్దన్నా మానేదిలేదు. పోతే, మీ సంగతి." బుర్ర టకాయించి "పాపం మిమ్మల్ని కిందపెట్టాలి."

"నన్నా?" పట్వారీ తృళ్లిపడ్డాడు.

"ఒక దేశద్రోహిని దాచటం, ఈరోజుల్లో, సామాన్యమైన నేరమా. చావుతప్పి కన్ను లొట్టపోయినంత పని. మొన్నరాత్రి గొడవని ఇంకా కడుపులో పెట్టుకోలేదు లెండి. అప్పుడే మరిచిపోయాను. ఇతగాణ్ణి ఇప్పుడు పట్టుకున్నా ఏమీ ఎరగనట్టే వెళ్లిపోగలను. అనవసరంగా మీరు చిక్కుల్లో పడిపోతారు పాపం. పోగా అమాయక కుర్ర కుంకల్ని చిత్రవధ చేయించటంకూడా నా లాంటి పిల్లలుగలవాడికి ధర్మంకాదు."

"అయితే ఎందు కొచ్చావ్ ?"

"ఎందు కంటారా? బీదవాడు ఏం చేస్తాడు చెప్పండి! దానయ్య నాకు వెయ్యి రూపాయల ఆదాయ మాయిరి!"

"అదేనా నువ్వు ఆలోచించాల్సింది?"

"ఏం చెయ్యమంటారు చెప్పండి? నలుగురు పిల్లలూ, పెళ్లామూ నేను—మొత్తం అయిదుగురం. నా రెక్క ఆడితేనే గాని డొక్క ఆడదాయెను. కడుపునిండా వాళ్లకి తిండన్నా పెట్టాలికదా."

దౌర్భాగ్యుడు అడ్డొచ్చి "అంటే ఒక్క వెయ్యిరూపాయ లిచ్చేస్తే...ఆఁ... నన్ను చూడనట్టు వెళ్లిపోతావా? అంతేనా?"

బసవయ్య సకిలించాడు. కొంచెం దగ్గాడు. ముంజేతివేళ్లు నులుపుకొన్నాడు. "విన్నారాండీ, సార్?"

చటుక్కున అవచ్చిన దానయ్య పట్వారీ కాళ్ల మీద పడి: "ఎలాగో నన్ను కాపాడండి; నా ప్రాణభిక్ష పెట్టండి. వైజన్మలో మీ కడుపున పుడతాను. మా నాన్నగారితో చెప్పి మీ అప్పుసాయంత్రానికి రెట్టింపు ఇప్పిస్తాను."

"అబ్బాయి, ఇప్పటికే మీనాన్నగారు చచ్చేటంత బాకీ ఉన్నారు; ఆ సంగతి నీకు తెలియదు గనకనా. మళ్లీ నన్ను మొహమాట పెట్టకు."

"మీరే అలా అంటే నా ప్రాణం ఏమైపోవాలి చెప్పండి..."

"చిదంబరంగారూ ఒక సంగతి చెప్తా ఆలోచించుకోండి. ఇది గోళ్లతో మీటితే పోయే వ్యవహారంకాదు." బసవయ్య యోగముద్ర ధరించాడు. "నేను దానయ్యను ఎరస్టు చేశానంటే అతనెక్కడ ఎలాగ ఎప్పుడు దొరికాడో చెప్పి తీరాల్సిందే. అంటే మీకు వారంటు వచ్చిందన్నమాటే."

"ఒక వెయ్యిరూపాయలు వదులుకొంటే నీ దారిని నువ్వు ప్రశాంతంగా పోతావన్నమాటేనా ?"

బసవయ్య ముఖంమీద జిడ్డునవ్వు మెరిసింది. "రెండువేలండి. మీరు దానయ్యకేం తీసిపోయారు కనుక! మీరు మాత్రం అంత ఖరీదు చెయ్యరా ?"

"అప్పుడూ! ఎక్కడ చచ్చావురా వెధవా!"

బసవయ్య తృళ్లిపడ్డాడు. "ఎందుకండీ అప్పుడు ?"

"నీకు డబ్బిస్తున్నప్పుడు సాక్ష్యం ఉండకుర్లా!" లేకపోతే మళ్లీ నువ్వు ఇదే వేషం వేస్తే."

"దొరగారూ" కంగారుపడ్డాడు బసవయ్య. "ఇది సాక్షులు ముందు జరగవలసిన పని కాదండి. అదే అయితే నా మెడకి ఉరిపోసుకోవటమే కదా."

"నీలాంటి కుక్కల్ని నమ్మకూడదు. నువ్వు నీ దేశద్రోహి వెంబడే పడివచ్చావు. వాడు లోపలికి రావటంకూడా నువ్వు చూశావు. అయితే నిజాన్ని నమ్మటం నీకు ధర్మంగా తోచలేనట్టుంది."

"ఆ సంగతి కోర్టులో చెప్పకొందురుగాని లెండి."

"అయ్యగారు పిలిచిన్రా!" అప్పికొండ లోపలికొచ్చి చిదంబరంగారికేసి చూశాడు.

బసవయ్య బాధ మరీ ఎక్కువయింది." అయ్యా, జరిగితే రహస్యంగా జరగాలి, లేకపోతే పోనీలెండి."

"నీ చేతుల్లో డబ్బుపోసి నీకు అగ్గగ్గలాడుతూ ఉండాలనేగా?...ఒరేయ్, పోయి వెంకయ్యని లాక్కురా."

అప్పికొండ జారుకున్నాడు; బసవయ్యకు వణుకుపుట్టింది. సాక్షులు వచ్చేలోపుగానే ఈ వ్యవహారం అమీతుమీ తేల్చుకోవటం మంచిదని

"పోనీ, గొడవెందుకులెండి. దానయ్యకని వెయ్యిరూపాయ లియ్యండి చాలు. మీ కేమీ ఇవ్వఖర్లేదు."

పట్వారీ నవ్వి "నీకు కావలిసింది వెయ్యి రూపాయలే అయితే, అదిగో తీసుకెళ్లు." వేలెత్తి బిక్కముఖం వేసినదానయ్యను చూపించాడు. "వాడి బుర్రమీదే ఉందిగా ఆ విలువ! వెంటనే పట్టుకుపో."

"బాబోయ్, నిజమేనాండి?" దానయ్య హడిలిపోయాడు.

"అబద్ధ మాడటానికి నాకేమొచ్చింది?"

బసవయ్య చివరిసారి రంకె వేశాడు. "అదే మీ ఆఖరి నిర్ణయమైతే మీరు ఎరస్టు కాక తప్పదు."

"అది ఇంతకుముందే చెప్పావుగా!"

"అయితే నన్ను నమ్మరా ?"

"ఇదిగో వెంకయ్యగారు."

ముసలి వెంకయ్యగారు లోపలికొచ్చి నవ్వుతో పలకరించాడు.

పట్వారీ అటుతిరిగి "ఏమి కానిస్టేబులూ నీ బేరం ఈసారి చెప్పు!"

(15-వ పేజీ చూడండి)

అంతా ఘటన

"రాధానాథశాస్త్రి" (పెద్దకధ)

8

"విమలా ! మాట. ఒకసారి మేడమీదికి రా" అని దామోదరం పిలిచాడు.

"ఆ మాట యేమిటో ఇక్కడే చెప్పండి వింటాను" అంది విమల మెట్లదగ్గిరే నిలబడి పైకి చూస్తూ.

"కాదు. ఒకసారి పైకి రా"

"రాను. అంత అవసరమైన మాట యేమిటో చెబితే ఇక్కడినించే వింటాను"

"అయితే మేడమీదికి రావా?"

"ఊఁహుఁ. రాను" అని తల తిప్పింది విమల. నిట్టూర్పుని అణుచుకుంటూ మెదలకుండా వెళ్ళిపోయాడు దామోదరం. విములనసలు చూస్తున్న కొద్దీ అతనికి వెఱ్ఱెక్కిపోతున్నది. ఇంట్లో వుండటం నరకయాతనగావుంది. రోజురోజుకీ విమల పెడసరం మితిమీరిపోతున్నది. క్షణక్షణమూ విమల తనకి ఎడమైపోతున్నది. ఎవరో ఆమెని మంత్రించి ఆమె వితివిరిచినట్లు కనబడుతున్నది. అమాయకురాలైన విమలని తన కాపురానికి తనే చిచ్చుపెట్టుకునేట్లుగా చేస్తున్నది. ఇదంతా కమల స్వార్థంతో చేస్తున్న ప్రేరేపణ అని దామోదరం అనుమానించాడు. అసలే కమలమీద అతనికి అనురాగం లేదు. ఇప్పుడు విమల ఇల్లా మారిపోటంవల్ల దీనికంతకీ కమల కారణమేమోననిపించి ఆమెని తన ప్రబల శత్రువుగా ద్వేషించటం మొదలుపెట్టాడు. కమల కంటపడితే చాలు దామోదరానికి అరికాలి మంట నెత్తికెక్కుతున్నది. ఈ కమలని ఇంట్లోంచి తరిమివేసే వుపాయం ఏమిటా అని దామోదరం తీవ్రంగా ఆలోచిస్తున్నాడు.

తను దామోదరానికి రెండో భార్యనని తెలుసుకున్న క్షణంనుంచీ విమల వింతగా మారిపోయింది. మొట్టమొదటగా తన మేనమామమీద పట్టలేని కోపం వచ్చింది. తనని మోసంచేసినందుకు, ఆ మోసానికి తన జీవితాన్ని బలిచేసినందుకు మేనమామని ఏం చేసినా పాపంలేదనిపించింది. ఏదో పెళ్లి చేసేసి తనపీడవొదుల్చుకోవాలని చూశాడు. కాని పాపం ఆయన్ని అనవలసిన పనేముంది? ఆయనకి ఈ సంగతి తెలుసునో లేదో? తెలియకే ఈ సంబంధానికి ఒప్పుకున్నాడేమో?

ఈ విధంగా మేనమామని క్షమించకలిగింది. కాని భర్తనీ, మామగారినీమాత్రం ఎన్నటికీ క్షమించలేదు. వాళ్లే తన జీవితాన్ని ఈ మోసానికి గురిచేశారు. వాళ్లు తన ప్రబల విరోధులు. వారితో ఇక తనకి రాజీ లేదు. తనకి జరిగిన అన్యాయానికీ, మోసానికీ తాను ప్రతిక్రియ చేసి తీరాలి.

ఈ పెళ్లివల్ల తనకే కాదు, తను గురువులాగా చూసుకునే కమలకి కూడా తీరని అపచారం జరిగింది. తనకి తెలియకుండా తను కమలసౌఖ్యాన్నీ, సౌభాగ్యాన్నీ అపహరించింది. కమలకి జరిగిన అన్యాయంలో తనకి తెలియకుండా తనూ ప్రముఖపాత్ర వహించింది. తనకి ప్రాణస్నేహితురాలైన కమలకి తను చేతులారా ఇంత అన్యాయం చేసిందా? చేసినదానికి ఏమిటి ప్రాయశ్చిత్తం? గతజలసేతుబంధనం చేసి లాభమేమిటి? ఇకముందు జరగవలసిన దేమిటి?

అంతా అయోమయంగా వుంది. కాని ఒకటిమటుకు విమలమనసులో స్పష్టంగా నాటుకుపోయింది. ఇక తను దామోదరం భార్యగా బతకటంమటుకు అసాధ్యమనిపించింది. అందుకే తన పక్కా మంచం కిందికి తెప్పించుకుని తనుకూడా కమలతోపాటు కిందగదిలోనే పడుకుంటున్నది. పొద్దస్తమానం కమలగదిలోనే పుస్తకాలు చదువుతూ, కబుర్లుచెప్పుకుంటూ కాలక్షేపం చేస్తున్నది. విమలకళ్లకి దామోదరం ఒక గొప్ప వంచకుడుగా కనిపించాడు. అతని ఎదుటికి పోవటానిక్కూడా ఆమెకి మనస్కరించటంలేదు. ఇంట్లో తప్పించుకుని నక్కుతూ తిరుగుతోంది. అందరిమీదికంటె మామగారిమీద విమలకి చెప్పలేని రోత, మితిలేని కోపం. ఈవిషాదనాటకానికంతకీ ఆయనే సూత్రధారుడని విమలగ్రహించింది. జీవితమనే చదరంగపు బల్లమీద భర్తనీ, కమలనీ, తననీ పావులుగాచేసి ఇష్టం వచ్చినట్లుగా ఆడదలుచుకున్న కుత్సితుడు మామగారని తెలుసుకోగలిగింది. ఆయన నిశితంగా పిస్తే ముఖాన ఉమ్మేసినా పాపం లేదనిపిస్తోంది. సజీవమైన మానవహృదయాలని ఆటవస్తువులుచేసి ఆడజూచే క్రూరులని తను ఎల్లా క్షమించగలదు?

పోనీ క్షమించక తను సాధించేదేమిటి? తన సంసారసుఖాన్ని ధ్వంసంచేసుకుంది. మనసులో భర్తమీద తీరనిపగ పెంచుకుంది. తన జీవితాన్ని సమరభూమిగా చేసుకుంది. కాని దీనికంతకీ పర్యవసానం యేమిటో విమలకి తెలియదు. తనప్రవర్తనవల్ల దామోదరానికి తాను దూరమైపోతోంది. అంతే కాని ఇందువల్ల కమలకి కలిసివచ్చేదేమిటి? కమలకి దామోదరంమనసులో చోటు ఏర్పడుతుందా? అపశ్రుతులతో వికృతమైన కమలజీవనగానంలో మాధుర్యం నెలకొనగలదా? తన నడతకి వచ్చే ఫలితాన్నిగురించి విమల ఆలోచించలేదు. తనకి జరిగిన మోసాన్ని తను దిగమింగి పూరుకునే దానిసను కానని ధైర్యంగా చాటించదలుచుకుంది. తనకీహృదయమున్నదనీ, తను మామగారి చదరంగపు ఎత్తుల్లో ఎటుపడితే అటు నడిచే మూగపావుని కాననీ నిర్భయంగా వెల్లడించదలుచుకుంది.

తనకి జరిగిన మోసంమీద తిరుగుబాటు చేస్తున్న విమలహృదయంలోంచి స్వార్థం తెలియకుండా తొలగిపోయింది. కమల అనుభవించవలసిన సుఖసంతోషాలని తను అనుభవించటం ద్రోహంగా తోచింది. ఇటువంటి ద్రోహం తన ప్రాణస్నేహితురాలు కమలకి ఎల్లా చెయ్యగలదు? తనవి కాని అధికారాలకోసం పాకులాడటం నీచమని విమల తెలుసుకోగలిగింది. అందుకే బుద్ధిపూర్వకంగా దామోదరానికి దూరమైపోవటానికి ప్రయత్నిస్తోంది.

రాత్రి పదిగంటలయింది. శేషడి మో అప్పుడే నిద్రపోయింది. పడుకోబోయేముందు దామోదరం మెట్లదగ్గరికి వచ్చి "విమలా! మంచినీళ్లు తీసుకురా" అని కేకపెట్టాడు. ఆ రోజు తలనొప్పిగా వుండని విమల ఎనిమిదింటికే నిద్రపోయింది. కమల మాత్రం నిద్రరాక ఏదో చదువుకుంటూ పడుకుంది. భర్తకంఠంవిని కమలఖంగారుపడింది. విమలని లేపటమా, తనే తీసికెళ్లి ఇవ్వటమా అని సందిగ్ధంలో పడింది. లేపినా విమల ఒకపట్టాన వినదు, మంచినీళ్లు తీసికెళ్లదు. కొంచెంసేపు తటపటాయించి చివరికి ధైర్యం తెచ్చుకుని చెంబుతో మంచినీళ్లు పట్టుకుని మేడమెట్లదగ్గరికి వెళ్లి తడబడుతూ రెండు మెట్లెక్కి నిలబడింది. మసక చీకటిలో తనని భర్త గుర్తుపట్టలేక "పైకి రా విమలా, అక్కడ నిలబడతావేం? వుండు లైటు వేస్తాను" అని స్విచ్ నొక్కాడు

సిగ్గుతో సంకోచంతో తలవంచుకుని నిలబడ్డ కమల దామోదరానికి కనబడింది. చురచురలాడే చూపులతో క్షణంసేపు ఆగ్నేయాస్త్రాలని ఆమెమీదికివొదిలి, మెదలకండా వెనక్కి తిరిగి వెళ్లిపోయి టక్కున గది తలుపు వేసుకున్నాడు. కమల గదిలోకి ఎక్కడ వచ్చిపోతుందో అని భయపడ్డాడు కాబోలు!

కాని కమల అక్కడే నిలబడిపోయింది. తెలియకుండా వొణుకుతున్న చేతిలోంచి చెంబు జారి మెట్లమీద పడి ఠంగున మోగింది. ఫెడీలుమని మూసుకున్న భర్తగది తలుపుల మోత కమలకి ఒక విషయాన్ని గట్టిగా చెప్పినయ్ "కమలా! నీ కిక్కడ చోటు లేదు." అని.

అవును. తను అక్కడ ఎందు కుండాలి? తన కాయింట్లో దాసీదాని కున్న స్థానం కూడా లేదు! విమలసుఖానికి తను అంతరాయం కలిగించానేమోనని కమల లోపల బాధతో కుమిలిపోతోంది. తను వెళ్లిపోతే విమలజీవితం చక్కబడవచ్చును. తనకు అందని సుఖాన్ని విమలయినా అనుభవిస్తే తనకి కొంత సంతృప్తిగా వుంటుంది. తనని విమలమాదిరిగా ప్రేమించేవాళ్లు భూలోకంలో లేరు. అటువంటి విమల సుఖపడటం కంటె తన కేం కావాలి? ఇద్దరి జీవితాలూ భగ్నస్వప్నాలవటంకంటె కనీసం విమలయినా సుఖపడటం మెరుగు కాదా?

బరువుగా అడుగులు వేస్తూ తడబడుతూ తన గదిలోకివెళ్లి పర్సు కోసం పెట్టెఅంతా వెదికింది. కనబడలేదు. కాని ఈ అలికిడికి విమల లేచి—

"ఇంకా పడుకోలేదా అక్కా?" అని అడిగింది.

"లేదమ్మా. నిద్ర రావటంలేదు"

"ఇదేమిటి? అర్థరాత్రి పెట్టె సర్దుతున్నావ్? పర్సుకోసమా? నేను దాచిపెట్టానులే. చాలా పొద్దుపోయింది. ఇక పడుకో అక్కా."

"పడుకోను విమలా. వెళ్తాను."

"ఎక్కడికి?"

"మా వూరికి. ఇక్కడ నాకు స్థానం లేదు. నన్ను వెళ్లిపోనీ, విమలా."

"నీకు స్థానం లేకపోతే నాకుందా అక్కా? నేనూ నీతోటే వచ్చేస్తాను. నువ్వెక్కడుంటే నేనూ అక్కడే వుంటాను."

"అదేమిటి విమలా? నాకోసం 'నీ జీవితమంతా పాడుచెసుకుంటావా? నువ్వు చక్కగా కాపురం దిద్దుకుంటూ కాలం వెళ్లదీస్తే నేను చాలా సంతోషిస్తాను."

"అక్కా! నీకు తెలియదా? వీణ తీగ తెగిపోతే అతుకుతుందా? నన్ను ఏం చేసి వెళ్దామనుకుంటున్నావు?" అని విమల వేదనతో అడిగింది.

"కమల జవాబు చెప్పలేక ముఖానికి చేతులు అడ్డంపెట్టుకుని వెక్కివెక్కి ఏడ్వటం మొదలుపెట్టింది."

"అక్కా! నీకు ధైర్యం చెప్పటానికి నేను ఏపాటిదాన్ని? వూరుకో. పిరికితనం వొదులు. ఇక్కడే వుండి మన సమరం సాగించాలికాని పారిపోతే యెల్లాగు?" అంది విమల కమలతలని చేతుల్తో నిమురుతూ.

"సమరం యేమిటమ్మా? ఎవరితోనమ్మా?" అని అడిగింది కమల వింతగా విమలకేసి చూస్తూ.

"ఎవరిమీదా? మనని ఈ దారుణమోసానికి గురిచేసి మన జీవితాలని అడవినికాసిన వెన్నెల చేసిన వంచకులతో సమరం. దిన దినమూ క్షణక్షణమూ సమరం" అని విమల ఉద్రేకంతో బదులు చెప్పింది.

"అయితే ఈ సమరం వల్ల నువ్వు సాధించే దేమిటి విమలా?" అని అడిగింది కమల.

"ఏమో. నాకు తెలియదు అక్కా. కాని నేను ఈ కుట్రకీ, ఈ మోసానికీ లొంగి వూరుకోలేను. వీటితో పోరాడి ఎదిరించటమే నా కర్తవ్యం అనిపిస్తుందక్కా" అంది విమల.

బదులు చెప్పలేక కమల పెద్ద నిట్టూర్పు విడిచి లైటు ఆర్పి పక్కమీద వాలి కళ్లు మూసింది. విమల దుప్పటి మీదకి లాక్కుని పడుకుంది.

9

కమల తను చాలా సుఖంగా కాలం గడుపుతున్నానని ఇంటికి వుత్తరాలు రాస్తున్నది. అవి చదివి తల్లిదండ్రులు కూతురి కష్టాలు గట్టెక్కినందుకు లోపల చాలా పొంగిపోయారు. తను ఒకసారి వెళ్లి కూతురి కాపరాన్ని కళ్లారా చూసిరావాలనీ అల్లుడుగారిని అడిగి కమలని పండగకి తీసుకొచ్చి పదిరోజులపాటు తనదగ్గర వుంచుకుని పంపాలనీ కమలతల్లికి ఉబలాటంగా వుంది. రామయ్యగారు పట్టుదల మనిషికనక అల్లుడి గడప తొక్కడని ఆవిడకి బాగా తెలుసు. అందుకని భీమయ్యని మళ్ళీ బతిమాలుకుని మంచి రోజున బయలుదేరివెళ్లాలని ప్రయాణం పెట్టుకున్నది.

దామోదరానికి రోజురోజుకీ పిచ్చి ఎక్కేట్లుగా వుంది. ఏమీ తోచటంలేదు. మలా తనూ ఎంతో హాయిగా కాలం కడుపుతామని ఎన్నో సుఖస్వప్నాలు విన్నాడు. అవన్నీ కూలిపోయినయ్. ఇదివరకు విమల తను అన్నం తింటుంటే దగ్గర కూచుని విసురుతూ కబుర్లు చెప్పేది. ముందు విమల అతని కొక్కవలసిన సౌకర్యాలన్నీ వేళ తప్పకుండా అందించేది. కాని ఇప్పుడు ఇంట్లోనే వున్నా ఏదో దూరదేశంలో వున్నట్లుగా వుంటోంది. ఈ మార్పువల్ల అతనికి ఇల్లు · అంపశయ్యలాగా వుంది. ఈ మార్పు కంతటికీ కారణం కమల అని అతని మనస్సు వూహించింది. తన సుఖం సంగతికూడా ఆలోచించుకోకుండా విమల శత్రుశిబిరంలో ఎందుకు చేరిపోయిందా అని దామోదరం ఆశ్చర్యపడ్డాడు. ఏమైనాసరే కమలని ఏదో ఒకవిధంగా ఇంట్లోంచి పంపించివెయ్యాలి. అప్పుడు కాని తన సంసారం చక్కబడదు. అందుకే తండ్రిని వెంటనే బయలుదేరి రమ్మని ఉత్తరం రాశాడు. తండ్రి ఆసరా లేకుండా, సలహా తీసుకోకుండా దామోదరం స్వతంత్రంగా ఏపనీ చెయ్యలేడు.

కొడుకువుత్తరం అందగానే కామయ్యగారు మద్రాసు బయలుదేరాడు. ఇంట్లో అడుగుపెట్టిన అయిదు నిమిషాల్లోనే అక్కడి పరిస్థితి అంతా ఆకళింపుచేసుకోగలిగాడు. అవలిస్తే పేగులు లెక్కపెట్టగల మనిషికి ఆ యింటిసంగతి అర్థం చేసుకోటానికి అయిదు నిమిషాలు చాలదూ?

కమలకి మనోవర్తి ఇవ్వకుండా వుంటానికి వేసిన ఎత్తు ఇల్లా ఎదురుతిరిగి కొడుకు సంసారాన్ని తారుమారు చేస్తుందని కామయ్య కలలోనైనా అనుకోలేదు. కమలతో కాపురం చేస్తానని పిలిపిస్తే వస్తుంది. కొన్నాళ్లుండి ఒక వారలో రెండు కత్తులు ఇముడలేవుకనక వచ్చినదారినే వెళ్లిపోతుంది. కమలమీదే తప్పు బనాయించి మనోవర్తి సున్నా చుట్టివెయ్యవచ్చునని కామయ్య పన్నాగం పన్నాడు. కాని విమల వెళ్లి కమలతో చేతులు కలుపుతుందనీ, ఇంట్లోనే శత్రుశిబిరం యేర్పడుతుందనీ ఆయన అనుకోలేదు.

కాని ఎంత చిక్కునైనా కామయ్యగారి బుర్ర ఇట్టే విప్పగలుగుతుంది. ఆయనకి అసాధ్యమైనపని లేదు. ఆయన పరిష్కరించలేని సమస్య లేదు. ముందు వెనకలు చూడటం, మీనమేషాలు లెక్కపెట్టటం, దయాదాక్షిణ్యాలు చూపటంఅనేవి ఆయన నిఘంటువులోనే లేవు. ఆయనబుర్రలో

ఈ సమస్యని పరిష్కరించే సులువైన మార్గం తెలుసుకున్న మెరిసింది.

"ఒరేయ్. నీకేం ఫరవాలేదు. నేను నిమిషాలమీద దీనికి తగిన విరుగుడు కనిపెడతాను. నువ్వుమటుకు నామాటకి కాదనకూడదు. నేను సుఖంకోరేవాణ్ణే కదా! నేను వేసిన పథకానికి నువ్వు అడ్డం రాకూడదు" అన్నాడు కామయ్య.

"మీ మాట ఎప్పుడైనా కాదన్నానా నాన్నా? మీ యిష్టం వొచ్చినట్లు చెయ్యండి. నన్ను వొడ్డున పడెయ్యండి" అని బతిమాలుకున్నాడు దామోదరం.

సరేనని కామయ్య మనస్సులో పథకం తయారుచేసుకున్నాడు. ఈ పథకం సరిగా పనిచెయ్యాలంటే వంటమనిషి తోడ్పాటు కావాలి. దానికొక పచ్చనోటు పారేస్తే కిక్కురుమనకుండా వూరుకుంటుంది. అంతా గుట్టుచప్పుడు కాకుండా జరిగిపోతుంది; దామోదరం కాపురం దారిన పడుతుంది. అంతకి తప్ప వేరేమార్గం లేదు.

10

"కమలమ్మగారూ! కాఫీకి రండి" అని పనికట్టుకునివచ్చి వంటమనిషి పిలిచింది.

"ఈ పూట తాగనండీ. నాకు అన్నం ఇంకా అరగలేదు. గొంతులోకి త్రేణుపులొస్తున్నయ్" అని బదులు చెప్పింది కమల.

"తాగరా? కొంచెం తాగండి. కలిపేశాను. వృథాగా పారబొయ్యమంటారా? పోనీ కాస్సేపుండి తాగండి. అమ్మగారు తాగారు. అయ్యగారికి ఎర్రఫ్లాస్కులో కాఫీ పోశాను. మీ కాఫీ ఆకుపచ్చ ఫ్లాస్కులో పోస్తున్నాను- ఆకుపచ్చ ఫ్లాస్కు. కొంచెంసేపున్నాక తాగండి" అని ఎన్నడూలేని ఆపేక్ష మాటల్లో వొలకబోసింది. కమలకోసం కాఫీ ఆకుపచ్చరంగు ఫ్లాస్కులో పోసి వెళ్ళిపోయింది.

వంటమనిషి వెళ్ళిపోయాక వంటింటి తలుపుతీసిన చప్పుడుఅయింది. "ఎవరదీ?" అని విమల కేకపెట్టింది. మామగారు వంటింట్లోంచి బైటికి వచ్చి గొణ్గుతూ "నేనే నమ్మా. మంచినీళ్ళకోసం వచ్చాను" అని చల్లగా పక్కగదిలోకి తప్పుకున్నాడు. విమల తిరిగి తన గదిలోకి వెళ్ళిపోయింది.

రోజూ అయిదుగంటలకి కోర్టునించి ఇంటికి తిరిగివచ్చే దామోదరం ఇవాళ రెండున్నరకే వచ్చాడు. స్నేహితులతో కలిసి మూడుగంటలకి మ్యాటినీకి వెళ్ళాలని తొందరతొందరగా ఇంటికి వచ్చి బట్టలు మార్చుకున్నాడు. భర్త తొందరగారావటం విమల గమనించిందికాని పిలవనిదే వెళ్లటమెందుకని గదిలోనే కూచుంది. తన పనులు తనే చేసుకుంటున్నాడు దామోదరం విమలమీది కోపంతో. సినిమాకి వెళ్ళాలనే తొందరలో విమలని కేకపెట్టకుండా తనే గబగబా వంటయింట్లోకి వెళ్లాడు. ఎదురుగా షల్ఫులో ఆకుపచ్చఫ్లాస్కు ఎదురుగా కనబడింది. ఇంకోమూల పాతబడిపోయిన ఎర్రఫ్లాస్కు వుంది. కొత్త ఫ్లాస్కులో కాఫీ బాగుంటుందని దామోదరం మూత తీసి కప్పులో కాఫీ పోశాడు. రోజూకంటె కాఫీ నల్లగా చిక్కగా కనిపించింది. అయినాసరె మ్యాటినీకి వేళకి అందుకోవాలని నోరు కాలుతున్న వేడికాఫీని గబగబా తాగేశాడు. తాగి ఇవతలకి రాగానే తల తిరిగింది. వొళ్ళు తిరిగి వెనక్కిపడిపోయాడు. పడీపడటంతోనే "అమ్మా" అని కేక పెట్టి కళ్లు తేలవేశాడు.

కేక వినగానే కమలా విమలా పరుగెత్తుకొచ్చారు. పడిపోయిన దామోదరం ముఖాన చన్నీళ్లు చల్లారు. ఖంగారుపడ్డారు. చేత్తో కదిపినా కదల్లేదు. ఏమీ తోచక బేజారెత్తి కేకలుపెట్టారు.

ఆఫీసుగదిలో బలవంతాన బుద్ధిని భగవద్గీతమీదికి పోనిస్తున్న మామగారు కేకలు విని పరుగుతీసుకొచ్చారు. వొచ్చీరావటంతోటే "అయ్యొ నాతండ్రీ! ఏం ఖర్మంరా యిది" కుప్పన కూలిపోయి కొడుకుమీద పడి గోండ్రుపెట్టాడు. తల నేలకేసి బాదుకున్నాడు. పిచ్చెక్కినలాగా శోకంతో వెర్రికేకలు పెట్టాడు.

పిడుగుదెబ్బ తిన్నట్లుగా కమల నేల కూలిపోయింది.

కట్టతెగిన ప్రవాహంలాగా విమల కన్నీళ్లు పొంగినయ్. తన సమరానికి ఇదేనా పర్యవసానం అనే ఆవేదన విమల గుండెల్లో రగిలిపోతోంది. అంతా అయోమయంగా అంధకారంగా అలుముకుపోతోంది.

కమలా విమలా శోకమనే సుడిగుండంలో పడి గిరగిర తిరిగిపోతున్నారు.

కూతురికాపురాన్ని చూడాలని బయలుదేరిన కమలతల్లీ, భీమయ్య బాబాయీ సరిగ్గా ఇదే సమయానికి ఇంట్లో అడుగుపెట్టి ఈ భీకరదృశ్యాన్ని చూసి నిలువునా నీరయిపోయారు.

కాని, వంటింట్లో ఆకుపచ్చఫ్లాస్కు మాత్రం తనేమీ ఎరగనట్లు చూస్తూ నిలుచుంది. (అయిపోయింది) ★

చిదంబర రహస్యం

(12-వ పేజీ తరువాయి)

బసవయ్యకు కోపం వచ్చింది. "మళ్లీ నన్ను పడగొట్టాలని చూస్తున్నారా? నక్కవేషాలు వెయ్యకయ్యా. నీ దొంగవేషాలన్నీ ఈ బసవడిదగ్గర కాదు. తర్వాత నువ్వే ఏడుస్తావ్." దానయ్య చెయ్యి పుచ్చుకొని "పద!" అని గర్జించాడు. గుమ్మం దాటుతూ "లుచ్ఛాగాడిద కొడుకు!" అని వినపడేలా తిట్టాడు.

వెంకయ్యవాళ్లని సాగనంపటానికి గేటుదాకా వెళ్లాడు.

ఇక అప్పికొండ మిగిలాడు. ఇందాకటి అప్పికొండకాడు. నిద్రమత్తుస్థానే తెలివి ప్రజ్వలిస్తోంది.

నిజంగానే దానయ్య అనుకుని ఉంటాడా?"

"ఏడిశాడు. నిన్నెంత అనుకున్నాడో వాణ్ణీ అంతే అనుకున్నాడు. కోటివిద్యలూ కూటికోసమే కదా. వెధవ. వాడిపని పడతానుండు. పోలీస్ సూపరింటుకు ఉత్తరం వ్రాస్తానుండు. ఫలానా దానయ్య మా ఇంటికి దొంకోటానికి వొస్తే ఇన్నో నెంబరు కానిస్టేబుల్ కి అప్పగించానని చెప్తా. ఈ వెధవ నేనలా చేస్తాననుకోడు. ఈ ఖైదీ నేం చేశాడో సూపరింటుకు చెప్పకోలేక ఛస్తాడు. ఆ వెధవ జైలు కెళ్లాల్సిందే నా పేరేగాని చిదంబరం నీ పేరేగాని......"

"ఉష్" అన్నాడు అప్పికొండ. అంటూ యజమానిభుజంమీద చెయ్యివేసి "నిప్పుతో చెలగాటం కాదా?"

"అవును. అయితే? నా వేళ్లు కావుగా కాలేవి?" చిదంబరం నవ్వి రహస్యంగా అన్నాడు. "ఆ చీకటికొట్లో పడి ఏడుస్తున్నావ్! అప్పుడు నేనే ఒప్పుకొంటే ఈపాటికి ఏమయ్యేవాడివి? మళ్లీ ఇంకోసారి చెపుతా విను. నువ్వొక వస్తువును కనబడకుండా దాచాలంటే, అందరికీ కనబడేలా ఉంచడమే పద్ధతి." ★

(రాఫేల్ సెబాటిన్ కథకు అనుసరణ)

కథానిక:

"జీవితసారం"

శ్రీ యర్రమిల్లి చలపతిరావు

గోడనున్న గడియారం పన్నెండు కొట్టింది. ఆ హాల్లో నిశ్శబ్దం, ప్రశాంతత, తప్పమరేమీ అలికిడిలేదు. గోడనున్న గడియారం టకటక కొట్టుకుంటూనే వుంది, కాలచక్రానికి అడ్డు లేదన్నట్లు. ప్రపంచం అంతా నిద్రాదేవత ఒడిలో గాఢసుషుప్తిలో మునిగివుంది. జానకి మాత్రం ఆసమయంలో మేలుకొనే వుంది. ఆమెకు నిద్దరపట్టలేదు. పిల్లలంతా, గాఢనిద్రలో వైమరచి, ఈ ప్రపంచాన్నే మరచారు.

జానకి మాత్రం, అలాగే కుర్చీలో కూర్చుని కిటికీలోంచి అవతలికి చూస్తోంది. రోడ్డుమీద విద్యుద్దీపాలు తోరణాల్లా ప్రకాశిస్తున్నాయి. జనసంచారం చాలవరకు తగ్గింది. దినమంతా కార్లతో, బళ్లతో, అనేక రకాల జనసమూహంతో, కిటకిటలాడుతూ, సమ్మర్దనంగా వుండేరోడ్డు, ప్రశాంతంగా, నిర్మానుష్యంగా నిశ్శబ్దంగా వుంది... జానకి ఆలోచిస్తోంది. ఆయన ఇంకా రాలేదు. పన్నెండు కొట్టి అప్పుడే పదినిముషాలైంది. రైలుగానీ ఇవ్వాళ లేటయిందేమో! ఆమె ఒక్క వేడి నిట్టూర్పు భారంగా విడిచింది. ఆసమయంలో, ప్రపంచం అంతా నిద్రాసమాధిలో మునిగివున్న తరుణంలో, తనొక్కర్తే మేలుకొంది. తనకేవో భావాలు అప్రయత్నంగా కలుగుతున్నాయి. దేన్నిగురించి అయినా ఆలోచించడానికి అంతకంటె తరుణం, అవకాశం, మరి లభించదేమో! దేన్నిగురించి అయినా ఆలోచిద్దామనికాని, అలా ఆలోచించడానికి తగిన అవకాశం లభిస్తుందని కాని, అలాంటి అవకాశం లభించినా ఆలోచించడానికి తగిన సంస్కారం తనకుంటుందనికాని, ఆమె ఎన్నాడూ అనుకోలేదు. ఆయన క్యాంపుకెళ్లి వారంరోజులైంది. ఈ వారంరోజుల్నుంచీ, తనకి దేనిగురించీ ఆలోచించాలన్న ఉద్దేశమే కలుగలేదు. అలా ఆలోచించడానికి అవకాశమూ దొరకలేదు. ప్రొద్దున్నే లేవడం, కాఫీ పెట్టుకుని, వంటయింట్లో ప్రవేశిస్తే, తిరిగి పన్నెండు గంటలకే, ఇవతలికి రావడానికి వీలయ్యేది. అనంతరం కొంగుపరుచుకుని, ఏ మూలనో కాస్త నడుంవాలిస్తే, కాస్త అలసట తీరి, విశ్రాంతి తీసుకుని, మెలకువచ్చేసరికల్లా మూడయ్యేది. మూడు గంటలనుంచీ తిరిగీ వంటింట్లో ప్రవేశిస్తే, రాత్రి పన్నెండుగంటలయేసరికి మాత్రమే ఇవతలకొచ్చేది. తరువాత, పిల్లల్ని నిద్రపుచ్చడం, తనుకూడా అలసటతో నిద్రాదేవి ఒడిలో ప్రాలిపోవడం, యిలాగే, ఈ వారంరోజులు గడచాయి – ఈ రాత్రిబండికే వస్తానన్నారు. ఇంకా రాలేదేం చెప్మా? జానకి మళ్లీ గడియారంవయిపు చూచింది. చిన్నముల్లు ఒంటిగంటమీద వుంది. బండి తప్పకుండా లేటయే ఉంటుంది. ఏ క్షణంలో వచ్చి తలుపు కొడతారో? ఆమె అలానే నిరీక్షించసాగింది – నిద్రకూడా ఎంత ప్రయత్నించినా, పట్టలేదు. ఆ అర్ధరాత్రి స్తబ్ధప్రకృతిలో, ఆమెకు అలా మేలుకొనిఉంటేనే ఆత్మ ప్రశాంతంగా, వుంది. దైనందిన జీవితకార్యక్రమంలో, తన పాత్ర, ఎంత కష్టతరమయినది? ఎంత విశ్రాంతి లేనిది! ఎంత వేదనాకరమైనది! తన పెళ్లయి పదేళ్లయింది. తను, పసిమి యౌవనంలో, మిస

(28-వ పేజీచూడండి)



ఈ సమస్యని పరిష్కరించే సులువైన మార్గం తెలుసుకున్న మెరిసింది.

"ఒకేయ్. నీకేం ఫరవాలేదు. నేను నిమిషాలమీద దీనికి తగిన విరుగుడు కనిపెడతాను. నువ్వుమటుకు నామాటకి కాదనకూడదు. నేను సుఖంకోరేవాణ్నేకదా! నేను వేసిన పథకానికి నువ్వు అడ్డం రాకూడదు" అన్నాడు కామయ్య.

"మీ మాట ఎప్పుడైనా కాదన్నానా నాన్నా? మీ యిష్టం వొచ్చినట్లు చెయ్యండి. నన్ను వొడ్డున పడెయ్యండి" అని బతిమాలుకున్నాడు దామోదరం.

సరేనని కామయ్య మనస్సులో పథకం తయారుచేసుకున్నాడు. ఈ పథకం సరిగా పనిచెయ్యాలంటే వంటమనిషి తోడ్పాటు కావాలి. దానికొక పచ్చనోటు పారేస్తే కిక్కురుమనకుండా వూరుకుంటుంది. అంతా గుట్టుచప్పుడు కాకుండా జరిగిపోతుంది. దామోదరంకాపురం దారిన పడుతుంది. అంతకి తప్ప వేరేమార్గం లేదు.

10

"కమలమ్మగారూ! కాఫీకి రండి" అని పనికట్టుకునివచ్చి వంటమనిషి పిలిచింది.

"ఈ పూట తాగనండీ. నాకు అన్నం ఇంకా అరగలేదు. గొంతులోకి త్రేణుపులొస్తున్నయ్" అని బదులుచెప్పింది కమల.

"తాగరా? కొంచెం తాగండి. కలిపేశాను. వృథాగా పారబొయ్యమంటారా? పోనీ కాస్సేపుండి తాగండి. అమ్మగారు తాగారు. అయ్యగారికి ఎర్రప్లాస్కులో కాఫీ పోశాను. మీ కాఫీ ఆకుపచ్చ ప్లాస్కులో పోస్తున్నాను. ఆకుపచ్చ ప్లాస్కు. కొంచెంసేపున్నాక తాగండి" అని ఎన్నడూలేని ఆపేక్ష మాటల్లో వొలకబోసింది. కమలకోసం కాఫీ ఆకుపచ్చరంగు ప్లాస్కులో పోసి వెళ్లిపోయింది.

వంటమనిషి వెళ్లిపోయాక వంటింటి తలుపుతీసిన చప్పుడుఅయింది. "ఎవరదీ?" అని విమల కేకపెట్టింది. మామగారు వంటింట్లోంచి బైటికి వచ్చి గొణ్ణుంపెడుతూ "నేనే నమ్మా. మంచినీళ్లకోసం వచ్చాను" అని చల్లగా పక్కగదిలోకి తప్పుకున్నాడు. విమల తిరిగి తన గదిలోకి వెళ్లిపోయింది.

రోజూ అయిదుగంటలకి కోర్టునించి ఇంటికి తిరిగివచ్చే దామోదరం ఇవాళ రెండున్నరకే వచ్చాడు. స్నేహితులతో కలిసి మూడుగంటలకి మ్యాటినీకి వెళ్లాలని తొందరతొందరగా ఇంటికి వచ్చి బట్టలు మార్చుకున్నాడు. భర్త తొందరగారావటం విమల గమనించిందికాని పిలవనిదే వెళ్లటమెందుకని గదిలోనే కూచుంది. తనపనులు తనే చేసుకుంటున్నాడు దామోదరం విమలమీది కోపంతో. సినిమాకి వెళ్ళాలనే తొందరలో విమలని కేకపెట్టకుండా తనే గబగబా వంటయింట్లోకి వెళ్లాడు. ఎదురుగా పల్ఫులో ఆకుపచ్చప్లాస్కు ఎదరుగా కనబడింది. ఇంకోమూల పాతబడిపోయిన ఎర్రప్లాస్కు వుంది. కొత్త ప్లాస్కులో కాఫీ బాగుంటుందని దామోదరం మూత తీసి కప్పులో కాఫీ పోశాడు. రోజూకంటె కాఫీ నల్లగా చిక్కగా కనిపించింది. అయినాసరే మ్యాటినీకి వేళకి అందుకోవాలని నోరు కాలుతున్న వేడికాఫీని గబగబా తాగేశాడు. తాగి ఇవతలకి రాగానే తల తిరిగింది. వొళ్లు తిరిగి వెనక్కి పడిపోయాడు. పడీపడటంతోనే "అమ్మా" అని కేకపెట్టి కళ్లు తేలవేశాడు.

కేక వినగానే కమలా విమలా పరుగెత్తుకొచ్చారు. పడిపోయిన దామోదరం ముఖాన చన్నీళ్లు చల్లారు. ఖంగారుపడ్డారు. చేత్తో కదిపినా కదల్లేదు. ఏమీ తోచక బేజారెత్తి కేకలుపెట్టారు.

ఆఫీసుగదిలో బలవంతాన బుద్ధిని భగవద్గీతమీదికి పోనిస్తున్న మామగారు కేకలు విని పరుగుతీసుకొచ్చారు. వొచ్చీరావటంతోటే "అయ్యో నాతండ్రీ! ఏం ఖర్మంరాయిది" కుప్పన కూలిపోయి కొడుకుమీద పడి గోండ్రుపెట్టాడు. తల నేలకేసి బాదుకున్నాడు. పిచ్చెక్కినలాగా శోకంతో వెర్రికేకలు పెట్టాడు.

పిడుగుదెబ్బ తిన్నట్లుగా కమల నేల కూలిపోయింది.

కట్టతెగిన ప్రవాహంలాగా విమల కన్నీళ్లు పొంగినయ్. తన సమరానికి ఇదేనా పర్యవసానం అనే ఆవేదన విమల గుండెల్లో రగిలిపోతోంది. అంతా అయోమయంగా అంధకారంగా అలుముకుపోతోంది.

కమలా విమలా శోకమనే సుడిగుండంలో పడి గిరగిర తిరిగిపోతున్నారు.

కూతురికాపురాన్ని చూడాలని బయలుదేరిన కమలతల్లీ, భీమయ్య బాబాయీ సరిగ్గా ఇదే సమయానికి ఇంట్లో అడుగుపెట్టి ఈ భీకరదృశ్యాన్ని చూసి నిలువునా నీరయిపోయారు.

కాని, వంటింట్లో ఆకుపచ్చప్లాస్కు మాత్రం తనేమీ ఎరగనట్లు చూస్తూ నిలుచుంది. (అయిపోయింది) ★

చిదంబర రహస్యం

(12-వ పేజీ తరువాయి)

బసవయ్యకు కోపం వచ్చింది. "మళ్లీ నన్ను పడగొట్టాలని చూస్తున్నారా? నక్కవేషాలు వెయ్యకయ్యా. నీ దొంగవేషాలన్నీ ఈ బసవడిదగ్గర కాదు. తర్వాత నువ్వే ఏడుస్తావ్." దానయ్య చెయ్యి పుచ్చుకొని "పద!" అని గర్జించాడు. గుమ్మం దాటుతూ "లుచ్ఛా గాడిద కొడుకు!" అని వినపడేలా తిట్టాడు.

వెంకయ్యవాళ్లని సాగనంపటానికి గేటుదాకా వెళ్లాడు.

ఇక అప్పికొండ మిగిలాడు. ఇందాకటి అప్పికొండ కాడు. నిద్రమత్తుస్థానే తెలివి ప్రజ్వలిస్తోంది.

నిజంగానే దానయ్య అనుకుని ఉంటాడా?"

"ఏడిశాడు. నిన్నెంత అనుకున్నాడో వాణ్ణీ అంతే అనుకున్నాడు. కోటివిద్యలూ కూటికోసమేకదా. వెధవ. వాడిపని పడతానుండు. పోలీస్ సూపర్నెంటుకు ఉత్తరం వ్రాస్తానుండు. ఫలానా దానయ్య మా ఇంటికి దొంగతనానికొస్తే ఇన్నో నెంబరు కానిస్టేబుల్కి అప్పగించానని చెప్తా. ఈ వెధవ నేనలా చేస్తాననుకోడు. ఈఖైదీ నేం చేశాడో సూపర్నెంటుకు చెప్పకోలేక ఛస్తాడు. ఆ వెధవ జైలు కెళ్లాల్సిందె నా పేరేగాని చిదంబరం నీ పేరేగాని......"

"ఉష్" అన్నాడు అప్పికొండ. అంటూ యజమానిభుజంమీద చెయ్యివేసి "నిప్పుతో చెలగాటం కాదా?"

"అవును. అయితే? నా వేళ్లు కావుగా కాలేవి?" చిదంబరం నవ్వి రహస్యంగా అన్నాడు. "ఆ చీకటికొట్లో పడి ఏడుస్తానన్నావ్! అప్పుడు నేనే ఒప్పుకొంటే ఈపాటికి ఏమయ్యేవాడివి? మళ్లీ ఇంకోసారి చెపుతా విను. నువ్వొక వస్తువును కనబడకుండా దాచాలంటే, అందరికీ కనబడేలా ఉంచడమే పద్ధతి." ★

(రాఫేల్ సెబాటిన్ కథకు అనుసరణ)

కథానిక:

"జీవితసారం"


శ్రీ యర్రమిల్లి చలపతిరావు

గోడనున్న గడియారం పన్నెండు కొట్టింది. ఆ హాల్లో నిశ్శబ్దం, ప్రశాంతత, తప్పమరేమీ అలికిడిలేదు. గోడనున్న గడియారం టకటక కొట్టుకుంటూనే వుంది, కాలచక్రానికి అడ్డు లేదన్నట్లు. ప్రపంచం అంతా నిద్రాదేవత ఒడిలో గాఢసుషుప్తిలో మునిగివుంది. జానకి మాత్రం ఆసమయంలో మేలుకొనే వుంది. ఆమెకు నిద్దరపట్టలేదు. పిల్లలంతా, గాఢ నిద్రలో వైమరచి, ఈ ప్రపంచాన్నే మరచారు.

జానకి మాత్రం, అలాగే కుర్చీలో కూర్చుని కిటికీలోంచి అవతలికి చూస్తోంది. రోడ్డుమీద విద్యుద్దీపాలు తోరణాల్లా ప్రకాశిస్తున్నాయి. జనసంచారం చాలవరకు తగ్గింది. దినమంతా కార్లతో, బళ్లతో, అనేక రకాల జనసమూహంతో, కిటకిటలాడుతూ, సమ్మర్దనంగా వుండేరోడ్డు, ప్రశాంతంగా, నిర్మానుష్యంగా నిశ్శబ్దంగా వుంది... జానికి ఆలోచిస్తూంది. ఆయన ఇంకా రాలేదు. పన్నెండు కొట్టి అప్పుడే పదినిముషాలైంది. రైలుగానీ ఇవ్వాళ లేటయిందేమో? ఆమె ఒక్క వేడి నిట్టూర్పు భారంగా విడిచింది. ఆసమయంలో, ప్రపంచం అంతా నిద్రాసమాధిలో మునిగివున్న తరుణంలో, తనొక్కర్తె మేలుకొంది. తనకేవో భావాలు అప్రయత్నంగా కలుగుతున్నాయి. దేన్ని గురించి అయినా ఆలోచించడానికి అంతకంటె తరుణం, అవకాశం, మరి లభించదేమో! దేన్ని గురించి అయినా ఆలోచిద్దామనికాని, అలా ఆలోచించడానికి తగిన అవకాశం లభిస్తుందనికాని, అలాంటి అవకాశం లభించినా ఆలోచించడానికి తగిన సంస్కారం తనకుంటుందనికాని, ఆమె ఎన్నాడూ అనుకోలేదు. ఆయన క్యాంపువెళ్లి వారంరోజులైంది. ఈ వారంరోజుల్నుంచీ, తనకి దేనిగురించీ ఆలోచించాలన్న ఉద్దేశమే కలుగలేదు. అలా ఆలోచించడానికి అవకాశమూ దొరకలేదు. ప్రొద్దున్నే లేవడం, కాఫీ పెట్టుకుని, వంటఇంట్లో ప్రవేశిస్తే, తిరిగి పన్నెండు గంటలకే, ఇవతలికి రావడానికి వీలయేది. అనంతరం కొంగుపరుచుకుని, ఏ మూలనో కాస్త నడుంవాలిస్తే, కాస్త అలసటతీరి, విశ్రాంతి తీసుకుని, మెలకువచ్చే సరికల్లా మూడయేది. మూడు గంటలనుంచి తిరిగీ వంటింట్లో ప్రవేశిస్తే, రాత్రి పన్నెండుగంటలయేసరికి మాత్రమే ఇవతలకొచ్చేది. తరువాత, పిల్లల్ని నిద్రపుచ్చడం, తనుకూడా అలసటతో నిద్రాదేవి ఒడిలో వ్రాలిపోవడం, యిలాగే, ఈ వారంరోజులు గడచాయి - ఈ రాత్రిబండికే వస్తానన్నారు. ఇంకా రాలేదేం చెప్మా? జానకి మళ్లీ గడియారంవయిపు చూచింది. చిన్నముల్లు ఒంటిగంటమీద వుంది. బండి తప్పకుండా లేటయే ఉంటుంది. ఏ క్షణంలో వచ్చి తలుపు కొడతారో? ఆమె అలానే నిరీక్షించసాగింది - నిద్రకూడా ఎంత ప్రయత్నించినా, పట్టలేదు. ఆ అర్థరాత్రి స్తబ్ధప్రకృతిలో, ఆమెకు అలా మేలుకొనిఉంటేనే ఆత్మ ప్రశాంతంగా, వుంది. దైనం దిన జీవితకార్యక్రమంలో, తన పాత్ర, ఎంత కష్టతరమయినది? ఎంత విశ్రాంతి లేనిది! ఎంత వేదనాకరమైనది! తన పెళ్లయి పదేళ్లయింది. తను, పసిమి యౌవనంలో, మిస

(28-వ పేజీచూడండి)





సమయం :— ఉదయం గం. 8-0 లు.

[రంగాపురం ఒక పల్లెటూరు. ఊరిమధ్య నాలుగు బజారులు కలిసినచోట విశాలమైన ఖాళీస్థలం. దానిలో ఒక కచేరిచావడి. దానికి ఎదురుగా ఖాళీస్థలంలో ఒక పెద్ద వేపచెట్టు. ఆచెట్టుచుట్టు గచ్చుచేసిన పెద్దఅరుగు. తీరికసమయంలో చిన్నా పెద్దా అక్కడికి చేరుతారు. ఆ చెట్టుకిందనే పెద్దలు గ్రామతగాదాలు పరిష్కారం చేస్తూంటారు.

ప్రజలంతా కలిసి ఒక రేడియో పెట్టుకున్నారు. చెట్టుకు ఒక లౌడ్‌స్పీకర్ అమర్చబడింది. చెన్నారెడ్డి చిన్నరైతు. ఆ అరుగుమీద కూర్చుని తాడుపేనుకుంటున్నాడు. అతని వయసు 40. గడ్డం మాసింది. చొక్కా లేదు. నీరుకావిపంచ ధరించాడు. పైన ఉత్తరీయం.

గురవయ్య నిరుపేదరైతు. వయసు ముప్ఫయిఐదు. బనియన్ తొడుక్కున్నాడు. కాళ్ళకు పాతచెప్పులు, పైన పంచ.]

గురవయ్య : (ప్రవేశించుతూ) ఏం చెన్నారెడ్డిబావా! అంతూపంతూ లేకుండా తాళ్లు వేస్తున్నావ్ ?

చెన్నారెడ్డి : మా కర్రికోడె తాళ్లు బతకనివ్వదు గురవయ్యా! నిన్నగాక మొన్న కొత్తతాడు వేశాను. అప్పుడే తెగదొబ్బింది. సరేగాని...ఏమిటి ఇట్టా బయలుదేరావ్ !

గుర : నీకోసమే బావా !

చెన్నా : నా కోసమా ? ఎందుకు ?

గుర : మరేంలేదు. రేపు కాస్తి కాడి పంపిస్తావేమోనని...

చెన్నా : ఇంకా నాలుగు బళ్లు ఎరువు ఉంది. రేపు తోలాలనుకున్నానే

గుర : (అరుగుమీద నార అందుకొని చీల్చి చెన్నారెడ్డికి అందించుతూ) మర్నాడు తోలకూడదూ ?

చెన్నా : ఎప్పుడైనా తోలవచ్చు. కాం నీకు అంత అవసరమైన పని ?

గుర : వంకమడ్డిచేలో విత్తనం వేద్దామని.

చెన్నా : విత్తనమా ? పదునయిందీ ?

గుర : ఆఁ అదే పదును. ధైర్యంచేసి వేస్తే మొలవకపోతుందా అని.

చెన్నా : పదును బాగా అయినాకనే వెయ్యగూడదూ ? అంత తొందరెందుకు ?

గుర : ఇరుగు పొరుగు వాళ్లంతా వేస్తున్నారు.

చెన్నా : ఏం వేస్తున్నారో. వేలంవెర్రికి వెనకా ముందూ లేదు.

గుర : వినోతే బావా ! పదిమందితో చావు పెళ్లితో సమానమంటారుగా.

చెన్నా : ఇట్టాగే; వాడు వేస్తున్నాడని వీడూ, వీడు వేస్తున్నాడని వాడూ తీసుకుపోయి ఆ బంగారంలాంటి విత్తనాలు మట్టిలో కుమ్మరిస్తున్నారు.

గుర : ఆ మాటా నిజమే. ఇంతకీ ఏమంటావ్ ?

చెన్నా : పదును బాగా అయినాకనే పైరు వెయ్యటం మంచిదంటాను.

గురవ : అంతా వేస్తన్నారుగా.

చెన్నా : తోటివాడు తొడ కోసుకుంటే మనం మెడ కోసుకుంటామా!

గుర : ఎందుకు కోసుకుంటాం. కాని గింజ భూమిలోపడితే తరవాత నాలుగు చినుకులు పడకపోతయ్యా అని ఆశ.

చెన్నా : పడితేసరే. పడకపోతేనో! ఆశ గోసిలోకి చిప్ప చేతిలోకి రావలసింగేగా.

గుర : ఆఁ మనదేపాటి బావా? అంతా నాలు గెకరాలు. కాని వాడి దుంపతెగ సావుకారు కొండయ్య ఎకరాలకు ఎకరాలు వేస్తన్నాడు.

చెన్నా : కొండయ్య నిజంగా ఒక కొండ. ఎంతైనా వేస్తాడు. అందుకని నువ్వూ వేస్తావా? పులిని జూచి నక్క వాత పెట్టుకున్నట్టు.

గుర : ఆయనతో మన కేం పోటీ? ఆ మారాజుకి ఒక మూల పండితే ఎంత? పండకపోతే ఎంత?

చెన్నా : అందుకే, నేనూ చెప్పేది...

.గుర : సరేలే బావా! నీ మాట ఎందుకు కాదనాలి. పెద్దవాడివి. కాకపోతే నాలుగురోజులు వెనక.

చెన్నా : ఏం వెనక. ముందు ఇంకా బోలెడంతకాలం ఉంది.

(రామారావు ప్రవేశం. వయసు ఇరవై అయిదు. చదువుకున్నాడు. చామనచాయ. చిన్నక్రాపు. మీసం. ఆఫ్‌షర్టు. భుజాన తుండు.)

గుర : (రామారావు వైపు చూచి) ఊరికి పోయొవన్నారే, రామారావు బాబూ!

రామా : అవును మామా!

గుర : ఎప్పుడు రావటం?

రామా : ఫాల్గుణ.

చెన్నా : ఎక్కడికి పోతే నేం? సరిగ్గా పేపరుటయానికి అందుకున్నాడుగా.

గుర : ఈ బాబు ఊళ్ళో లేక పోతే ఏమీ తోచదు. పెపంచంలో ఏ మూల ఏం జరుగుతా ఉందో చెప్పేదిక్కే ఉండదు.

చెన్నా : ఎనకటికి ఉట్టికెక్క లేనమ్మ స్వర్గాని కెక్కుతా నందంట. పెపంచం దాకా పోయావ్. మనకు సరిగా మన వూళ్ళో సంగతులు తెలియవుగాని.

గుర : నిజమే, సదువుకున్నామా సచ్చామా.

చెన్నా : అవునా, రామారావ్! మళ్ళీ యుద్ధం వచ్చిందంటన్నారు.

రామా : నిజమే.

గుర : ఎక్కడ బాబూ!

రామా : కొరియాలో.

చెన్నా : ఎవ రెవరికి?

రామా : వాళ్ళల్లో వాళ్ళకే.

గుర : అదేంటి!

చెన్నా : పోయేకాలం.

రామా : గడచిన యుద్ధానికి పూర్వం...

గుర : అంటే రష్యా - జర్మనీ యుద్ధానికి ముందా?

రామా : అవును.

చెన్నా : అయితే?

రామా : అప్పుడు ఈ కొరియా, జపాను వాళ్ళ పెత్తనంకింద ఉండేది. ఆ జపాను ఫాసిస్టులు కొరియాప్రజలను పెట్టిన బాధలు ఇన్నీ అన్నీకాదు. ఆ యుద్ధం ముగియటంతోపాటు కొరియా విముక్తికూడా జరిగింది.

గుర : జరిగిందీ!

చెన్నా : అయితే ఇప్పుడు తన్నుకు చావటం దేనికి?

రామా : అప్పుడు దానిని ఉత్తరకొరియా అనీ, దక్షిణకొరియా అనీ రెండు ముక్కలుగా విడగొట్టారు. దక్షిణ కొరియా ప్రభుత్వం కేవలం అమెరికావాళ్ల తొత్తు.

గుర : అయితే బలే ఇముక్తి.

చెన్నా : ఇదివరకు కొరియాను జపాను వాళ్లు పీక్కుతిన్నారూ. ఇప్పుడు అమెరికా నాయాళ్లు తయారయ్యారూ. ఏడ్చినట్టే ఉంది.

గుర : మరి ఆ రెండోదాని సంగతేంటి బాబు!

రామా : అంటే ఉత్తర కొరియా సంగతా? అది అలాంటిది కాదు. అది...

(సుబ్బయ్య ప్రవేశం. వయసు ముప్ఫయి. చినిగిన చొక్కాకు అక్కడక్కడ మాసికలు వేసిఉంటాయి. మాసిన గడ్డం. తలగుడ్డ చుట్టుకొంటూ విచారంగా లోనికి ప్రవేశిస్తాడు.)

రామా : (అతనివైపు తేరిపార జూస్తూ) ఏంటి సుబ్బయ్యా! అట్లా ఉన్నావు.

గుర : (నార అందించటం ఆపివేసి అదుర్దాగా) ఏదో కొంప మునిగినట్టే ఉంది.

చెన్నా : (తాడు పేనటం ఆపి, లేచి ముందుకు వస్తూ) అవతారం చూస్తే అట్టాగే ఉంది. ఏంటి సుబ్బయ్యా!

గుర : అట్టా సూత్తావేం? చెప్పరా బాబూ!

సుబ్బ : ఏం చెప్పమంటావ్. మాకు అరకలు తోలిపెట్టి నువ్వు ఇటు వచ్చావ్. చేలోకిపోయి మేము అరకలు కట్టామో లేదో రంగారావుగారు వచ్చి ఊడదీయించాడు.

గుర : ఊడదీయించటమే!

సుబ్బ: ఊడదీయిస్తే నయమే. ముక్కలు ముక్కలుగా విరగకొట్టించాడు.

రామా : ఎవరు? మా అన్నా?

సుబ్బ : ఆ దొరే.

గుర : ఓరి నీ పాపం పొడుగాను.

చెన్నా : అసలు ఏం జరిగిందో చెప్పు సుబ్బయ్యా! మన రామారావు అట్టాంటి వాడు కాదులే.

సుబ్బ : అందుకనే ఈ బాబుతో......

గుర : చెప్పరా. చల్లకొచ్చి ముంత దాయటం ఎందుకు ఇంకా?

రామా : ఉన్నది ఉన్నట్టు చెప్పు సుబ్బయ్యా! నీ కేమీ భయంలేదు.

సుబ్బ : మీరు కలిగినవాళ్లు, మేం లేనివాళ్లం. 'ఏదో బతుకుదా' మనేగా మీ పొలాలు కవులుకు తీసుకుంది?

చెన్నా : అదెవరు కాదంటారు?

రామా : అవును నిజమే.

సుబ్బ : మీ డబ్బు మీకు ఎప్పటిదప్పుడి ఇస్తున్నాం. అందులో ఏ పెరు ఏసుకుంటే మీ కెందుకు? అంతేగా?

చెన్నా : అంతగాక ఇంకెంత.

సుబ్బ : అంతే అయితే "నా భూమిలో దొరపుగాకైనా ఎయ్యండి; లేకపోతే అరకలు ఊడదీసుకొని అవతలికి పోనన్నా పొండి" అంటాడూ?

గుర : అంటాడు అంటాడు. నిన్నటిదాకా దున్ని, డొక్కి ఇయ్యాల అవతలికి పోవాలి?

చెన్నా : రాజ్యం ముండ ఏల్తాండనుకున్నాడా? ఇదేం విపరీతం రామారావ్?

రామా : వినాశకాలం దాపురించి.

చెన్నా : అట్టాగే ఉంది.

గుర : అదికాదు బావా! జొన్న వేసుకుంటే గొడ్లకు ఇంతమేత, మనుషులకు ఇంతతిండి దొరుకుతుందని మా ఏడుపు.

చెన్నా : అందరి ఏడుపూ అదే. రోజూ ఈ రేడియో మొత్తుకు నేది వినటంలా తిండిగింజలు పండించమని.

రామా : మొత్తుకునేది అది కాదు.

గుర : మరి?

రామా : నాయకులు.

సుబ్బ : (విసుగ్గా) అంతా నాయకులే - వినాయకులు. చివరికి సావుకారు కొండయ్య కూడా నాయకుడేనాయె ఇంత పొడుగు చొక్కా తొడుక్కాని.

రామా : అదెంత పని సుబ్బయ్యా! తలచుకుంటే రేపిపాటికి మనము నాయకులు గావచ్చు.

గుర : అదెట్టా?

చెన్నా : ఏ రోటికాడపదం ఆ రోటి కాడ పాడితే సరి.

సుబ్బ : (నవ్వుతూ) నిజమే. ఆ పొట్టోడు కొండయ్యను చూడరాదూ. తెల్లోడుండగా రావు బహద్దూర్ అనిపించుకున్నాడు. ఇప్పుడు దేశభక్తుడయ్యాడు.

రామా : ఇట్లాంటి రకాన్ని చేరనివ్వబట్టే.........

చెన్నా : చేరితే ఎందుకు ఉండనివ్వాలి; పీకి పారెయ్యక.

రామా : నిజమే; కాని వేసిన విత్తనం చచ్చి చేను అంతా కలుపు వేసిందనుకో.

చెన్నా : వేసిన కలుపు యేరేసి ఉండ మొక్కల్ని బతికించుకోమా ?

గుర : ఏం బతికించుకుంటాం చేనంతా బీడేసిపోయినాక.

సుబ్బ : బీడే స్తే తిరగదున్ని ఇంకో పైరు వేసుకుంటాం. అంతేగాని.........

చెన్నా : పోనియ్యరా. నూరు మాటలైనా బొక్కడు కొర్రలు గావు. ముందు మీ సంగతి తేల్చుకోండి.

గుర : ఏం తేల్చుకుంటాం బావా ! పుగాకు తినేది కాదాయె. లేకపోతే అదే కూలబెడుదుం.

సుబ్బ : ఏంటి కూలబెట్టేది పిడకలా ? పొగనారు యకరం ఇన్నూరు.

చెన్నా : ఇన్నూరు గాదు మున్నూరు. మొదలు దొరికితే !

గుర : ఏంటిబావా ! నువ్వూ అట్టాగే మాట్లాడతావ్. అంత ధర పెట్టికొనే ఓపికే ఉంటే ఈ ఏడుపెందుకు ?

చెన్నా : అదీ నిజమే. ఈ ముక్క ఆయనతోనే అంటే బాగుండేది. ఏమనేవాడో.

సుబ్బ : ఎందుకు అనలా !

రామా : అంటే ఏమన్నాడు ?

సుబ్బ : ఏమన్నాడా ? కొండా రెడ్డి దగ్గర బండ్లకు ఉందంట. కావలిస్తే ఇప్పిస్తాడంట.

గుర : ఆ దేవుడి దగ్గరా ! అయితే రెండు చేతుల్తో బువ్వతిన్నట్టే.

సుబ్బ : అయిదారు ఊళ్ళభూమి ఆకట్టుకున్నాడు. కోటికి పడిగ ఎత్తాడు. ఇంకా ఆశ తీర లేదు.

రామా : వాడి ఆశ తీరడానికి ఇంకా ఎన్నికొంపలు ఆరాలో.

గుర : మొన్న మా చుట్టాలు దొరపుగాకునారు కావాలని వచ్చారు. ఈ పామిదగ్గర దొరుకుతుందంటే పోయి అడిగాను. యకరం మూడువంద లన్నాడు.

చెన్నా : ఓరి నీ నారు పాడుగాను. ఏమన్నా పాలుబోసి పెంచాడా ?

రామా : కాదు బాబాయి ! కూలీల చెమటపోసి—

సుబ్బ : అప్పుడే ఏమయింది. ఇంకా ఉండయి ఆ దొర గొంతెమ్మ కోరికలు.

చెన్నా : ఇంకానా !

గుర : ఊc ! బేరనుఉంటే సరేనంట. లేకపోతే ఆ పండిన పొగాకు అంతా తనకే అమ్మాలంట.

చెన్నా : అయితే ఇంకెందుకు తిరపతి మంగలాడు ?

సుబ్బ : ఓరి నీ పిచ్చిగాల. వాడు గొరిగితే మళ్ళీ మొలుస్తుంది. ఈ కొండయ్య కత్తి పడిందో, ఇక అంతే.

చెన్నా : (రామారావుతో) అయితే తెలియక అడుగుతాను. వీళ్ళు దొర పొగాకు వేస్తే మీ అన్నకు ఒరిగేదేంటి ? జొన్న వేసుకుంటే ఒరగనిదేంటిరా !

రామా : అందులో ఒరిగేదీ లేదు పోయేదీ లేదు.

చెన్నా : అయితే ఈ రంగరామాయ దురద అంతా దేనికంట.

రామా : ఆ కొండారెడ్డి మెప్పుకోసం.

చెన్నా : వాడి మెప్పుకోసం దేవురించాల్సిన గతేం పట్టింది మీకు ? ఉందగా ఇంత, పెద్దలు సంపాయించింది.

రామా : అత డొక పెద్దవ్యాపారి. అందులో ఒక అణా పాలు ఈయనకూ ఇస్తానని ఆశ చూపాడు. అందుకని వాడు దూఃకమన్న గోతిలో దూకుతున్నాడు.

గుర : అదా కత !

సుబ్బ : ఇక ఈ దొర కూడా పెద్దమేడ కడతాడన్నమాట.

చెన్నా : మట్టి కడతాడు. లోగడ ఊళ్ళో రవంత మంచిపేరు ఏడిసింది. ఈ దెబ్బతో అది కాస్తీ గోవిందకొడతంది.

రామా : గురవయ్య మామా ! ఇక మీరు పోయి ఆ చేలో మీ ఇష్టంవచ్చిన పైరు వేసుకోండి. పైన నేనున్నాను.

సుబ్బ : ఏం ఉండావో. ఆ గాడిద కొడుకులు కర్రలు తీసుకొని మీదకు దూకుతున్నారు.

చెన్నా : మీదకే !

రామా : వాళ్ళెవరు ?

సుబ్బ : కొండారెడ్డి మేపుతున్నాడుగా ఒక రౌడీ మూకని.

చెన్నా : వాళ్ళకి మరీ కళ్ళు పసరులు వేసినయి. మొన్న గోపాలపురంమీదకూడ ఇట్టాగే పడ్డారు.

రామా : పడ్డారు. పక్కలు విరగదన్నించుకున్నారు.

సుబ్బ : అవును. ఆ ఊరిజనం అంతా ఏకమై ఎదురుతిరిగి నాలుగు పుచ్చుకున్నారు. ఇక చూడు నాయాళ్ల తిప్పలు !

చెన్నా : దెబ్బకు గాని దెయ్యం వదలదు.

రామా : ఎక్కడైనా అంతే. ఇల్లాంటి వెధవల బతుకు.

సుబ్బ : (గురవయ్యతో) ఎద్దులకు మేపు కూడా వెయ్యలా. గాటికి కట్టేసి ఇటు వచ్చాను.

చెన్నా : తెల్లారితే వాటితోనేఉంది మన బతుకు. పదండి గురవయ్యా !

గుర : సరే.

రామా : పదండి. మీరు మాత్రం ధైర్యంగా నిలబడాలి.

గుర : ఏమో బాబు, నిన్నే నమ్ముకున్నాం.

సుబ్బ : ఎప్పుడైనా ఒకనాడు పచ్చేదేగా.

రామా : మరేం భయంలేదు.

(రైతులు వెళ్లిపోతారు.)

(చెన్నారెడ్డి నార చీల్చుకుంటున్నాడు. రామారావు దీర్ఘంగా ఆలోచిస్తూ పచారు చేస్తున్నాడు.)

చెన్నా : ఆట్టే చూస్తే మీ అన్నకు మతిపోయినట్టుంది.

రామా : కాదు; ఇదంతా దొంగలు దొంగలు కలిసి ఊళ్లు పంచుకొనే ప్లాను.

చెన్నా : అంత మాట అనకు. ఎక్కడ గిల్లుకున్నా మనకే నొప్పి.

రామా : అట్లా అనుకోబట్టే తొండ ముదిరి ఊసరవిల్లి అయింది. ఏదో ఒకటి తేల్చుకోవాలిసిందే.

చెన్నా : కాని నువ్వు మాత్రం తొందరపడకు.

రామా : (తలపంకిస్తూ) సరే.

చెన్నా : కనకయ్యగారున్నాడుగా పెద్దవాడు. ఆయనతో చెప్పిచూడు, ఎందుకైనా మంచిది.

(కనకయ్య ప్రవేశం. లావుగా, ఎర్రగా ఉంటాడు. ఖద్దరుబట్టలు. లాల్చీధరించాడు. చేతిలో వెండిపన్ను వేసిన కర్ర. కాళ్లకు చెప్పులు, బట్టతల వయసు అరవై.)

రామా : (అటుచూచి) అదుగో, కనకయ్యగారు కూడా వస్తున్నారు.

చెన్నా : నిండా నూరేళ్లు రండి కనకయ్యగారూ ! కూర్చోండి.

కన : ఇంకా నలభైయేళ్లు బతకమంటావ్

చెన్నా : మళ్లీమాట్లాడితే మరొక నూరేళ్లు బతకమంటాను.

కన : ఎందుకు బాబూ !

రామా: ఊరు అన్నాక బోలెడన్ని పేచీ లుంటాయి. ఎవరు తీరుస్తారు అవన్నీ?

కన: పేచీలంటే జ్ఞాపకం వచ్చింది. (రామారావు వైపు తిరిగి) ఆ పేద ముండా కొడుకులు దాదాపు పదేళ్లనుంచీ మీ భూములు చేసుకొని బతుకుతున్నారు. తీరా కాలం సొత్తి మీదకు వచ్చినతరవాత భూములు వదలిపెట్టిపొమ్మంటే ఎక్కడికి పోతారురా అబ్బాయి వాళ్లు?

చెన్నా: ఈ సంగతి అప్పుడే మీదాకా వచ్చిందీ?

కన: ఇప్పుడే దారిలో ఎదురుపడి ఆ గురవయ్య లబ్బున మొత్తుకున్నాడు.

రామా: ఇప్పుడు మేం మాట్లాడే విషయంకూడా అదే. మీరైనా చెప్పి చూడండి మా దొరకు.

కన: చెప్పటానికేంగాని మీ అన్న పెంకిమనిషి. ఒక ఎత్తున వింటాడా అని.

చెన్నా: మీరు చెప్పటమూ వినకపోవటమూనా? ఉంగరాలచెయ్యి పడ్డాక......

కన: బాగా చదువుకున్నాడు. ఒక పుట్టలో పెడితే వెయ్యిపుట్టల్లో తేల్తాడు.

రామా: తేల్తే అనుభవిస్తాడు.

చెన్నా: ఇంత ఊళ్లో మీమాట కాదనే వాడు లేడు. అతడొక్కడు కాదని ఏఊరు పోతాడు?

రామా: ఏట్లోకి.

కన: సరే మీమాట ఎందుకు కాదనాలి? నేగా చెప్పిచూస్తాను

చెన్నా: తొందరగా తేల్చండి. ఈ అదునుపోతే ఇంతలో మళ్లీ పైరు పడదు. కవులు రైతులు ఎందునా కాకండా పోతారు.

కన: రంగారావు పది ఊళ్ల పాపరాజు. ఇంటిదగ్గర ఉన్నాడా అని.

రామా: నేను వచ్చేటప్పుడు ఉన్నాడు.

కన: ఉంటే ఇక్కడికి రావలసిందేనే.

(రంగారావు ప్రవేశం. వయసు ముప్ఫయి. చిన్న క్రాపు, సిల్కు షర్టు. కళ్లకు అద్దాలు, కాళ్లకు స్లిప్పర్సు.)

చెన్నా: (అటు చూస్తూ) అడుగో వస్తానే ఉండాడు.

కన: ఎవరు? రంగారావా?

(రంగారావు ప్రవేశించి)

రంగా: అవును నేనే కనకయ్యగారూ! ఏమిటి విశేషం?

కన: మరేం లేదు; ఆ గురవయ్యవాళ్ల వ్యవహారం......

రంగా: ఓహో అదా! వాళ్లకు ఇప్పుడు మనం కనబడేటట్టు లేం.

కన: ఊఁ మిడిసికారు.

రంగా: కాదు లెండి. ఈ మధ్య వాళ్లకు ఒళ్లు నీరుపట్టింది.

రామా: మనం చేసిన ఘనకార్యం బాగానే ఉంది. పైగా వాళ్లకేదో నీరు పట్టిందట.

రంగా: ఘనకార్య మేంటి!

రామా: ఏమిటా! రైతుల అరకలు ఊడదీయించడం.

రంగా: అది నా ఇష్టం.

రామా: ఊఁ నీ ఇష్టం.

రంగా: నోరుముయ్. నా ఇష్టంగాక నీ ఇష్టమా?

రామా: అవును, నా ఇష్టమూ ఉండాలి.

కన: గృహం గుట్టూ గోరంట్టూ అన్నారు. కాస్త నెమ్మదిగా మాట్లాడుకోండి.

చెన్నా: అవును. గుట్టుచెడ్డ సంసారం కోలుకోదు. ఒకరు కోటికి మరొకరు ఏటికి లాగితే ఎట్లా ఏడుస్తుంది.

రంగా: ఈ అలుసు చూచుకొనే ఆ వెధవలు కూడా ఎదురు తిరుగుతున్నారు.

రామా: నీవు దూకమన్న గోతిలో దూకకపోవటం ఎదురు తిరగటం కాదు.

రంగా: కాదో అవునో, నాలుగు రోజులు ఓర్చుకుంటే అది తేలుతుంది.

కన: ఏమిటా తొందర రంగారావు? అయినా ఎల్లకాలం ఒకే తీరుగా జరుగుతుందా?

చెన్నా: ఎట్లా జరుగుతుంది. అత్త కాలం కొన్నాళ్లు, కోడలి కాలం కొన్నాళ్లు.

కన: అందుకే మనమూ కాలాన్ని కనిపెట్టి తిరగాలి అంటాను.

చెన్నా: సరేగాని రైతులు కవులుపైకం సరిగానే చెల్లిస్తున్నారుగా రంగారావు?

రామా: ఆ. పువ్వుల్లో పెట్టి.

చెన్నా: (రంగారావుతో) అయితే అందులో వాళ్లు ఏ పైరు వేసుకుంటే మీ కెందుకు బాబూ!

రంగా: ఇవ్వాళ వెయ్యమన్న పైరూ వెయ్యరు. చూస్తూ ఊరుకుంటే రేపు ఇవ్వాల్సిన కవులూ ఇవ్వరు.

కన: ముందెప్పుడో ఇవ్వరని ఇవ్వాళ నే వాళ్లమీద దాడి చేస్తారా?

చెన్నా: అట్లయితే లోకం మెచ్చదు.

రామా: మెచ్చనీ, మెచ్చకపోనీ. ఆ కొండారెడ్డి మెచ్చుకుంటాడుగా, చాలదూ!

రంగా: నీ బ్రతుక్కు తోడు కొండా రెడ్డిగారికి వంక బెట్టబోతున్నావా?

చెన్నా: ఆయనెక్కడ? పెద్దపులి.

రామా: కనుకనే తన గ్రామాల్లోని మనుషుల్ని పీక్కుతింటున్నాడు.

రంగా: నీలాంటి వెధవలు వాగితే ఆయనకు లెక్కా జమా.

కన: ఆయన గొడవ మీ కెందుకు? మీది మీరు తేల్చుకోక.

రామా: ఆ మహానుభావుడి స్నేహ ఫలితం ఊరకపోతుందా?

రంగా: ఆయన స్నేహం నీలాంటి పశువులు కావాలంటే దొరకదు.

రామా: మంచిస్నేహం. అతనిని నమ్మిన వాడెవడూ బాగుపడలేదు.

రంగా: నీలాగా ఈ చెత్తాకానీ రకాన్ని నమ్మినవాడేనా బాగుపడేది?

చెన్నా: అసలు సంగతి తేలకుండా మీరిద్దరు పోట్లాడుకుంటే లాభం?

రామా: ఇదంతా లాభానికి వచ్చిందా బాబాయి?

రంగా: లాభమో నష్టమో; వాళ్లు మాత్రం నా భూమిలో అడుగు పెట్టడానికి వీల్లేదు.

రామా: ఎందుకని? వాళ్లకు హక్కుంది.

రంగా: హక్కా? అయితే నీవు దున్నిస్తావా?

కన: మాటకు మాట తెగులు, నీటికి నాచు తెగులు. ఎందుకు అట్లా రెట్టించుకుంటారు.

చెన్నా: పదిమందికి బుద్ధి చెప్పాల్సిన వాళ్లు. మీరే ఇట్లా గుద్దులాడితే?

రామా: చెప్పుడు మాటలు విని పుట్టిన బుద్ధికి............

రంగా: (కోపంగా) ఏమిటిరా, నీవు కూసినకూత?

కన: చాలు, అంతట ఆగండి.

రామా: నిర్దయగా రైతుల గొంతులు కోస్తావుంటే చూస్తూ ఊరుకోవడం ఎట్లాగండీ?

రంగా: అయితే వాళ్లతో నీవు భూములు దున్నిస్తావన్నమాట.

రామా: ఎవరూ దున్నించనక్కర్లా వాళ్లే—.........

రంగా: చేలో అడుగు పెట్టనియ్యి తెలుస్తుంది. పక్కలిరగదన్నిస్తాను.

రామా: తన్నించావులే!

రంగా: అడ్డం రా తెలుస్తుంది. నీ బతుకు వాళ్ల బతుకు.

(అంటూ రివ్వున పోతాడు.)

చెన్నా: ఇంత కోపమైతే ఎట్లా ఏడుస్తుంది.

కన: నాకు ముందే తెలుసు చెప్పి లాభం లేదని.

రామా: మీ మాట మీరు దక్కించుకున్నారు.

చెన్నా: చెప్పాల్సిన మాట చెప్పారు. ససేమిరా పీక కోసుకుంటానంటే కోసుకోనియ్యి. మన తెడ్డేం పోయింది.

కన: ఎందుకు పోదు; పాపాయి పీడ పదిమందికి చుట్టుకుంటుంది.

చెన్నా: ఎందుకు చుట్టుకుంటుంది. తాగినవాడే పెడతాడు తాళ్ళపన్ను.

కన: కొంపకు నిప్పు అంటుకున్నాక ఆ ఒక్క దానితోనే పోతుందా?

రామా: మనం పదిమందిమి పూనుకుంటే ఆ కొంపను ఆర్పటం ఒక లెక్క కాదు. అంటించినవాడి ఆట కట్టించవచ్చు కూడా (బయలుదేరుతూ) వస్తాను. కాస్త పని ఉంది. (వెళతాడు)

చెన్నా: ఆ పని జరిగితే ఊరిపీడే విరగడవుతుంది.

కన: నిజమే. కాని "తెంప తాడులేని రకొన్నంతా రెచ్చగొట్టి మావాడు కొంపకు తిప్పలు తెచ్చాడు" అంటాడు అన్న. "మా అన్న షావుకారు కొండయ్య చంక కిందమారి వాడు ఎరమన్నట్టల్లా ఎగురుతున్నా డంటాడు" తమ్ముడు. అంతా గుమ్మడికాయ అంత ముత్యాలే. ఇక మనం కట్టించేది ఎవరి ఆటనంట.

చెన్నా: పేదవాళ్లమీద విరుచుకుపడటం తగదని రామారావు ఉద్దేశం అది తప్పా?

కన: అది తప్పు అని మనిషిఅయి పుట్టినవాడు ఎవ్వడూ అనడు. కాని...

చెన్నా: ఊఁ, కాని?

కన: ఆ పెద్దమనిషి కొండయ్యను, అతడి మనుషుల్ని దుండగులనడం దోపిడీగాళ్లనడం తగదు.

చెన్నా: తగదనుకుంటే కుండ పగలగొట్టినట్టు మొఖంమీద అడగండి. తప్పేముంది?

కన: లేదనుకో. కాని కరవమంటే కప్పకు కోపం, విడవమంటే పాముకు కోపం. ఎందుకొచ్చిన పీడ?

చెన్నా: మీరు చెప్పాలిసిన మాట చెప్పాలి గాని ఎవరికో కోపం వస్తుందని ఊరుకుంటే ఎట్లా?

కన: అట్లయితేనే వ్యవహారం కుదిరేది.

చెన్నా: ఏది, పాము చావకుండా బడితె విరగకుండా మాట్లాడితేనా?

కన: అవును. అసలు మన సిద్ధాంతమే అది.

చెన్నా: బలే! అయితే యవారం కుదిరినట్టే;

కన: తప్పకుండా కుదురుతుంది. మనం సరియైన మార్గంలో నడిస్తే.

చెన్నా: అదే తెలియటల్లా.

కన: మనది మధ్యమార్గం.

చెన్నా: అంటే ఇటు అత్తఇంటికి అటు పుట్టింటికి కాకుండా నన్నమాట.

కన: అవును; అప్పుడే శాంతి కుదిరేది.

చెన్నా: శాంతి కాదు; చెర్లో మన్ను. ఒక పక్క కొంప లారిపోతుంటే!

కన: అది జరగకుండా కాపాడటంలోనే ఉంది. మన గొప్పతనం.

చెన్నా: ముక్కు మూసుకొని జపం చేయటంకూడా గొప్పతనమేనా?

కన: (విసుగ్గా) అదికాదు చెన్నారెడ్డీ! వాళ్ల నిద్దర్ని మెసలకుండా తొక్కిపట్టాలి.

చెన్నా: అదెట్లా?

కన: ఇట్లాగే.

చెన్నా: ఈ గుంట చిక్కులన్నీ నాకు తెలియవు. ముక్కుకు సూటిగా చెప్పు స్వామీ!

కన: (నవ్వి) అయితే విను, ఎటుతిరిగీ ఈ నాలుగైదు ఏళ్లనుంచేగా మన వూరు కాస్త వూరుగాఉంది. అదివరకేముంది! ఎప్పుడూ ఆ తెల్లదేవరపల్లి దొరలతో తన్నులాటేగా.

చెన్నా: అవును.

కన: అట్లాంటి గ్రామాన్ని ఈకాడికి తెచ్చేసరికి తల ప్రాణం తోకకు వచ్చింది. ఇందులో నీకు తెలియంది ఏముంది?

చెన్నా: నాకేం తెలుస్తుంది. అదంతా మీకు తెలియాలి, తప్పితే ఆ...దే...వు...డి...కి తెలియాలి.

కన: మా కష్టం కొస్త ఫలించిందిగదా అనుకున్నాం. ఇంతలో మళ్లీ ఈ తద్దినం వచ్చిపడింది. దీన్ని మొగ్గలోనే తుంచివెయ్యాలి. లేకపోతే కోతిపుండు బ్రహ్మరాక్షసి అవుతుంది.

చెన్నా: అదీ నిజమే. కానీ...

కన: వాళ్లసంగతి నీకు తెలియదు చెన్నారెడ్డీ! రంగారావే అనుకుంటే వాడికంటె ఏడాకులు ఎక్కువ చదివాడు, ఈ రామారావ్. పెత్తనంకోసం తన్నుకచస్తున్నారు.

చెన్నా: అంతే నంటారా?

కన: ముమ్మాటికీ అంతే.

చన్నా: అయితే ఈ సిగపట్లగోత్రం తప్పదంటారు.

కన: ఎందుకు తప్పదూ? నేను చెప్పిన ప్రకారం మీ రంతా నిలబడితే రేపీపాటికి ముక్కుకు తాడుపోసి వాళ్లని దారికి లాక్కు రావచ్చు.

చన్నా: సరేలెండి, అట్లాంటి వీలుంటే అపనే చేద్దాం. కాని వాళ్లు వింటారా అని...

కన: మనం పదిమంది ఏకమై కాదు కూడదంటే వినక చస్తారా?

చన్నా: వింటే సరేవుంది. వినకపోతేనో

కన: వినకపోతేనా.........

(ఆదుర్దాగా గురవయ్య ప్రవేశం)

చన్నా: ఏంటి గురవయ్యా! మళ్ళీ వచ్చావ్?

గుర: రామారావ్ ఏడి.

చన్నా: ఇప్పుడే అటు పోయాడు.

గుర: ఎక్కడికి పోయాడో?

కన: మీ ఇళ్లకే అనుకుంటాను. ఎందుకు గురవయ్యా!అంత ఖంగారు పడుతున్నావ్?

గుర: ఏం చెప్పమంటావ్ బాబూ! మా నోట్లో మన్నుపోశాడు రంగారావు గారు.

చన్నా: ఏం చేశాడు?

గుర: మేము చేసుకునే భూమి షావుకారు కొండయ్యకు కౌలు రాశాడు.

చన్నా: కౌలా! రాయటమా!

కన: ఇదివరకు మీరు రాయించుకో లేదా?

గుర: తెల్లటివన్నీ పాలే అనుకున్నాం. ఆయన తియ్యతియ్యని మాటలు నమ్మాం.

చన్నా: అవును మరి. మనుషుల్ని నమ్మక మాకుల్ని నమ్ముతాడూ!

గుర: నమ్మినందుకు నిలువునా మా గొంతుకోశాడు బావా!

కన: ఇప్పు డనుకుంటే లాభం. ఆ తెలివి ముందే వుండాలి.

చన్నా: పాపం. పేద ముండా కొడుకులు. ఏదో పొరపాటు చేశారు. అయిపోయింది. ఇప్పుడు ఏంచేస్తే మంచిదంటారు?

కన: నన్నడిగితే. ఆ భూమికీ ఆయనకూ ఒక దణ్ణంపెట్టి మరొకటి చూచుకోవటం మంచి దంటాను.

గుర: భూమి వదులుకోమంటన్నారా?

కన: ఏం చేస్తారు వదులుకోక. ఆ కొండయ్యతో పేచీ పెట్టుకుంటారా?

చన్నా: ఆరుగాలం ఎద్దులూ మనుషులూ రెక్కలు ముక్కలుచేసుకొని బోటె

డంత బలం తోలారు ఇప్పుడు వదలమంటే ఎట్టా వదులుతారండీ.

కన : ఆ మాటా నిజమే. కాని లిఖిత పూర్వకమైన ఆధారం ఏదీ లేదు. వదలక ఏం చేస్తారు చస్తారా ?

గుర : (ఉద్రేకంగా) అంత కాడికివస్తే చావనన్నా చస్తాం కాని పొలం వొదులుకుంటామా !

చన్నా : (జాలిగా) పిచ్చోడ. చచ్చి ఎవర్ని సాధిస్తావ్.

గుర : బతికి సావుక చచ్చేదిమాత్రం ఏముంది బావా! ఎప్పుడో ఒకనాడు చావాలిసిందేగా.

కన : ఇంతమాత్రానికే చావాలా ! సరిగ సేద్యము చేసేవాడు ఉండాలిగాని, కౌలుకి చ్చే వాళ్లు కావలసినంతమంది, మన ఊళ్లో.

గుర : రేపు, ఆ దొరలైనా చేసేది ఇంతే-నట్టేట్లో ముంచటమేగా !

కన : సరే, ఏంచేస్తానంటావ్ ఇంతకీ ?

గుర : అది తెలిసి చస్తే ఇట్టా ఎందుకుంటాం.

చెన్నా : ఏదోఒకటి చేయక తప్పదుగా.

గుర : చేసేదేముంది బావా! పదిమందిలో పెడదాం. కనకయ్యలాంటి పెద్దలయినా న్యాయం చెప్పకపోతారా !

కన : అసలు ఇట్టాంటి తగవులంటే నే నాకు గిట్టదు. తల చిట-చిటలాడుతుంది. ఈ పీడమాత్రం నాదగ్గరికి వద్దు.

గుర : మీరే ఆ మాటంటే ఇక చేసేదేముంది. కోర్టుకి పోతాం.

కన : ఏ ఆధారం లేంది కోర్టువారు మాత్రం ఏంజేస్తారు.

చెన్నా : అయితే ఈ రైతులకు తోవ్వ డేదిక్కే లేదన్నమాట.

(రామారావ్ ప్రవేశం)

రామ : ఎందుకు లేరూ ? ఉన్నారు.

చన్నా : ఎవరు?

రామ : ప్రజలు.

గుర : వచ్చావా బాబూ !

రామ : మీరు ఏమయ్యారో తెల్సుకుందామని అటు వెళ్ళాను. జరిగిందంతా విన్నాను.

గుర : విన్నావా? మరి మా గతి?

రామ : భయం లేదు. మీరుమాత్రం, ఈ కొండయ్యగాదు-ఆ ఏడుకొండలవాడు దిగివచ్చినా, చేలో అడుగు పెట్టనివ్వకండి. నా సంతకంలేని ఈ కౌలు ఏట్టా చెల్లుతుందో చూస్తాను.

కన : ఏం చూస్తావ్ ఒక్కడివి.

గుర : అదేంటి బావా! మేమంతా చచ్చామా ?

రామ : (నవ్వుతూ) సరే. పద మామా. సుబ్బయ్యను చేనుదగ్గరకు పంపాను. మిగతా వాళ్లను ఎటూ పోనివ్వకు. అంతా ఇండ్ల దగ్గరే వుండండి—ఎందుకైనా మంచిది.

గుర : అట్టాగే బాబు. (వెళుతూ వుంటాడు.)

చన్నా : గురవయ్యా ! (అతడు వెనుకకు తిరుగుతాడు.) ఉడుకు నెత్తురు. కుర్రాళ్లు తొందరపడతారేమో కని పెట్టివుండు.

(గురవయ్య తలపంకిస్తూ వెళ్లిపోతాడు.)

రామ : విన్నారుగా కనకయ్యగారూ, మావాడు చేసిన ఘనకార్యం.

కన : వినటాని కేంలే. కాస్త నిదానించటం మంచిది.

రామ : నే నేమీ తొందరపడటంలేదే.

కన : అయితే ఎందుకూ ఈ హంగామా. నా మాటవిని ఏదో పరిష్కారం చేసుకోండి.

రామ : మీరు చెయ్యండీ. అందుకు నేను ఎప్పుడూ సిద్ధమే.

చన్నా : నీ మాటగాదు. నీ అన్న వినాలిగా !

రామ : (కనకయ్యతో) మళ్ళీ యింకొకసారి ప్రయత్నించి చూడండి.

కన : ఏమోనబ్బా.

చన్నా : చెపుతా రనుకో. మీవాడు వినాలిగా.

రామ : వినకపోతే కనకయ్యగారు కూడ న్యాయం తరఫున నిలబడతారు.

చన్నా : (కనకయ్యవైపు చూస్తూ) ఏమండీ ?

కన : ఆలోచిస్తాను— ఆలోచిస్తాను. (మెల్లగా వెళ్లిపోతూ రామారావు తదేక ధ్యాన్నంగా అటు చూస్తూ వుంటాడు.)

చన్నా : కనకయ్యగారు ఎటూ వుండ డనుకుంటాను.

రామా : ఎందుకని ?

చన్నా : ఆయన మిమ్మల నిద్దరిని ఒకే గాటకట్టేడు.

రామ : (తలపంకిస్తూ) అట్లాగా...మరి మీ మాట ?

చన్నా : ఆఁ...నాదేముంది బాబు— లెక్కలో వాణ్ణా జమలో వాణ్ణా.

రామ : అదేమిటి బాబాయ్ ! నీకు మాత్రం తెలియని దేముందీ.

చన్నా : తెలుసుననుకో......అయినా ఎందుకీ గొడవ. ఇంటిగుట్టు లంకకు చేటు బాబు.

రామ : అందుకే ఇంతకాలం ఓపిక పట్టింది. ఇంతకీ నీ మాటేమిటి ?

చన్నా : అంతకాడికివస్తే......

(ఇంతలో హడావిడిగా సుబ్బయ్య ప్రవేశం. ముఖంమీద కారిన రక్తపు మరకలుంటాయ్. కళ్లు ఎర్రగా ఉన్నాయ్. బట్టలమీదకూడా రక్తం మరకలు)

రామ : (ఆదుర్దాగా) ఏంటి సుబ్బయ్యా! (అతని ముఖంమీది రక్తాన్ని తుడుస్తాడు)

సుబ్బ : పది అరకలు కట్టుకొని ఆదోంగ నాయాళ్లు వచ్చిపడ్డారు.

రామ : పడి.

సుబ్బ : మన చేలో మద్దిచెట్టు నీడను కూర్చున్నాను. ఆ మూక వచ్చిరాగానే ముందు (నెత్తురు చూపుతూ) ఈ పని చేశారు. పైన, పోయి నీ దిక్కున్న కాడ చెప్పుకోమన్నారు.

చన్నా : (ఆశ్చర్యంగా) ఓరి గాడిద కొడుకులు !

సుబ్బ : (క్రర సలుపుతూ) ఇంకెందుకు బాబూ బతికీ-వాళ్లు చేను దున్నుతున్నారు.

రామ : (ఉగ్రుడై) వాళ్ల చావో మన చావో ఇవాళ తేలాలి.

(రివ్వున బయటికి పోతాడు. అతనితోపాటు సుబ్బయ్యకూడ)

(చెన్నారెడ్డివాళ్లు పోయినవైపు చూస్తూ కొంత తడవు నుంచున్నాడు. తదుపరి అరుగుపైనున్న నారా, తాడుతీసి కట్ట గట్టుకుంటూ బయలు దేరుతాడు.)

(కనకయ్య-రంగారావుల ప్రవేశం.)

రంగా : ఏం బాబాయ్ వెళ్లుతున్నావ్?

చన్నా : ఎద్దులు నీళ్లుతాగలా. ఇప్పుడే వస్తా.

రంగా : తప్పక రావాలి.

(చన్నారెడ్డి సరేనన్నట్టు తలవూపుతూ వెళ్లిపోతాడు)

రంగా : కొండయ్యగారికి మీరంటే ఎంత గౌరవం.

కన : (నవ్వుతూ) అది వారి దయ.

రంగా : స్వయంగా వారే బయలుదేరారు. ఇంతలో ఏదో పని తగిలింది. అందువల్ల ఉత్తరం పంపించారు.

కన : ఈ మాత్రానికి వారు రావాలా ? ఉత్తరం లేకపోతే మాత్రం వారి మాట కాదంటానా ?

రంగా : ఆ సంగతి నాకు తెలుసు ననుకోండి. కా...ని...

కన : లోకం కదూ! కాస్త కనిపెట్టి తిరగకపోతే...

రంగా : అనేక చిక్కులుంటాయ్. ఆ మాత్రం నాకు తెలియదంటారా ?

కన: ఏం లేదుగాని కొంచెం తొందర పడుతున్నామేమో అని.

రంగా: లేదు లెండి. ఇదివరకు ఈ రైతులు తంతే కిక్కురుమనేవాళ్లు కాదు. కాని, ఇప్పుడు...

కన: ఆ కాలం వేరు.

రంగా: ఏ కాలమైతేమాత్రం. ఆ సుబ్బయ్యా చూడండి. గుడ్డిగవ్వ ఖరీదు చెయ్యడు. "తూ" అంటే "తా" రాదు. నన్నెదిరిస్తాడా!

కన: ఏడిశాడు.

రంగా: మీరుకూడ అలా మాట్లాడతారేమిటి! వీళ్లు ఇవ్వాళ నామాటకు ఎదిరించారు - రేపు మిమ్మల్ని ధిక్కరిస్తారు.

కన: అదీ నిజమే.

రంగా: మీలాంటివాళ్లు ఏ నలుగురో తప్ప వూరంతా వాళ్ళ తరఫునే చచ్చారు.

కన: ఏముందీ గోౘరెదాటు.

రంగా: సరే వెళ్తాను - అక్కడేం గంౘరగోళం జరుగుతూవుందో.

కన: కాస్త చెన్నారెడ్డితో కూడా మాట్లాడి......

రంగా: మీ రున్నారుగా. శెలవు. (వెళ్లును).

(కనకయ్య ఇటూ అటూ తిరుగుతూ దీర్ఘంగా ఆలోచిస్తూ పచారుచేస్తూ వుంటాడు. చెన్నారెడ్డి వస్తాడు.)

చన్నా: ఏంటి ఆలోచిస్తున్నారు.

కన: ఆఁ...మరేం లేదు. రంగారావు నీకోసం చూచిచూచి ఇప్పుడే అటు వెళ్లాడు.

చన్నా: నేనూ తొందరగానే వద్దామనుకున్నాను. తీరా ఇంటికెళ్లి చూస్తే జీతగాడు రాలా. ఏమయ్యాడో కనుక్కుందామని అటు వెళ్లాను.

కన: జీతగాళ్లు మాట వినేరోజులు ఎప్పుడో పోయినై...ఇంతకీ ఉండాడా.

చన్నా: వాడేమిటి! వూళ్లో మొలతాడు గట్టిన మొగవాడు లేడు.

కన: లేక ఏమయ్యారూ?

చన్నా: ఏమయ్యా రేంటి?

కన: (ఆలోచించి) ఓహో.

చన్నా: మొత్తంమీద ఎదో గొడవ జరిగేటట్టేవుంది.

కన: అవును. ఈ అన్నదమ్ముల పేరు మీద.

చన్నా: అదేమిటి? కయ్యానికి కాలు దువ్వింది రంగారావుగా.

కన: ఏంటి దువ్వింది?

చన్నా: ఏమిటా? కొండయ్య అంత వొరికిందని, అడ్డగోలుగా అరకలు తోలించకొస్తాడూ!

కన: అతను తొందరపడ్డాడే అనుకో, ఇతను చేసినపనిమాత్రం ఏమంత సంబడంగా వుంది.

చన్నా: వచ్చి మీదకు దూకుతూవుంటే ఏం చేస్తాడు?

కన: ఏంటి చన్నారెడ్డీ! మూతీ గడ్డాం నెరిసింది. నీవూ అట్టాగే మాట్లాడతావేంటి? నలుగురిని పంపి అరకలు ఊడదీయించి అవతలికి తగిలితే పోదూ! ఈ కాస్త దానికి......

చన్నా: ఆ మాత్రానికే అవతలికి పోయేవాళ్లయితే సుబ్బయ్యాని ఆపని చేస్తారా?

కన: ఆ తిక్క ముండాకొడుకు ఏం వాగాడో.

(రామారావు ప్రవేశం)

చన్నా: ఏం జరిగిందిరా బాబు?

రామా: ఆ కుక్కల్ని తరిమి కొట్టాం.

కన: (ఆశ్చర్యంగా) కొట్టడమే!

రామా: అంతేగాదు, మనవాళ్లు తలకొక నాగలి కట్టి ఆ భూమిలో పైరుకూడా వేస్తున్నారు.

చన్నా: బలే పని!

కన: ఇల్లలకగానే పండగ కాదు. వారికి కావలసినంత ధనబలం ఉంది.

రామా: మనకు జనబలం ఉంది.

కన: ఉంటే లాభం? డబ్బులేనివాడు డుబ్బుకు కొరగాడు.

చన్నా: అదేంటండీ! "బలవంతమైన సర్పము, చలిచీమల చేతచిక్కి చావదె సుమతీ" అన్నాడు.

కన: పోవోయి. ఈ పోసోకోలు కబుర్లు నాకేం చెబుతావ్.

రామా: (ఆశ్చర్యంగా) ఏమిటి మీ ఉద్దేశ్యం?

చన్నా: దాసుడి తప్పు దండంతో సరి అంటే బాగుండేదని.

కన: ఇవ్వాళ అనకపోతే రేపు అంటారు.

చన్నా: అదేంటి కనకయ్యగారూ! మీకూ రెండు నాలికలా! నాతో చెప్పిందేంటి? ఇప్పుడనే దేంటి?

కన: (చికాకుగా) ఏంటి నీతో చెప్పింది?

చన్నా: మనం ఎటూ ఉండవద్దని.

కన: ఇప్పుడు మాత్రం.

చన్నా: ఏంటో, ఇదంతా డొంక తిరుగుడుగా ఉందిగాని......

రామా: అవును బాబాయి! మాటలకీ చేతలకీ సంబంధం ఉండాలని ఎక్కడుంది?

(హడావుడిగా ఒక రైతుప్రవేశం.)

రైతు: బాబు! రామారావు బాబు!

(అంతా అటు చూస్తారు.)

మన గురవయ్యాని, సుబ్బయ్యాని పోలీసులు అరెస్టు చేశారు.

చన్నా: ఆఁ!

రామా: ఎందుకు?

(రంగారావు ప్రవేశించుతాడు. రైతు వెళ్లిపోతాడు.)

రంగా: శాంతి భద్రతల రక్షణకు.

రామా: శాంతి భద్రతల రక్షణకు!... ఎన్ని సంచులు తగలేశాడు కొండయ్య?

చన్నా: వాడు తలుచుకుంటే ఎన్నైనా తగలేస్తాడు. లెక్కా జమా.

రామా: లోకం కళ్లు తెరిచింది. డబ్బుతో రాజ్యమేలేరోజులు గతించాయి. వీడి బ్రతుకు బండారం కొద్ది రోజుల్లోనే బయటపడుతుంది.

రంగా: (కోపంగా) ఏంటిరా?

కన: ఉండండిరా అబ్బాయి! ఏంటా తొందర?

రామా: ఏంటండీ మీ మాటలు? ఇవ్వాళ మాదయింది. రేపు మీదవుతుంది.

చెన్నా: ఎల్లుండి నా దవుతుంది.

రంగా: ఇంకేం? నువ్వూ తయారయ్యావ్ ఈ వెధవకి జత?

రామా: తప్పకుండా తయారవుతాడు. ఈయనే కాదు, ఇలాంటి చన్నారెడ్లు వేలకువేలు తయారవుతారు. మీ ఘాతుక కృత్యాల్ని సర్వనాశనంచేసి తీరతారు.

రంగా: ఏడిశారు. చేనుకాడికి రండి. డొక్క పగలతీయకపోతే. (వెళ్తాడు.)

రామా: సరే పద. (పోబోతాడు. రేడియో వినపడుతుంది.) ఆలిండియా రేడియో తెలుగులో వార్తలు.

(రామారావు టక్కున ఆగి చెవి ఒగ్గుతాడు. కనకయ్య చెన్నారెడ్లు కూడా వింటూ ఉంటారు.)

యుద్ధవివరాలు టోకియోవార్త. చైనా, ఉత్తరకొరియన్ సేనలు ప్రాణాలకు తెగించి ముందుకు వస్తున్నయి. మిత్రరాజ్య బలాలు శత్రువుకు విపరీత నష్టం కలిగించి నిర్ణీత ప్రణాళిక ప్రకారం వనక్కు తగ్గుతున్నయి. అమెరికన్ బాంబర్ విమానాలు అగ్నివర్షం కురిపిస్తున్నయి. పట్టణాలు దగ్ధపటల మవుతున్నయి. ఎక్కడ చూచినా ఉత్తరకొరియన్ల శవాల గుట్టలే.

పరిస్థితుల్నిబట్టి వెనుకకు తగ్గినా అంతిమ విజయం మిత్రరాజ్యాల సైన్యాలదే. అవి కొరియాలో శాంతి నెలకొల్పి తీరుతాయి.

రామా: (పెద్దగా నవ్వుతూ) శాంతి! శాంతి!! శ్మశాన శాంతి!!! (వెళ్లిపోతాడు. చెన్నారెడ్డి అతన్ని అనుసరిస్తాడు. కనకయ్య నివ్వరపోయి చూస్తూంటాడు.)

(తెర) ★

★ చిల్లర పాత్రలు ★

కనుబట్టి ప్రతి సినిమా చిత్రంలోనూ ప్రధానపాత్రలు రెండో, మూడో ఉంటూ ఉంటాయి. సకృత్తుగా ఒకటే ప్రధానమైనపాత్ర ఉండటంగాని, నాలుగు ప్రధానపాత్ర లుండటంగాని జరగవచ్చు. మిగిలిన పాత్రలన్నీ చిల్లరపాత్రలు. చిల్లర పాత్రలకింద కూడా జమకట్టటానికి లేని పాత్రలు కొన్ని ఉంటాయి. కథానాయిక వెంటతిరిగే చెలికత్తెలూ, రాజుగారి దగ్గర నిలబడే భటులూ, దర్బారుసీనుల్లోనూ, ఇతర జనసమూహ దృశ్యాలలోనూ వాతావరణం కింద ఉపయోగపడే మనుష్యులూ ఉంటారు. ఇటువంటివాటిని పాత్రలకింద జమవెయ్య నవసరంలేదు. ఈ పాత్రలను ధరించేవారిని ఎక్‌స్ట్రాలంటారు.



వహీదా-మహీదా: విజయవాడ మ్యునిసిపల్ కమీషనర్ జనాబ్ యం. ఎ. రహమాన్ కుమార్తెలు. ఆంధ్రదేశంలో అనేకచోట్ల నాట్యప్రదర్శనాలిచ్చి మన్ననలు పొందారు.

ప్రధాన పాత్రలకు తారలను-ఉభయ జాతులవారిని - ఉపయోగిస్తారు. చిల్లర పాత్రలు ధరించేవారికి తారత్వం అవసరం లేదు. ఈ చిల్లరపాత్రలు ధరించేవారికి తారలకుండే హోదా ఉండదు. వీరికి స్వంతకార్లుండవు. వీరి అనుగులకు ప్రాడ్యూసర్లు మడుగులొత్తరు. చిత్రం యొక్క విజయానికి వీరు ఆట్టే తోడ్పడ రన్న భావం కూడా ఉంటుంది.

అయితే చిల్లరపాత్రధారుల అవసరం చిత్రానికి చాలా ఉంటుంది. నాయికా నాయక పాత్రలు ధరించే గొప్పతారలకన్న చిల్లర పాత్రలు ధరించే వారికి నటనా సామర్థ్యం అంతో ఇంతో హెచ్చుండా లని కూడా చెప్పవచ్చు. కథ రాసుకోవటంలో ఈ పాత్రలను గురించీ, చిత్రం తీసేటప్పుడు ఈ పాత్రలను ధరించే నటులను గురించీ శ్రద్ధతీసుకోకపోతే చిత్రం చాలా దెబ్బతినవచ్చు.

ఈ కారణంచేతనే చిల్లరపాత్రలను ధరించే నటులలో సమర్థులైనవారు కాలక్రమాన తారలకున్న ప్రజాభిమానం చూరగొనటమేగాక, తారలకన్న ఎక్కువకాలం సినిమా-చిత్రాలలో రాణించే అవకాశం ఉంది. ఒక్కొక్క అవకాశంలో వీరు ప్రధానపాత్రలు ధరించే అవకాశం కూడా రావటంకద్దు. మన సినిమారంగంలో డా. గోవిందరాజు సుబ్బారావు, సి. యస్. ఆర్ వంటివారు ఈ తరగతే. 'పల్నాటి యుద్ధం' లోనూ, 'షావుకారు' లోనూ డాక్టరుకు ప్రధానపాత్రలు దొరికాయి. ఒకప్పుడు నాయకపాత్రలే ధరించిన సి. యస్. ఆర్. ఇప్పుడు అప్రధాన పాత్రలు ధరిస్తూ కూడా తనపేరు పెంచుకుంటున్నాడు. 'సౌదామిని' లో లాగ అప్పుడప్పుడూ అతనికి ఇంకా నాయకపాత్రలు లభిస్తూనే ఉన్నాయి.

చిల్లర పాత్రధారులలో హాస్యనటులొక ఒక ప్రత్యేకవర్గం. నిర్వచనానుసారం వారు పెద్దతరగతి తారలలో జమకాక పోయినా ఈ హాస్యనటులకు లభించే ప్రజాదరణ ఒక్కొక్కసారి తారలకుకూడా లభించదు. కేవలం వీరిమీదే ఆధారపడే చిత్ర నిర్మాతలను మనం చూస్తూనే ఉన్నాం. ఇటీవల శివరావు కొంచెం వెనక్క తగ్గినా శివరావు, రేలంగి, రామ్మూర్తి, కనకం మొదలైన హాస్యనటులలో కొందర్ని - వీలయితే అందర్నీనూ - ప్రవేశపెట్టకుండా చిత్రం బయటపెట్టే నిర్మాత సాహసవంతు డనిపించుకో గలడు.

మన చిత్రాలలో జరగవలిసిన అభివృద్ధి గురించి ఆలోచించేటప్పుడు చిల్లర పాత్రధారులను గురించికూడా ఆలోచించటం అవసరం. ప్రస్తుతం సినిమా-చిత్రాల కథలు దాదాపు ఒకే పంపిణీమీద తయారవుతూ



'పేరంటాలు' చిత్రంలో

★ శ్రీమతి కృష్ణవేణి ★

ఉండటమూ, వాటిలో పాత్రలు ధరించే తారలలాగే చిల్లర పాత్రధారులుకూడా ఒకే పరిమిత బృందానికి చెందినవారై ఉండటమూ వల్ల చిత్రాలకు ప్రత్యేకత లేకుండా పోతూఉన్నది.

చిల్లరపాత్రలను రచించటంలో కొత్తదనమైనా ఉండాలి, లేదా కొత్తతారలను తెచ్చినట్టే చిల్లర పాత్రలను ధరించటానికి ఇంకా చాలామంది కొత్తవారినిపట్టి తీసుకురానైనా రావాలి. లేనిపక్షంలో ప్రస్తుత పరిస్థితి మారేయోగం లేదు. పాత్రసృష్టిలో తెలివితేట లున్న పక్షాన వివిధ పాత్రలకు వ్యక్తిత్వం ఇచ్చి ఒక్కొక్క పాత్రను ఒక్కొక్క విధంగా పోషించగల చిల్లర నటులు మన కున్నారు. సామాన్యంగా హాస్యనటులు తమ వ్యక్తిత్వాన్నే వివిధ పాత్రలకు అంటగట్టే అలవాటు కలవారైనప్పటికీ 'గుణసుందరి'లో శివరావు, 'షావుకారు'లో రేలంగీ కూడా ఎంతో కొత్తదనం ప్రదర్శించారు. అటువంటప్పుడు ఇతర నటులు పాత్రనిర్వహణలో కొత్తదనం నిరూపించగల రనుకోటానికి అభ్యంతరం ఉండదు.

ఎంతసేపటికీ కొద్దిపాత్రల నమూనాలతోనే సినిమాచిత్రాలలో ఎక్కువభాగం తయారవుతూ ఉండటం ఒక దౌర్భాగ్యం. ఈ దౌర్భాగ్యం తప్పనిసరి అని తోచే పక్షాన కొత్తనటులద్వారా నయినా ఈపాత నమూనా పాత్రలకే కొత్తదనం తీసుకురావటం ఎంతైనా అవసరం. లేనిపక్షాన రానురాను చిత్రాలు కాంతిహీనం కాక తప్పదు.

తారల విషయంలో ఈ చిక్కు అంతగా బాధించదు. తారలు పూర్తిగా తమ నటనా కౌశలంమీద గాక తమ పర్సనాలిటీపైనా, ప్రజలు తమలో చూసే ఆకర్షణపైనా, అధికంగా ఆధారపడతారు. వారిలో ఈ ఆకర్షణ ఉండి పనిచేసినంత కాలమూ వారు ఎన్ని చిత్రాలలో వరసగా కనిపించినా ప్రజలకు అభ్యంతరం ఉండదు. ఇతరనటుల విషయంలో ఇది ఉండదు. చిల్లర నటులు తమ పాత్రలను బాగా పోషించినప్పుడే ప్రజలను ఆకర్షించగలుగుతారు. అందులో కూడా చూసిన పాత్రను మళ్లీమళ్లీ చూస్తున్నామన్న భావం ప్రేక్షకులకు కలిగినట్లయితే చిల్లరనటుల నటనాసామర్థ్యం వారు ధరించే పాత్రలకు అట్టే సహాయపడజాలదు. (ఇది అంతగా వర్తించనిది ఒక్క హాస్య నటుల విషయంలోనే.)

చిల్లరనటులు కొత్తవారు లేని లోపాన్ని తాత్కాలికంగా తీర్చుకోటానికి మంచి ఉపాయం తారలచేత చిల్లరపాత్రలు ధరింపజేయటం. "సంసారం"లో నాగేశ్వరరావు చిల్లరపాత్ర ధరించి సినిమాప్రేక్షకులను - తన అభిమానులను సైతం - పూర్వం కన్న ఎక్కువగా ఆకర్షించా డనటానికి సందేహంలేదు. ఆ చిత్రంలో నాగేశ్వరరావు హాస్యపాత్ర ధరించాడన్న తృప్తేకాక "బాధ్యత"లేని పాత్ర ధరించాడన్న తృప్తి కూడా ప్రేక్షకుల కున్నది. హాలీవుడ్ వాళ్లే కూడా ఒకప్పుడు ఆల్‌స్టార్ కాస్ట్ అనే వంకపెట్టి చిత్రంలో అన్నిపాత్రలకూ పెద్దపెద్ద తారలను ఉపయోగించసాగారు. అయితే హాలీవుడ్ నిర్మాతలు ఎప్పుడూ కూడా తమ చిల్లర పాత్రలకు మంచి నటులను చూసుకుంటూనే ఉన్నారు. అదీకాక తారత్వం పోగొట్టుకునే సమయానికి నటనా సామర్థ్యం బాగా పెంపొందించుకుని ఇవాళ తారలుగా రాణించేవారు రేపు చిల్లర పాత్రలు ధరించటంలో సమర్థత ప్రకటించవచ్చు.

సినిమాలో చిల్లరపాత్రలు సమర్థతతో నిర్వహించటానికిగాను స్టేజినటులలోనుంచి ఎంతమందినైనా తెచ్చుకోవచ్చు. స్టేజిమీద రాణించే వారిలో చాలామంది సినిమా తారత్వానికి అర్హులు కాకపోయినా ఇతర పాత్రలు ధరించటానికి బాగా పనికి వస్తారు. స్టేజిమీదనుంచి నటులుగా నిరూపించుకుని సినిమారంగంలో తమ అదృష్టాన్ని పరిశీలించుకోవటానికి వచ్చినవారిలో కొందరికి ఏళ్లతరబడి సరి అయిన చిల్లరపాత్రలు దొరకకుండా ఉండటం శోచనీయం. తారలను పోటీలుపడి బుక్‌చేస్తున్నట్టుగానే మన చిత్రనిర్మాతలు చిల్లరపాత్రలకు కూడా కొద్దిమంది నటులనే ఎగబడి బుక్‌చేసి ఆ పాత్రలలోనైనా నూతనత్వం చూపలేక బాధపడుతున్నారుగాని, కొత్తరకం వ్యక్తులకు ఆ పాత్రలను ధరించే అవకాశమూ, ఆ విధంగా తమ చిత్రాలకు కొత్త శోభ చేకూరే అవకాశమూ సంపాదించలేకుండా ఉన్నారు. ఇది చాలా శోచనీయం. చిల్లర పాత్రలు ధరించటానికి అన్నిటికన్న పెద్ద అర్హత నటనా సామర్థ్యమేగాని సినిమా రంగంలో నటుడు పూర్వం గడించిన ఖ్యాతిగాని, నటుడి వ్యక్తిత్వంగాని కానే కావు. ఒక్క హాస్యరస ప్రధానపాత్రల విషయానికి మటుకే ఇది వర్తించ దనుకోవచ్చు.

★

సినిమా వార్తలు

కొత్త సాంఘిక చిత్రం

"పాలేరు"

★

టి. కె. ప్రొడక్షన్సువారు, శోభనాచల వారు కలిసి కొత్తసాంఘిక చిత్రం తీయతల పెట్టారు. షూటింగు ప్రారంభోత్సవం ఈ నెల 5 వ తేదీన శోభనాచల స్టూడియోలో జరిగింది. చిత్రం పేరు "పాలేరు."

హరి జనులయొక్క, ఒక పాలేరు యొక్క కష్టసుఖాలను చిత్రించే ఇతివృత్తం తీసుకున్నారు నిర్మాతలు. రైతుకు అతని కూలీలకు ఉండవలసిన ఆదర్శ సంబంధ బాంధవ్యాలను, ఫాక్టరీ కార్మికులకూ యజమానికీ మధ్య సంబంధాలను కూడా ఈ చిత్రంద్వారా నిరూపిస్తారని తెలుస్తున్నది. పట్నవాసానికీ, పల్లె జీవితానికీగల తారతమ్యాలను చూపిస్తూ గ్రామీణ జీవితమే మంచిదని చూపిస్తారట. యాంత్రిక నాగరికత మానవుని ఎలాకుంగదీస్తున్నదో చిత్రిస్తూ, ప్రస్తుత కాలపు సమస్యలను మానవుని వ్యక్తిత్వంద్వారానే శాంతియుతంగా పరిష్కరించాలని బోధిస్తుందట యీ చిత్రం.

ఈ చిత్రంలో కృష్ణవేణి, లక్ష్మీకాంత, సుమిత్ర, కనకం, డా॥ గోవిందరాజుల సుబ్బారావు, నల్లరామమూర్తి, సీతారాం పి. వి. సుబ్బారావు ముదలగు నటీనటులు పాల్గొంటున్నారు. కథ, డైలాగ్సు, డైరెక్షను మూడింటినీ గోపీచంద్ గారే నిర్వహిస్తారు. సంగీతం పెండ్యాల నాగేశ్వరరావు, ఆర్టు టి. వి. యస్. శర్మ, డాన్సులు వెంపటి, మేకప్ హరిబాబు, కెమేరా అన్నయ్యగార్లు నిర్వహిస్తారట.

షూటింగు ప్రారంభోత్సవం మద్రాసు కార్పొరేషన్ కమీషనరు సి. డి. నరసింహం గారు జరిపారు. ఈ ఉత్సవానికి మీర్జాపురం జమీందారు, మద్రాసు హైకోర్టు న్యాయమూర్తులు, అడ్వకేట్లు, ప్రముఖ సినిమాతారలు, పత్రికా ప్రతినిధులు అనేకులు హాజరయ్యారు.

★

సినిమా:

ఔచిత్యం లోపించిన హాస్యం: తెలుగుహాస్య నటులు

ఈ. ఏ. రావు

మన తెలుగు సినిమారంగంలో హాస్యం, వినోదం, సృష్టించటానికి పాత్రధారులను ఎంచుకోవడానికి బదులు పాత్రధారుల (యాక్టర్ల) ను బట్టి హాస్యాన్ని సృష్టించడం తరుచుగా జరుగుతోంది. ఒక ప్రొడ్యూసరుగాని, డైరక్టరుగాని తాము తీసేచిత్రంలో శివరావు వుండాలనుకుంటే శివరావుకోసం అందులో హాస్యాన్ని ఎలాప్రవేశ పెట్టాలా అని ఆలోచించి చివరకి కథానాయకుడికి చెలికాడుగానో సేవకుడుగానో బలవంతాన్ని పాత్రని సృష్టించి ద్వంద్వార్థం యిచ్చే బూతులునాలుగు పలికించి అపహాస్యాన్ని అందిస్తున్నారు. ఈలోపంయిదివరకు అరవ చిత్రనిర్మాణంలో అధికంగా కనిపించేది. యన్. యస్. కృష్ణన్, టి. ఏ. మధురం, కాళీ. ఎన్. రత్నం, టి. ఆర్. రామచంద్రన్‌లకోసం కథతో సంబంధలేని ఎబ్బెట్టుగా వున్నపాత్రల్ని సృష్టించేవారు. ఆపాఠమే మన తెలుగు చిత్రనిర్మాతలు కొంతమంది నేర్చుకొని వెర్రివెంగళప్పలను తెరమీద చూపిస్తున్నారు. స్వప్నసుందరి, పరమానందయ్య శిష్యులు, మాయారంభ, శ్రీలక్ష్మమ్మకథ మొదలైన చిత్రాల్లో శివరావుపాత్ర అనవసరంగా, అపహాస్యం కోసమే సృష్టించినట్లుగా కనిపిస్తుంది— చూడామణి, స్వర్గసీమ, ముగ్గురుమరాటీలు, గుణసుందరికథ చిత్రాల్లో శివరావు పాత్రలో కొంత అవసరం, ఔచిత్యం కనిపిస్తుంది. ఔచిత్యం లోపించిన హాస్యం విసుగుపుట్టించి అసహ్యం కలుగజేస్తుంది.

ఈ మధ్యవచ్చిన చిత్రాల్లో రేలంగి వెంకట్రామయ్య పాత్రపోషణ, హాస్యం చిత్రానికి జీవంపోసి, రక్తికట్టిస్తోంది. సంసారంసినిమాలో 'సీరియస్‌నెస్' తగ్గించి మనస్సును తేలికపరచి చక్కని హాస్యం రేలంగి అదివ్వగల్గాడు. ఆచిత్రంలో అతని పాత్ర అవసరం. ప్రధానకథతో సంబంధించినది. యన్. టి. రామారావు సంసారం చూసి ఆ తీవ్రత భరించలేనివారు రేలంగి సంసారంచూసి తేలిక చెందుతారు. షావుకారు చిత్రంలో కోమటిబిడ్డగా చాలాచక్కగా నటించాడు రేలంగి. ఆ సన్నివేశంలో సాధారణంగా మనం చూసే కోమటి బిడ్డకూ ఆవేషంలోవున్న రేలంగికీ ఎక్కడా తేడాలేదు. పాత్రసహజంగా, హాస్యం సున్నితంగా వున్నాయి. ఈనాటి హాస్యనటుల్లో రేలంగి వెంకట్రామయ్య ఉత్తమస్థానానికి చెందినవాడు. గుణసుందరి కథ, పాతాళభైరవి, సౌదామిని చిత్రాల్లో రేలంగిప్రతిభ విడివిడిగా వ్రాస్తే పోతెడు గ్రంథమవుతుంది.

పల్లెటూరిపిల్ల చిత్రంలో ప్రథమంగా ప్రేక్షకులకు పరిచయమైన నల్ల రామమూర్తి అతి త్వరలోనే హాస్యనటుడుగా మంచిపేరు సంపాదించుకున్నాడు. ఇతని హాస్యపోషణలోగూడా ఔచిత్యం కనిపిస్తుంది. వల్లరామమూర్తి కంఠంలో చక్కని 'మోడ్యులేషన్' వుంది. అవసరాన్ని బట్టి గొంతుకశృతి మార్చగలడు. పరమానందయ్య శిష్యుల్లోవున్న హాస్యనటులందరిలోనూ చక్కని హాస్యాన్నందించి చిత్రాన్ని మాత్రమైన రంజకంగా కనపర్చగలిగినవారు రేలంగి, వల్లరామమూర్తి మాత్రమే.

సి.యస్.ఆర్. మాయలోకం చిత్రంతో హాస్యనటుడుగా తయారయి, గృహప్రవేశం రత్నమాల, జీవితం చిత్రాల్లో హాస్యపోషణ చేశాడు. సి. యస్. ఆర్. మంచినటుడు. ఏపాత్రనైనా బాగా అవగాహన చేసుకుని బాగా నటించగలడు. కాని తుకారాం, తల్లిప్రేమ, సుమతి, చిత్రాల్ని చూసినవాళ్ళకు సి. యస్. ఆర్ హాస్యనటుడుగా అక్కడక్కడ నచ్చినా, మొత్తంమీద విసుగుపుట్టిస్తాడు. విమర్శకులకు అతని హాస్యంసహజంగా కాక తెచ్చిపెట్టుకున్న దానిలాగ అగుపిస్తుంది.

ఈ మధ్య చిత్రాల్లో కనిపించని లంకసత్యం ఒకప్పుడు గొప్పహాస్యనటుడు. బారిస్టర్ పార్వతీశం, బాలనాగమ్మలో చాకలిపాత్ర చాలాసహజంగా నటించాడు. కొన్ని అరవ చిత్రాలకు డైరక్టరయి యిప్పుడు తెలుగు తెరమీద అతన్ని మనం చూడలేక పోతున్నాం. అయినా తెలుగు నిర్మాతలు ప్రయత్నిస్తే లంకసత్యం మళ్ళీ తెరమీదకు వస్తాడు. అతనులేని లోటు యీనాటిచిత్రాల్లో ఎంతగానైనా కనిపిస్తోంది.

నాటకరంగంమీద గొప్పపేరు తెచ్చుకున్న కుంపట్ల సుబ్బారావు పౌరాణిక చిత్రాల్లో పనికివచ్చాడు గాని సాంఘిక చిత్రాల్లో అతనికి స్థానంయివ్వలేదు. జానపద చిత్రమైన పల్లెటూరి పిల్లలోమాత్రం అతను రైతువేషంవేసి సహజంగా నటించాడు. అతనికి ఉచ్చారణకూడా సహజంగా, రైతులఉచ్చారణ లాగేవుంది. తగిన పాత్రయిస్తే సాంఘికాల్లో గూడా సుబ్బారావు రాణించేవాడేగాని యిప్పుడిక వృద్ధాప్యం వచ్చింది.

హాస్యనటుల్లో మరచిపోగూడని వారు సీతారామ్, జోగారావు, మధు. సీతారామ్ జోగారావులకు అవకాశాలుతక్కువ. జోగారావు షావుకారు చిత్రంలో నటించినంతమటుకు సహజంగానే వుంది గాని, హోటలు సీనులో ఔచిత్యం బాగా కొరవడింది. అయితే నిర్మాతలుకోరి పెట్టుకున్న ఆసీనులో జోగారావు చక్కగా అమరినాడు.

ఈ పెద్ద హాస్యనటుల నందరినీ తలదన్నినవాడా అనిపించాడు. యీ మధ్యవచ్చిన నిర్దోషి చిత్రంలో నటించిన మధు, అతి సహజంగా హాస్యాన్ని ఎంతో నేర్పుగా అందివ్వగల్గాడీ కుర్రనటుడు. నిపుణులైన దర్శకుల చేతిక్రింద యీ కుర్రవాడికి మంచి భవిష్యత్తువుంది.

ఆడవాళ్ళలో హాస్యానికి పనికివచ్చే తారలొక్కరూ మన తెలుగు చిత్రప్రపంచంలో దొరకరు. కనకం, సురభి బాలసరస్వతి వారి ప్రక్కను నటించే పురుష హాస్యనటులవల్ల రాణించవలసిందే గాని స్వతహాగా హాస్యాన్ని సృష్టించలేరు. పాటకులు జనాన్నివాళ్ళు నవ్వించగలిగితే వాళ్లువల్లించే ద్వంద్వార్థం యిచ్చేమాటలవల్లనేగాని నటనవల్ల, పాత్రపోషణవల్లనూ గాదు.

మన సినిమాలకు సంభాషణలు వ్రాసేవాళ్లు హాస్యనటులకు ఊతపదాలు నేర్పి చిలకపలుకుల్లాగ పలికిస్తున్నారుగాని దానివల్ల హాస్యం ఉద్భవించడంలేదు. అదృష్టదీపుడు చిత్రంలో "దచ్చిందిరా గొర్రె," సౌదామినిలో "నా సామిరంగ," సంసారంలో "తస్సాదియ్యా" మొదలైనవి ఊతపదాల్లాగ ఉపయోగించే వాడినోటినుంచి అకస్మాత్తుగా వచ్చినట్లుగాకుండా, బలవంతాన్ని, జ్ఞాపకం చేసుకుని ఉచ్చరించి నట్లుగా వుంటున్నాయి. వీటివల్ల హాస్యం పుట్టటానికి బదులు ఔచిత్యం లోపింపజేసి అపహాస్యం పుట్టిస్తోంది. కాబట్టి హాస్యాన్ని సృష్టించదలచుకొన్నవారు సంభాషణల్లో ఎక్కువ జాగ్రత్త తీసుకోవాలి. ★

"జీవితసారం"

(16 వ-పేజీ తరువాయి)

మిసలాడుతూ, యౌవనపు తొలిపొంగులో ఉన్నప్పుడు, తను, తన సంసారజీవితం గురించి ఎన్ని కలలు కనేది. గృహమే స్వర్గమనీ, సంసారమే జీవితసారమనీ, అనుకూలుడైన భర్తతోడి జీవితమే జన్మసాఫల్యమనీ, భావించింది. ప్రేమను గురించీ, పెళ్ళిని గురించీ, సంసారసుఖాన్ని గురించీ. ఎన్నో నవలలు చదివింది. తను చదివిన ప్రతి పుస్తకం, సంసార సౌఖ్యమే. జీవితసారమనీ, ఆదర్శదాంపత్యమే, జన్మసాఫల్యమనీ, బోధించింది. భవిష్యత్తులోని భర్తతోడి, తన సంసారసుఖాన్ని ఊహించుకుని ఆమె పగటికలలు కంది. అనుకున్నట్లుగానే అన్నివిధాలా అనుకూలుడైన భర్త లభించాడు. హృదయంలో ఉప్పొంగే కోరికలతో, నవనవోత్సాహంతో, యౌవనపు తొలిపొంగులోని, తీయని తలపులతో, భర్తవెంట కాపురానికి వెళ్లింది. ఆనాడే, తను, చిన్నప్పట్నుంచీ, కలిసిమెలసిన స్నేహితురాళ్లనీ, ఆడిపాడిన స్థలాల్నీ, తల్లిదండ్రుల్నీ, జన్మభూమినీ, సర్వస్వాన్నీ విడిచిపెట్టింది. అనంతరం తనకు భర్తే సర్వస్వం అయాడు. తనొక క్రొత్తజీవితం ప్రారంభించింది. అంతకుముందు తన కెన్నో ఆశయాలూ, ఆదర్శాలూ, భావాలూ ఉండేవి. చదువుకొనేటప్పుడు జీవితం గురించీ, సంసారంలో, స్త్రీయొక్క గురుతరబాధ్యత గురించీ, జీవించడం యెందుకు? అనే సమస్యమీదా స్నేహితురాళ్లతో చర్చించేది. వాదించేది కూడా. అన్నివిధాలా అనుకూలుడైన భర్తతోడి సంసారసౌఖ్యమే జీవితసారమనీ, ఆదర్శదాంపత్యమే, గృహిణి జీవితాదర్శమనీ, స్త్రీగా జన్మించడం, మాతృత్వాన్ని సార్థకం చేసుకొనడానికేననీ, తన అభిప్రాయం. తన ఆదర్శాలన్నిటినీ, స్నేహితురాళ్లందరికీ, చెప్పి, తృప్తిపడేది. సంసారంలో ఎంతో అమరసుఖం వుంటుందనీ, ఆదర్శగృహిణిగా తన జీవితం ఎంతో కాంతివంతంగా ఉంటుందనీ మురిసింది. ఆ ఆదర్శాలతోనే సంసారంలో అడుగుపెట్టింది. పెళ్ళయి పదేళ్ళయింది. పదేళ్ళ తన సంసారజీవితంయొక్క ఫలితంగా, నలుగురుపిల్లలు. మొదట్లో రెండుమూడు సంవత్సరాలు, భర్తతో తన జీవితం కొత్తచెప్పుకోదగ్గదిగా వుంది. అది కూడా ఎలా గడిచిపోయిందో ఆ రోజుల్లో తనెంతగా సుఖించిందో, తన కిప్పుడేమీ జ్ఞాపకంలేదు. రామూ పుట్టిన తరువాత సంసారంలో తనయొక్క పాత్ర ఏమిటో అర్థమైంది. తరువాత సంవత్సరానికీ, కమల పుట్టింది—కమల పుట్టిన తరువాత, మాతృత్వం అంటే ఏమిటో తనకు పూర్తిగా అర్థమైంది. కమల తరువాత, రాధా, రాధ తరువాత, రఘూ పుట్టి నలుగురు పిల్లలతల్లి అయింది. సంసారం అంటే యేమిటో తనకు పూర్తిగా ఇప్పుడే అర్థమైంది - పదేళ్ళయి తను కాపురానికి వచ్చింది. తను ఊహించిన, ఆ జీవితసారం అంటే ఏమిటో ప్రపంచంలో, మానవుల జీవితలక్ష్యం ఏమిటో, అందరూ ఎందుకోసమని పెళ్లిళ్లు చేసుకుని ఎందుకోసమని సంసారాలు చేస్తూ జీవిస్తున్నారో తనకి అర్థమయిందిగాదు. నిజంగా సంసారంలో ముఖ్యంగా, స్త్రీకి నిజమైన ఆనందం శాంతీ, లభిస్తాయా? జీవితంయొక్క లక్ష్యమేమిటి? ఒకొక్కప్పుడు తను ఎందుకోసం జీవిస్తున్నాను? అని తనే ప్రశ్నించుకుంటూ ఉంటుంది. ఆలోచించగా, ఆలోచించగా తనకి ఈ సమాధానాలు మాత్రమే దొరుకుతాయి. వేళకి అన్నంవండి భర్తకు పెట్టడం. ఇంటి పనులన్నీ చక్కబెట్టుకోవడం! పిల్లల్ని సముదాయించడం ఉగ్గుపట్టవలసిన పసిపిల్లకు ఉగ్గూ, అన్నంపెట్టవలసిన పిల్లలకు అన్నాలూ పెట్టి అన్నివిధాలా పిల్లల సంరక్షణ చేయడం, రాత్రి మళ్ళీ వంటా భోజనాలూ అనంతరం శయ్యాగృహంలో 'శయనేషురంభా' అన్న సూక్తిని సార్థకం చెయ్యడం! వీటికోసమే, తను జీవిస్తోంది. జీవిత సారం అంటే ఇదేనా? పదేళ్ళ సంసారజీవితంలో తను చెప్పుకోదగ్గ సుఖం ఏం అనుభవించింది? తన ఆశయాలూ, ఆదర్శాలూ

అన్నీ యేమైనాయి? త నెందుకోసం బ్రతుకుతోంది? తనకే అర్థంకాదు. ఆలోచిస్తూనే జానకి, అలా నిద్రపోయింది....

కలత నిద్దట్లో వీధితలుపు కొట్టినచప్పుడు విని జానకి లేచింది. గడియారంవంక చూసింది, చిన్నముల్లు నాలుగుమీద ఉంది. వీధిలో రిక్షాబళ్ళ మువ్వల చప్పుడు వినిపిస్తోంది. ప్రక్కనేవున్న హోటల్‌లో ప్లేట్లు చప్పుడవుతున్నాయి. వాకిళ్లు తుడిచే చీపుళ్ల చప్పుడు కూడా వినిపిస్తోంది. జానకి గట్టిగా ఆవులించి, బద్ధకంగా ఒకసారి ఒళ్లు విరుచుకుని, లేచివచ్చి, వీధి తలుపు తీసింది. మూర్తి, లోపలికి వస్తూనే ఇవ్వాళ బండి, మూడుగంటల లేటు. వెధవ ట్రెయిన్. ఎంతకీ వచ్చిందికాదు. అన్నాడు. భర్త చేతిలోని సంచీ అందుకుని, నేనూ అదే అనుకున్నాను. ఒంటిగంటదాకా మేలుకొనే వున్నాను. ఎప్పుడొచ్చి మీరు తలుపు తడతారో అని, అంది - బండివాడు పెట్టె, బెడ్డింగూ, లోపల పెట్టి వెళ్లిపోయాడు.

"చాచిగా జీలా తీసుకురా! నిద్రలోతున్నాడా? అన్నాడు మూర్తి కోటు జేబులోంచి బిస్కట్లపొట్లాం తీస్తూ. నిద్రపోయాడు. ఇప్పుడు లేపను - మళ్లీ నా పనులుకి అడ్డం వస్తాడు. మీరు కోటు విప్పండి. ముందు స్నానం చేద్దురుగాని అంటూ లోపలికి వెళ్ళింది జానకి...మూర్తి సిగరెట్ కాల్చుకుంటూ, వాలుకుర్చీలో పండుకున్నాడు....సిగరెట్ మీద సిగరెట్ చొప్పున నాలుగు సిగరెట్లు కాల్చేసరికి - గడియారం అయిదుకొట్టింది...నీళ్లుకాగేయి రండీ! అన్న జానకి కేకవిని మూర్తి లేచాడు - ఒళ్లంతా నూనిరాసి, బిందెడు వేడినీళ్లూ స్నానం చేయించింది భర్తకి జానకి. వీపురుద్ది, ఇంక నాలుగు చెంబులు పోసుకుని తుడిచేసుకోండి. కాఫీనీళ్లు పడేయ్యాలి. అంటూ వెళ్లిపోయింది వంటింట్లోకి.

మూర్తి తల తుడుచుకుంటూ హాల్లోకొచ్చాడు. తల దువ్వుకొని, బట్టలు వేసుకునే సరికి తెల్లారయింది. ఇంతట్లోనే పిల్లలంతా లేచారు. నాన్నా, నాన్నా అంటూ ఎగబడ్డారు. పెట్టితీసి, పెద్దబ్బాయికి, ఇవిగోరా, ఇవి నీకు. అంటూ, ఒక చొక్కా, ఒక నిక్కరూ, ఒక జోళ్లజతా ఇచ్చాడు.

అమ్మోయ్! నాన్న నాకు చొక్కా, పంట్లాం తెచ్చారే! అంటూ పరుగెత్తాడు పెద్దాడు రామూ - ఊ - ఊ - నాన్నా నాకో, అంటూ కమల మారాం చేసింది. ఇవిగోనమ్మా! ఇవి నీకు, అంటూ, ఒక సిల్కు పరికిణీ, గౌనూ, ఒక బొమ్మా తీసిచ్చాడు మూర్తి కమలకి.

అమ్మా! నాకోయ్! బొమ్మ. నాన్న బొమ్మ తెచ్చారోయ్. గౌను కుట్టించారోయ్! అంటూ, వంటింట్లోకి పరుగెత్తింది కమల. చిన్నపిల్లలు, రాధా, రఘూ, ఇద్దరికీ చెరో బిస్కట్ పొట్లాం యిచ్చి ఒళ్ళో రాధనీ, భుజాలమీద రఘూనీ, కూర్చోపెట్టుకున్నాడు మూర్తి...ఇంతలోనే కాఫీ, పట్టుకుని జానకివచ్చింది, వస్తూనే ఏమండోయ్! ఈసారి క్యాంపు ఏదో క్రొత్తగా వుందే! ఏమయినా, కాస్త కలిసొచ్చిందా? నిక్కర్లూ, షర్టులూ, గౌన్లూ, బట్టల దుకాణం, పట్టుకొచ్చారు? అంది. చిరునవ్వుతో!

మరి ఇదంతా ఎవరికోసమే? ఈ ఉద్యోగం, ఈ తాపత్రయం, ఈ క్యాంపూ, ఇవన్నీ యెందుకు? అన్నాడు మూర్తి.

కాఫీ త్రాగడం పూర్తయింది - మూర్తి పెట్టితీసి ఇదిగో ఇది నీకోసం, వలభైరూపాయలు ఈ చీర, అంటూ, ఒక కాగితం పొట్లం, ఆమె చేతిలో పెట్టాడు- జానకి పొట్లం విప్పి, అన్నా! ఇంత ఖరీదు పెట్టి కొనకపోతే నేమండీ! అంది.

నీ ఆనందంకోసమే ఖరీదానా! వెధవ రూపాయలు! రూపాయలు పెట్లోవుంటే కడుపు నిండుతుందిటే? అన్నాడు.

మరి నేను వంట ప్రయత్నం చెయ్యాలి. అప్పుడే ఏడయింది. మీరు వీధిలోకి వెళ్తే పెందరాళే రండి పదయేసరికల్లా. ఒరే! రామూ, నువ్వూ కమలా, పుస్తకాలు పట్టుకుని, బళ్ళోకెళ్లండి...మీరిద్దరూ, హాల్లో ఆడుకోండమ్మా! ఏం? అంటూ, జానకి వంటింట్లోకి నడిచింది......

మధ్యాహ్నం పన్నెండయింది... మూర్తిభోంచేసి హాయిగా పడుకున్నాడు. పెద్దకుర్రాడూ, కుర్రదీ, కూడా, పడుకున్నారు. చిన్నపిల్లలిద్దర్నీ, ప్రక్కన కూర్చోబెట్టుకుని జానకి, భోజనానికి కూర్చుంది రాధ, వీపుమీద గుర్రం ఎక్కి కూర్చుంది. రఘు ప్రక్కనే కూర్చుని మజ్జిగా అన్నం తల్లి విస్తట్లో కలియబడి తినసాగాడు......

మధ్యాహ్నం మూడయేసరికి, జానకికి వంటింటిపని తెమిలింది. చిన్నపిల్లలిద్దరూ నిద్రపోయారు - భర్త పడుకుని లేచేసరికి కాస్త ఏదైనా ఫలహారం చెయ్యాలని, పొయ్యి అంటించింది మళ్లీ జానకి - పకోడీలు - కాఫీ...భర్త ఫలహారం సేవించి, వీధిలోకి వెళ్లేసరికి అయిదయింది...

అదే పొయ్యిమీద మళ్లీ ఎసురు - దొండకాయ ముక్కలు వేయించి, చారు పెట్టి, క్లుప్తంగా వంట పూర్తిచేసింది. భర్త అన్నం తిని పడకగదిలోకి వెళ్లేసరికి, రాత్రి తొమ్మిది గంటలయింది. తను నాలుగు మెతుకులు నోట్లో వేసుకుని, వంటిల్లు సర్ది, పిల్లల్ని పడుకోబెట్టి, పడకగదిలోకి వెళ్లేసరికి, సరిగ్గా పన్నెండయింది. భర్త గాఢనిద్రలో మునిగిపోయాడు. తమలపాకులుకి సున్నం రాసి, చక్కలు చిలగ్గొట్టి, మెల్లిగా భర్తను లేపింది...అబ్బ! నిద్దర పట్టేసిందే? ఇంకా తెమల్లేదా? వెధవ వంటిల్లు చక్కబెట్టు? అన్నాడు మూర్తి. ఇద్దరూ తాంబూలాలు వేసుకున్నారు. అనంతరం భర్త కౌగిట్లో "శయనేషు రంభా" అన్న సూక్తి సార్థకం చేసుకుంది...అలసటవల్ల అలాగే భర్త కౌగిట్లో వాలిపోయింది.

గోడనున్న గడియారం మూడుగంటలు కొట్టింది. అప్రయత్నంగా మూర్తికి తెలివి వచ్చి లేచాడు. ప్రక్కలో జానికి లేదు... నాలుగువైపులా చూశాడు. జానకికిటికీదగ్గర వాలుకుర్చీలో పడుకొని, చీకట్లోకి చూస్తోంది. మూర్తిగబగబా లేచివెళ్లాడు. ఆశ్చర్యంగా, అదేమిటిజానికీ! అలాకూర్చున్నావు. నిద్దరపట్టలేదా? అన్నాడు. జానకి చిరునవ్వుతో, ఏంనిద్ర? ఏంవిశ్రాంతి? స్తబ్ధప్రకృతిలో, ఇలా కాస్సేపు కూర్చుని శూన్యంలోకి చూస్తూంటే, ఆత్మశాంతిగా వుంది. నిద్దరపట్టలేదు - ఇలా కూర్చున్నాను. అంది... చాల్లేపిచ్చిదానా! రా! పడుకో! మూడుగంట లయింది, మళ్లీ తెల్లవారితే, ఉన్నదేగా, ఈ ఈదులాట? రాత్రియినా పూర్తిగా నువ్వువిశ్రాంతి తీసుకోపోతే, ఆరోగ్యం చెడిపోదూ? అన్నాడు.

జానకి, అసంతృప్తిగా చిన్న చిరునవ్వు నవ్వి ఏం విశ్రాంతండీ? విశ్రాంతి లేదు, ఆరోగ్యం లేదు. ఒకే యాతన! జీవితంలో గృహిణిగా భారతస్త్రీకి మిగిలే జీవితసారం ఇంతే ననుకుంటాను. ఈ సెలవుల్లో నెల్లాళ్లూ హాయిగా ఈ సంసారజీవితపు కీచులాటలకి, అతీతంగా, వుండి హాయిగా ప్రశాంతంగా మా పల్లెటూళ్లో గడుపుదాం వస్తారా? అంది.

అలాగేలే! జానకీ తప్పకుండా వెళ్దాం అన్నాడు మూర్తి...భర్త ఒళ్ళో తలపెట్టుకొని అలాగే నిద్దరోయింది అమాయికంగా జానకి, జీవితసారం! నిజం! ఇంతవరకూ యథార్థం గ్రహించలేకపోయాను అనుకున్నాడు మూర్తి మనస్సులో మూగగా....

★

కథానిక:

పరారీ

శ్రీ వి. వరదాచారి

ఆయన చాల పేర్ప్రతిష్ఠలుగల సన్యాసి. సన్యాసికి పేరుప్రతిష్ఠ లనగానే కథ అడ్డంగాదిరిగి విషమాలంకారఘట్టంలో బడింది వ్యవహారం అంతా. ప్రపంచసంబంధాన్ని తెగదెంపులు చేసుకుపోయిన మహనీయునితో ప్రపంచం ముడివేసుకుంటే మాత్రంవుపయోగం ?

'కాషాయాంబరమాత్రేణ యతిః పూజ్యో న సంశయః' ఈ వాక్యాన్ని బట్టి సన్యాసినా కంటబడితేనమస్కరించే మాట నిజం. కాని వెదుక్కుంటూ నే వెళ్లనలాటి వారికొరకు. నాకసలు సన్యాసలంటే నమ్మకంతక్కువ. అందుకు కారణాలు లేకపోలేదు. ఊరూ నాడూ ఏకమయిందీయన్ని గురించి ఒకగొప్పవాడున్నాడంటె యింక ఎంత వింతవిశేషాలూ ఆవ్యక్తికంట గట్టడాని కాలోచించదు లోకం. బట్టతలకు మోకాలికి ముడిబెట్టదగ్గ సంఘటనలైనా "దుష్కరం కిం మహాత్మనాం" లాంటి అర్థాంతరన్యాసల సమర్థనతో సరిపుచ్చుతుంది.

కొందరాయనసలన్నంతినడన్నారు. మరికొందరు నీళ్లే ముట్టడన్నారు. మరికొందరు వాయుభక్షకు డన్నారు, కొంద రాయనకు నిద్ర లేదన్నారు. కొందరు రాత్రంతా సమాధిలో వుంటారన్నారు. కొందరాయన రాత్రులు ఎచటికో వెడతారన్నారు. కాఫీ విధారని కొందరంటే రాత్రిళ్లదీ వుండ దని మరికొందరన్నారు. ఇలా ఆయన ఆహార విహారాల్లో బయల్వెడలిన పుకార్లతో తల దిమ్మెత్తింది నాకు.

మొన్న మంత్రిగారు వచ్చి చూచిపోయినారని ఒకరంటే, కలెక్టరుగారు వారికి దేవాయతనం కట్టించే ఏర్పాట్లు చేసామన్నారని మరొకరు. ప్రాణాచారాలతో గొడ్రాలు బిడ్డనుకన్నదట. మొక్కులతో విడివడ్డ సంసారాలెన్నో ముడిబడ్డాయట. స్వాములవారి పేరుచెబితే దయ్యాలు తల్లడిల్లుతాయట. భూతప్రేతపిశాచాలకు గుండె దిగులట. కుచేలులు కుబేరులయారంటున్నారు. ఇలావ్యాపించిన వింతవార్తలతో తెలుగునా డుబ్బితలూగింది.

మాదో కుగ్రామం. అయినా మాగ్రామంలో విజ్ఞానసాగరంలాంటి ఒక విదుషీమణి వున్నది. గంగాభాగీరథీసమానురాలు. అదృష్టవతియైన ఈమె కల్యాణంముందా తిరుకల్యాణంముందా అన్నట్లు భర్తగతించాడు. భర్తచావుతో ముండైనా స్వతంత్రమబ్బింది. భర్తతో సంసారబంధం తెగినా సంసారబంధాన్ని లోకానుగ్రహంకొరకు స్వీకరించింది. ఆమె 'వార్ధక్యహేతోర్వయసానవేన' అన్న ధర్మశాస్త్రాను సారంగడించినధనంలో కొంత పాపపరిహారంగా తీర్థయాత్రలు మొదలగు వాటికి ఖర్చుబెడుతున్నది. ఈ సన్యాసిని ఈమె సేవించడమే గాక ఇంటింటికి వెళ్లి చెప్పిరావడం మొదలు బెట్టింది ఈ యనమహత్తును. ఈమె చెప్పే వార్తాలహరితో మావూరు వారిహృదయాల్లో గంగవెర్రులెత్తాయి. ఆ బాలగోపాలం వెళ్లి చూచివచ్చారు స్వామిని. వారి అనుభవాలూ చిత్రవిచిత్రాలుగానే కన్పించాయి. నాకు కాస్త తీరికచేసుకు నేనూ బయలుదేరా చూచిరావడానికి. ఏపుట్టలో ఏపామున్నదో ఎవరుచెప్పగలరు!

మావూరి జియ్యరమ్మవారి రికమండేషన్‌తో గర్భగుడివరకూ వెళ్లాను నేను. సాములార్ని సేవించాను. సేవాపరాయణులైన ముప్పదేళ్ల ముదితనొకతు కచట చూచాను. ఇతరులు చెప్పినట్లు గాక అతను పండ్లు తినడం, పాలు తాగడం నేమాచాను. కాషాయాంబరాలనండి, పట్టు పీతాంబరాలనండి అలాటివస్త్రాలు కట్టాడు. ఒకరిద్దరు పరిచారికలూ వున్నారు. దర్శనాభిలాషులుగాని సేవాపరాయణులు కాని పగలు ఒంటిగంట అయేటప్పటికి సద్దుమణుగుతారు. మళ్లా మరుదినమే స్వాములవారి దర్శనం. ఈ కాలమంతా వారెలా వినియోగిస్తున్నారంటే అల్లిక కథలు చాలా వుంటాన యిది తెలుసుకోవాలనుకున్నాను.

అచటికి వెళ్లిన వారానికల్లా పెద్దపట్టెవర్ధనాలుంచుకు శాలువ గప్పి భాగవత దశమస్కంధం వీరరాఘవ వ్యాఖ్యతో పుచ్చుకువెళ్లి ఓ మూలకూచుని పారాయణం మొదలుపెట్టాను. వారంతిరగలా పారాయణ ఫలందక్కిందా అన్నట్టు కరణంగారు నన్ను పలకరించారు. కరణంగా రంటే ఎవరో గాదు, ఈ సన్యాసిగా రెవరి తోటలో వెలిశారో, ఏసరీ యాశ్రమనిర్వహణంలో ధర్మకర్తలుగా వ్యవహరిస్తున్నారో వారు. 'మీ రెవరు ఎందు కెచటనుంచి వచ్చార'ని అడిగారు. నన్ను నావృత్తాంతం చెప్పి ఏవో కుటుంబం చిక్కులుంటాన, తన్ని వారణకై. మహిమాన్వితులయిన స్వాములవారి సన్నిధిని పారాయణచేయ వచ్చానని చెప్పాను. నాకు భుక్తికి ఏదైనా ఏర్పాటుచేయించమని అడిగా. చూస్తా అని వెళ్లారు.

కరణంగార్ని గూర్చి ఒక్క మాట.— 'ఏరండోపి ద్రుమాయతే' చెట్టులేనిచోట ఆముదపువృక్షంలా ఈ కుగ్రామానికీయన ధనవంతుడూ, బుద్ధిమంతుడూ. ఈయన సరంటే సరి, బేసంటే బేసి. సాములవారినిగూర్చి ముందు ప్రచారం ప్రారంభించిం దీయనే.

తర్వాత కొద్దిరోజులకే ఇపుడు సాములార్ని సేవిస్తున్న యోగిని వచ్చింది. ఈ యోగి హిమాలయాల్లో సిద్ధిబొంది వచ్చారనీ, తాను బ్రహ్మకపాలంవెళ్లి 10 ఏండ్లముం దీయన్ని దర్శించాననీ, అప్పటికీ నేటికీ ఆయనలో మార్పులేదనీ యిలా తలమున్కలుగావివేవో అల్లింది. మొత్తంమీద యోగినీయోగుల పూర్వాశ్రమం ఎట్టిదో ఎవరికీ తెలియదు. ఈమెగారు, కరణంగారి మంచితో నాకు అచంచలమైన స్థానం లభించింది అచట.

కొద్దిరోజులు గడిచాక పారాయణవేళ నా ముందో పళ్లెం బెట్టుకు కూచునేవాణ్ని. సాములార్ని చూచి వెళ్లేవారో కానీ నాకూ వేసేవారు. ఎవరైనా నావైపు చూస్తే చాలా జోరుగా చదివేవాణ్ని. కొందరు వయస్సుమళ్లినవారు వినేందుకు కూచునే

వారు. అఖండంగా చెప్పేవాణ్ని, నే చెప్పేదంతా పుస్తకంలో వుందాంటే అది వేరేవిషయం. కాసో వీసమో రాలేట్టుంటే ఇక ఎంతహంగామా అయినా చేసేవాణ్ని. ఈవిధంగా నాకూ గడించే అవకాశం దొరికింది.

నావద్దనున్న ఒక్క శక్తితో ఆశ్రమవాసుల్ని ఆకర్షించాను. దయామయుడైన భగవంతుడు నోటితో బ్రతికే అవకాశం నాకిచ్చాడు. చెప్పకపోయినా ఏ మూలనున్నదో ఓపెత్తనం బుజాన వేసుకుని ఎవరూ జాగ్రత్తగా చేయనట్టు- నేనే మహా చేస్తున్నట్టు అరుస్తూండేవాణ్ని. ఆ ఆశ్రమంలో నే నేమూల మాట్లాడినా ఆశ్రమం అంతా దద్దరిల్లేది. కాసు వీసం అడక్కయింత శ్రద్ధగా అరుస్తున్నందుకు మెహర్బానీగా కరణంగారు నా పళ్లెంటబ్బులో చెయి జొనపలా. కరణంగారు వస్తున్నారని తెలిసిందో నావోళ్లు నాకే తెలియకుండా అరిచేవాణ్ని, ఎంతోహంగామా చేసేవాణ్ని. ఆయనదగ్గరకు రాగానే ఎంత వినయం నిజాని 'కతివినయంధూర్తలక్షణం'. అయినా నా వైదగ్ధ్యాన్నింత వర్ణించడం మంచిది గాదని తెలుసు, ప్రపంచానికిదంతా తెలిసే దలా!

2 వందల జనాభాకుమించని ఆ వూరు వేలాదివేల కొవాస భూమయ్యింది. పట్టుమని పదియిళ్లు లేని ఆ వూళ్లో ఎవూలా అద్దెగుడిసెలే. అప్పుడెప్పుడూ ఇదో స్థలభోగం అనుకునేవాణ్ని.

ఇలా ఒకటి రెండేళ్లు గడిచాయో లేదో సాములారి చుట్టూ యోగినులసమాజం పెరిగిపోయింది. సన్యాసివాడికి డబ్బెందుకని కొందరు, ఆడవాళ్లంతా ఎందుకని మరికొందరు నోటికివచ్చినట్టు పల్క బయలుదేరారు. ఇవి ఆశ్రమంలోనూ నలుమూలలా వ్యాపించాయి.

ఇచట మరోవ్యక్తినిగూర్చి రెండు మాటలు చెబుతాను: ఈగ్రామస్థులకు వెచ్చములిచ్చే బచ్చు సుందరమ్మనే ఒక కోమటి పడుచు. నేతిబీరకాయలో నెయ్యి, కర్పూరచక్రకేళిలో కర్పూరం ఎంత నిజమో ఈమెలో సౌందర్యమంత యథార్థం. ఈమెకు తెలిసిందల్లా మంచిగానో చెడుగానో కాసుగడించడమే. ఈమెమాటలతో చేసే మహోదానాలకు చేతలు బుద్ధిగరుపుతుంటాయి. సాములారువచ్చిన తొలినాళ్లలో కొద్దిపెట్టుబడితో ఓ కొంకాయలంగడి పెట్టింది. పెట్టుబడిలో కరణంగారి సాయం చాలావుంది. సాంబ్రాణి పళ్లు పూలు మొదలయిన సరంజామాతో యిపుడు బ్రహ్మాండమయిన అంగడయింది. కరణంగారి బాకీ తీరింది. జాడీలు, రాచిప్పల మొదలయిన వాటితో మరో అంగడి పెట్టి ఈ రెండేండ్లలో షుమారు పదివేలు సంపాదించింది. కరణంగారు ఈమె తెలివితేటలుగూర్చి, మంచినిగూర్చి, ఒకటేమిటి చివరకామె సౌందర్యాన్నిగూర్చి కూడా నాతో పలుసార్లు చెప్పారు. నాకట్టు బొట్టు జుట్టు చూచినల్లురితో పాటే మే భ్రమపడిందే. నాకు కొంచెం సహాయంగావుండేదీ సుందరమ్మ ఆగ్రామంవెళ్లినతొలిరోజుల్లో.


ఆశ్రమానికి ప్రవాహంలా రాబడివస్తున్నది. యాత్రికులు రావంథాళిగా వస్తూనే వున్నారు. వెండి బంగారాలు చాలా సంచితాలయాయి.

ఒకరోజు కపరకపరచీకటితో చిన్న గాలివాన ప్రారంభించింది. ఎవరియిళ్లలో వారు సుఖనిద్రాముద్రితులయినారు. ఈ శుభసమయాన పిట్టలు బుర్రుమన్నాయి. సాములారు తన పరిచారికరాలయిన యోగినితో ఐరన్‌సేఫులోని లక్ష్మీవిశిష్టులై మరియొకచోట వెలిశారు.

ఎవరి జాగ్రతలో వారున్నారు. అంశుమాలి పరాకులేక ఉదయించాడు యథాప్రకారం. ఆశ్రమాంగణములు మాత్రం చలనవిరహితంగా వున్నాయి. జనం అదో వింతగా విరగబడ్డారు చూడ్డానికి. తలుపు గడియల లాగే వున్నాయి. సన్యాసి సిద్ధిబొందాడన్నారు. కరణంగారు గ్రామాంతరంలో వుంటే కబురుపెట్టారు. 24గంటల్లో ధర్మకర్త వచ్చారు. తలుపు తీశారు. ఇంకేముంది 'బొందితో కైలాస'మన్నారు రచటి యోగినులు. కామినీకనకాలతో కైలాసగమనందుర్ఘట మన్నారు మరికొందరు. ఇదేదో పరారీ అన్నారు భక్తిలేనివారు. నాకిదంతా చిదంబరరహస్యంలా కన్పించింది.

నేనుబిఖాణాఎత్తక తప్పదిక. ఈచిదంబర రహస్యం బట్టబయలయే సుముహూర్తందిడగ్గిరి యాత్రార్థులు రావడం తగ్గించారు. నేనూ కరణంగారు సుందరమ్మ ఒకనాటిరాత్రి ఆశ్రమం వూసెత్తుకుమాట్డడం మొదలు బెట్టాం. సుందరమ్మందిదభమని, 'కరణంగారి ఘటనా ఘటన సామర్థ్యంగానీ యిదంతా సంతులమ్మప్రజ్ఞాగాగు సన్యాసివాడి సర్వజ్ఞత్వంగాదు' అని. ఉలిక్కిపడ్డాను అడగ్గా అడగ్గా ఓనాడు సుందరమ్మ వొట్టు బెట్టించుకుని నాచేతయిలా చెప్పింది :

కరణంగారు మాలా పాయింటు తెలిసినవారు. వ్యవహార రంగంలో చిక్కులకు అందెవేసిన చేయి. సంపాదనలో సాపాటీబాపతే. మద్రాసుహైకోర్టు దావాలకు వెళ్లినప్పుడల్లా ఓ ముసలమ్మ హోటల్‌లో దిగేవారు. SSLC పాసయి, విశారద పాసయి ఉద్యోగానికి వెతికే ఓ కడపజిల్లా వైదీకాయనను ఆహోటల్‌లో కలిశారు. దురదృష్టవశాత్తు ఉష్ణింగు వచ్చిన ఓ పంతులమ్మ అటకువచ్చింది. ఈమె రాక కాకతాళీయము. వీరు ముగ్గురూ సంపాదన కాలోచించిన ఉపాయం ఫలితమే కరణంగారితోటలో సాములారు వెలవడం మొదలు పరారీవరకు జరిగిందంతా. సాములారు పూజా పురస్కారాలతో రెండేండ్లు సుఖంగా గడిపాడు. చాపాచదరా చంకనేసుకు పరారీ అయిన సాములారివద్ద వెండి బంగారాలు గాని, కాష్ గాని 7-8 వేలవరకుంటుంది. పంతులమ్మ బ్రతుకుతెరువుకు చాలినంత ముందే గుంజింది. కరణంగారి ధర్మమాంటూ నేనూ కాళ్లా చేతులా ఎంత లేదన్నా ఐదువేలదాకా గడించాను. కరణంగారి సంపాదనకు గణనేమిటి? తమరూ వూరుకున్నట్లు లేదు, అన్నది. ఆశ్చర్యచకితుడైన 'నల్లురితోపాటు నారాయణా' అన్నాను. మరో గోజుగడవకముందే ఏదో గడించిన తట్టాబుట్టాతో నేనూ నాయిల్లు చేరాను. ★




బొమ్మరిల్లు

★

అమ్మాయివచ్చింది, ఆడింది పాడింది;
తీయతేనియపాట తేటచవిచూపింది.
ఓపిల్లవచ్చింది ఒయ్యారిభామల్లె;
ఉసిరిపళ్లూ, కారముప్పూ తెచ్చిచ్చింది.
నిమ్మల వెనుక, దానిమ్మలన్నీ దాటి,
మల్బరీపళ్లేరి, మంచివన్నీ చూసి,
నన్ను కేకేసింది, నానోటపెట్టింది.
'రేపల్లెవాడలో గోపికనునే'నంది;
'నీపాటఫలములే ఈఫలము' లనియంది.
మోమెరుంగక నేను మూగవోయినవేళ
మెల్లగా తానెటకో వెళ్ళిపోయింది.
నేపాటపాడగా రేపల్లెగోపెమ్మ
అల్లల్లవచ్చింది, చల్లగా కూచుంది.

బంగారుతీగల్లెరంగారు పూలతో,
సింగారమేచేసి దొంగల్లె చూసింది.
తల్లోనపూలతో, మెళ్లోనపూలతో,
ఒళ్లోనపూలతో, ఒళ్లంతపూలతో,
పూచినపూదీగ పోల్కి—తావచ్చింది.
పూలపిల్లంటేను మురిసిపోయింది.
"గొల్లగోపెమ్మవా, కోపగించావ?
మళ్లిమళ్లీనీవు వెళ్లకుంటావ ?
నేపాటపాడగా నీవుగంతేస్తావ ?
రేపల్లెవాడలో గోపికవునీవు,
రేపల్లెవాడలో గోపాలుడేను."



5

యువరాజు మందిరంలో టామ్ కాంటీ ఒంటరిగా మిగిలిపోయాడు. ఈ అవకాశాన్ని అతడు బాగా ఉపయోగించుకున్నాడు. నిలువుటద్దంముందు నుంచుని మెడ ఇటు తిప్పీ, అటు తిప్పీ చూసుకున్నాడు. తన అందమైన దుస్తుల్ని పదే పదే చూసి మురిసి పోయాడు. యువరాజు మోస్తరుగా రాజఠీవితో అటూ ఇటూ పచార్లు చేసి, ఫలితాలెట్లా వున్నాయో అద్దంలో పరిశీలించాడు.

యువరాజు ఉపయోగించే అందమైన ఖడ్గం తీసి దాంతో కొంతసేపు తిప్పలు పడ్డాడు. అయిదారు వారాల కిందట రాజద్రోహులైన నార్ఫోక్, సర్రే ప్రభువులను ఖైదీలుగా తీసుకువచ్చిన ఒక సైనికోద్యోగి లండన్ గోపురాధికారికి ఏవిధంగా నమస్కారం చేసిందీ టామ్ చూసివున్నాడు; అదేవిధంగా టామ్ కూడా ఖడ్గాన్ని రెండు చేతులా అడ్డంగా పట్టుకుని, వంగి, అంచులు ముద్దుపెట్టుకున్నాడు. మణులు పొదిగిన యువరాజు బాకును కాసేపు సాధకం చేశాడు.

గదిలోని అమూల్యము, అపురూపము అయిన అలంకార సామగ్రిని దూరదూరంనుంచి బెదురుతూ, బెదురుతూ పరీక్షచేశాడు. తన పరిమాణానికి కనీసం రెట్టింపైనా వుంది అక్కడి ప్రతికుర్చీని; ప్రతిదాని మీద రాజఠీవితో కూర్చోడం అలవాటు చేసుకున్నాడు. తనకు పట్టిన అదృష్టాన్ని ఈ నిమిషంలో ఆఫల్ కోర్టు మందగనక చూస్తే "ఇంకేమైనా వుందా, ఆశ్చర్యంతో గుండెలు పగిలి చావరూ?" అనుకున్నాడు. ఇంటికి వెళ్లాక "ఇల్లా ఇల్లా జరిగిందర్రా" అని చెప్పినా వాళ్లు నమ్మరేమోననీ, అస్తమానమూ రాజుల్నిగూర్చే ఆలోచిస్తూండటంవల్ల తనకు మతి చెడిందని నిర్ణయిస్తారేమోననీ చాలా బాధపడ్డాడు.

ఒక అరగంట ఇలా గడిచేసరికి

టామ్‌కు హఠాత్తుగా జ్ఞాపకం వచ్చింది-యువరాజు అవతలకు వెళ్లి చాలాసేపైందని. ఇంతసేపు బాగానే వున్న ఆ ఒంటరితనం ఈ జ్ఞాపకంతో బరువెక్కింది. యువరాజు త్వరగా వస్తే బావుండుననిపించింది; అడుగుల చప్పుడౌతుందేమోనని చెవి ఒగ్గివిన్నాడు; చుట్టూవున్న అలంకార వస్తువులమీద మోజు తగ్గిపోయింది. అటు చూశాడు, ఇటు చూశాడు; ఇటు తిరిగాడు, అటు తిరిగాడు; ఏంచెయ్యడానికీ పాలుపోలేదు. ఇప్పు డెవరన్నా వచ్చి తనని యువరాజు దుస్తుల్లో చూసి పట్టుకుంటే !— ఇదంతా తన పనేనని చెప్పేందుకు యువరాజుకూడా దగ్గర్లోలేడు. రాజభటులు పట్టుకుంటే ముందు ఉరితీసేస్తారు; తరవాత తన కేసుని సావధానంగా దర్యాప్తు, విచారణ చేస్తారు. వాళ్లపద్ధతి అంతే. ఇలాంటి చిన్న నేరాలు జరిగినప్పుడు అధికారులు ఖచ్చితంగా ప్రవర్తిస్తారని అతనికి తెలుసు.

క్రమంగా అతని మనస్సులో భయం పెరుకుంది; ఆపాదమస్తకం గజగజ వణికాడు; మెల్లిగాలేచి తలుపు ఒత్తిగించాడు. గబాలున పారిపోయి యువరాజును వెతికి పట్టుకోవాలనీ, ఆయనద్వారా ఈ అపాయం తప్పించుకోవాలని అతని ఉద్దేశ్యం. అతడు తలుపు తెరిచాడో, లేదో, ఖరీదు దుస్తులు ధరించి పెద్దమనుషుల్లా కనిపించే ఆరుగురు సేవకులు, సీతాకోకచిలకల్లా రంగురంగుల దుస్తులు వేసుకున్న ఇద్దరు నౌకరు యువకులు అతివినయంగా వంగి నమస్కరించారు. అదిరిపడిటామ్ టప్పున తలుపేసి దాక్కున్నాడు.

"వీళ్లు నన్ను చూసి వేళాకోళం చేస్తున్నారు. తప్పకుండా సైనికులు వచ్చి నన్ను లాక్కుపోతారు. వ్యర్థంగా ప్రాణం పోగొట్టుకునేందకు కాకపోతే నేనిక్కడి కెందుకు రావాలి," అని చింతించాడు.

గదిలో కాసేపు పచార్లు చేశాడు. అర్థంకాని భయాలు వేటకుక్కల మల్లే బౌబౌమంటూ అతన్ని ముట్టడించాయి; చీమ చిటుకుమంటే ప్రాణా లెగిరి పోతున్నాయి. ఇంతలో తలుపు తెరుచుకుంది. సిల్కుదుస్తుల్లో వున్న నౌకరు యువకుడు వచ్చి సెల్యూట్ చేసి,

"జేన్ గ్రే దొరసానమ్మగారు," అని ప్రకటించాడు. షోకైన బట్టలు ధరించి, నాజుగ్గావున్న ఓ రామ్ములక్కాయలాంటి పిల్ల గదిలో ప్రవేశించింది. ఆమె విసవిస నడుస్తూ టామ్‌ని సమీపించి, ఆగిపోయింది; విచారకంఠంతో అడిగింది.

"ఏమిటిది ప్రభూ! వంట్లో కులాసాగా లేదా?"

టామ్ గుండెలు దిగజారిపోయాయి. భయంవల్లా, కంగారువల్లా కాసేపటిదాకా నోటమాట రాలేదు. ఎలాగో కష్టపడి యీ మాటలు నర్తాడు:

"నన్ను రక్షించండి అమ్మా! నేను ప్రభువునుకాను. ఆఫల్ కోర్టులో బిచ్చమెత్తుకునే టామ్ కాంటీని. యువరాజును కలుసుకో నివ్వండి. ఆయన నా పేలికలు నా కిచ్చేసి పంపిస్తారు. కనికరించండి అమ్మగారూ! కాపాడండి యీదిక్కుమాలిన వాణ్ణి."

టామ్ మోకాళ్లమీద పడి చేతులు పిసుక్కుంటూ దీనంగా ఆ బాలికని ప్రార్థించాడు. ఆమె నెత్తిమీద పిడుగుపడిన దానివలె గుడ్లప్పగించి చూస్తోంది. చివరి కన్నది:

"ప్రభూ! ఏమిటిది? నాకు నమస్కరిస్తున్నారు? ఏమిటా మాటలు? లేవండి."

ఇలా అంటూనే ఆమె ముచ్చెమటలు కారుతుండగా పారిపోయింది అవతలకి. టామ్‌కి భయం పూర్తిగా తగ్గిపోయి, దానిస్థానంలో నిరాశ ఏర్పడింది. నేలమీద కూలబడ్డాడు.

"ఉరిశిక్ష తప్పదు. నన్నెవరూ రక్షించరు. ఇక వాళ్లొస్తారు; టామ్ కాంటీ రేపటి సూర్యోదయాన్ని చూడడు." అని గొణుక్కుంటున్నాడు తనలో తాను.

ఈలోగా కోట అంతటా భూకంపన తరంగాల మాదిరిగా వ్యాపిస్తోం దొక భయంకర వార్త. ఈ రహస్యవార్త (ఇలాంటి వాటి నెవరూ గట్టిగా ఉచ్చరించరు) నౌకరు నుంచి నౌకరుకు, ప్రభువు నుంచి ప్రభ్వీకి, మందిరంనుంచి మందిరానికి, అంతస్తునుంచి అంతస్తుకి చావుకబురు లా పాకిపోయింది. ఏనోట చూచినా ఇదే మాట. "అబ్బాయిగారికి పిచ్చెక్కింది యువరాజు గారికి పిచ్చెక్కింది." ప్రతిహాలులోను, గదిలోను, నడ

వాళ్లోను ప్రభువులు, వారి స్త్రీజనం, సేవకులు వేరువేరుగా సమావేశం కావటం ఈ విషయాన్నే, చర్చిస్తూ గుసగుస లాడటం సాగించారు. అందరికీ బిక్కమొహాలు పడ్డాయి రాజకుటుంబానికి కలిగిన ఆపద వల్ల.

ఇంతలో కవచధారియైన ఓ అధికారి మెరిసిపోతూ అక్కడికి వచ్చాడు. ప్రతి సమావేశం దగ్గిరా ఆగి గంభీరమైన ప్రకటన చేశాడు.

"శ్రీ శ్రీ శ్రీ మహారాజాధిరాజులుంగారి ఆజ్ఞ ప్రకారం, ఈ అబద్ధపు వార్తను నమ్మినవారికీ, దాన్ని గూర్చి తెలివితక్కువగా మాట్లాడినవారికీ, కోటబైట ఎవరికైనా సరే తెలియజేసిన వారికీ మరణ శిక్ష విధించబడుతుంది— శ్రీ శ్రీ శ్రీ మహారాజాధిరాజులుంగారి ఆజ్ఞాప్రకారం—"

ఉన్నట్టుండి మూగతనం వచ్చినట్టు అందరికీ నోళ్లు కట్టుబడ్డాయి; గుసగుస లణిగిపోయాయి.

ఇంతలో అటూ యిటూ ఎత్తైన స్తంభాలు బార్లు తీర్చిన పొడుగాటి నడవాల్లో మళ్ళీ గుసగుసలు బయలుదేరాయి: "యువరాజు. వస్తున్నారు యువరాజుగారు—"

పాపం టామ్ నీరసంగా నడిచి వస్తున్నాడు. అతడు సమీపిస్తుండటంచూసి అందరూ వంగి మర్యాద ప్రకటించారు. టామ్‌కూడా అదే విధంగా వంగుతూ, తన అద్భుత పరిసరాలను బెరుకు బెరుకుగా చూసి తెల్లపోతూ వస్తున్నాడు. గొప్ప గొప్ప సామంతులతని కిరుప్రక్కలా నడుస్తూ, దాదాపు మోసు కెడుతున్నంతపని చేస్తున్నారు. వెనక రాజవైద్యులు, సేవకులు వస్తున్నారు.

టామ్ ఒక విశాలమైన మందిరంలోకి ప్రవేశ పెట్టబడ్డాడు. కూడా వచ్చిన వాళ్ళు చుట్టూ చేతులు కట్టకు నిలబడ్డారు.

ఎదురుగా కొంత దూరాన ఒక మంచంవుంది. దాని మీద ఒకాయన పడుకుని వున్నాడు; చాలా పెద్ద విగ్రహం; లావుగా వున్నాడు; బుంగమొహం; గంభీరమైన చూపులు; తల బాగా నెరిసింది; గడ్డంకూడా నెరిసింది; ఖరీదైనబట్టలే, కాని, కొంచెం పాతవిలాగా, పొప్పర్లు లేచినట్టు కనిపిస్తున్నాయి; కాళ్లు రెండూ ఉబ్బివున్నాయి; ఒకదానికింద మెత్తటి దిండువుంది. ఆ నిశ్శబ్దమైన మందిరంలో ఈ ఒక్క మనిషితలకాయ తప్ప అందరి తలలూ వినయంతో వంచబడి వున్నాయి. ఆయనెవరో కాదు; ఎవరిపేరు చెబితే ఆబాలగోపాలంభయంతో కంపించిపోతారో ఆ ఎనిమిదవ హెన్రీయే. ఆయన మాట్లాడడం ప్రారంభించాడు-మొహంలో తీవ్రత్వం తగ్గి మెత్తదనం కనబడింది.

"ఏమిటిది ఎడ్వర్డు ప్రభూ, నా యువరాజా! ఈ ముసలితనంలో నీ పిచ్చితండ్రితో వేళాకోళం ఆడుతున్నావా? మహారాజునైన నేను నిన్నెంత ప్రేమిస్తున్నానో తెలియదా?"

టామ్ మనస్సీలోకంలో వుంటేగా ఈమాటలు వింటానికి? 'మహారాజునైన నేను' అనే మాటలు మాత్రం విన్నాడు. వినీ వినగానే తుపాకిదెబ్బతిన్న పక్షివలె కీమని మోకాళ్ళ మీద పడ్డాడు; చేతులెత్తి ఇలాగన్నాడు.

"తమరు మహారాజులా? ఇక నా ప్రాణాలు దక్కవు."

ఈమాటలుకూడా తుపాకిదెబ్బలా పనిచేశాయి రాజుమీద. అందరివంకాచూసి తల పంకించాడు; మళ్లీ టామ్‌కేసి చూశాడు; నిరాశా సూచకమైన స్వరంతో ఇలాగన్నాడు.

"పట్టి పుకారేమో నని ఆశ పడ్డాను. ఇది పుకారు కాదన్న మాట." ఓ పెద్ద నిట్టూర్పువిడిచి మృదుస్వరంతో పిలిచాడు: "రా నాయనా! నీ తండ్రి వద్దకు రా. నీకు ఆరోగ్యం చెడింది."

టామ్‌ను లేవదీశారు. వణుకుతూ వినయంగా సమీపించాడు ఇంగ్లండు రాజును. భయం ముప్పిరిగొన్న ఆ చిన్న ముఖాన్ని ఆయన తన రెండు చేతులమధ్య తీసుకుని ప్రేమతో కళ్ళలోకి చూశాడు; పాడైపోయిన మనస్సు బాగుపడుతున్న సూచన లేమైనా కనిపిస్తాయేమోనని చాలాసేపు అలాగే చూశాడు. టామ్ తలని తన రొమ్ముపై ఆనించి ఉంగరాల జుట్టును నిమురుతూ అన్నాడు:

"నీ తండ్రినే గుర్తించలేవా; నాయనా! ఈ వృద్ధాప్యంలో నాగుండె బద్దలు చెయ్యకు. నన్ను గుర్తించానని చెప్పు. ఒక్కసారి తియ్యగా పలుకు, నన్నెరుగుదునని."

"తమ నెరుగుదును మహా ప్రభూ! మీరునాకు మహారాజులు."

"నిజమే, నిజమే. బాగానే వుంది కాని అలా వణికిపోకు శాంతించు. స్థిమితపడు. నిన్ను బాధపెట్టే వారెవరూ లేరిక్కడ. నిన్ను ప్రేమించే వారు తప్ప ఇంకెవరూ లేరు...ఆ! ఇప్పుడు బావుందా? నీ దుస్వప్నం చెరిగి పోతోందా? పోతోందికదూ? నువ్వెవరివో జ్ఞాపకం వస్తోంది కదూ? ఇందాక నువ్వు మరెవరివో అని అనుకున్నావట, ఇక అనుకోవు గదూ?"

"మహారాజా! నన్ను నమ్మండి నేను నిజమే చెప్పాను. నేను తమ దాసానుదాస ప్రజల్లో ఒకణ్ణి. నాది బిచ్చగాళ్ళ కుటుంబం. తలవని తలంపుగా జరిగిన దురదృష్టంవల్ల నేనిక్కడికి వచ్చాను; అందులో నా తప్పేమీ లేదు ప్రభూ! నేనింకా పసిబాలుణ్ణి. నా ప్రాణం కాపాడండి; ఒక్కమాటతో మీరు నా ప్రాణం రక్షింప సమర్థులు. నన్ను క్షమించి వదిలేయండి."

"నీకు ప్రాణభయమా, యువరాజా? అలా మాట్లాడకు. నీకు వచ్చిన ప్రాణాపాయ మేమీ లేదు."

టామ్ సంతోషంతో చేతులు, జోడించి,

"మహారాజా! మిమ్మల్ని భగవంతుడు సర్వదా కాపాడుగాక!" అన్నాడు. వెంటనే తన వెనక నిలబడిన ఇద్దరు ప్రభువులకేసి తిరిగి "మీరు మహారాజువాగ్దానం విన్నారు. నా ప్రాణం రక్షించబడుతుంది. నేను స్వేచ్ఛగా పోవచ్చును," అన్నాడు.

ఈ మాటలు విని ఎవరూ కదల్లేదు, మెదల్లేదు, నోరెత్తలేదు, చేతులుకట్టుకుని తలలువంచుకునే వున్నారు. దీంతో టామ్‌కి మళ్లీ అనుమానం కలిగింది; జంకుతూ రాజుకేసి తిరిగాడు: "నేను పోవచ్చా, మహారాజా?"

"వెడతావా? వెళ్లాలని కోరితే నిన్నెవరూ అడ్డగించరు. కాని కాసేపాగు. ఎక్కడికి పోతావు?"

"వెళ్లవచ్చు ననుకున్నాను, క్షమించండి. నేను పుట్టి పెరిగిన దొక పాత కొంపలో; అక్కడే నాతల్లి, అక్కలు వున్నారు; కనుక అదే నాఇల్లు. అక్కడికే పోదామనుకున్నాను. ఈ మహాభవనాలు, వైభవాలు నాకు కొత్త. నేనిక్కడ ఉండలేను. నన్ను పోనివ్వండి."

రాజు నిశ్శబ్దంగా ఆలోచిస్తున్నాడు; ఆయన ముఖంలో విచారం స్పష్టంగా కనిపిస్తోంది. తరవాత ఇలా అన్నాడు:

"బహుశా ఈఒక్క విషయంలోనే యువరాజు మనస్సు చెడినట్టు తోస్తుంది. మిగతా విషయాల్లో బాగానే వున్నాడు. అయినా పరీక్ష చేద్దాం," అంటూ రాజుగారు టామ్‌ని లాటిన్ భాషలో ఒక ప్రశ్న అడిగారు.

టామ్ నట్టుతూ, నట్టుతూ లాటిన్‌లోనే జవాబిచ్చాడు. రాజుకు పరమానందమైంది. ప్రభువులు, రాజవైద్యులు కూడా సంతోషంగా కనిపించారు.

"మామూలుగా మాట్లాడినట్లు లేకపోయినా, లాటిన్ భాష పూర్తిగా మరిచి పోలేదు. మనస్సు ఎక్కడో కొంచెమే దెబ్బతిన్నట్టుంది కాని, పూర్తిగా దెబ్బతినలేదు. ఏమంటారు మీరు?"

రాజుగారి ప్రశ్నకు రాజవైద్యుడిలాగ సమాధాన మిచ్చాడు.

"నా అభిప్రాయంకూడా అదే మహారాజా!"

అనుభవజ్ఞుడైన రాజవైద్యుడు ఈ విధంగా ప్రోత్సాహకరంగా మాట్లాడేసరికి రాజు బాగా సంతృప్తిపడ్డాడు. ఇంకొకసారి టామ్‌ని పరీక్షించాలని ఈమాటు ఫ్రెంచి భాషలో ప్రశ్న వేశాడు. టామ్ క్షణంసేపు బిత్తరపోతూ నోరు మెదపలేదు. అందరూ అతన్నే చూస్తున్నారు. టామ్ మరీ కంగారుపడి,

"ప్రభూ! ఆభాష ఏదో నాకు రాదు," అన్నాడు.

ఈ సమాధానం విని తిరిగి నిరాశతో రాజు వెనక్కి వాలిపోయాడు. సేవకులు ఆయన్ని పట్టుకుని లేవదీయబోయారు. వాళ్ళని వారించి ఆయనిలాగన్నాడు:

"నన్నేం చేయకండి... బలక్షీణత మాత్రమే— మరేం లేదు— నాయనా, ఇల్లారా. నీతల నారొమ్ము మీద ఆనించు; ఆ, అలా... త్వరలో నీ ఆరోగ్యం బాగుపడుతుంది; భయపడకు—ఇదేమీ పెద్ద జబ్బుకాదు—త్వరలో బాగవుతావు," అంటూ చుట్టూ వేచివున్న ప్రభువులకేసి తిరిగాడు. ఆయన మృదుస్వరం కఠినమైంది; కళ్లలో మెరుపులు మెరిశాయి; ఇలాగన్నాడు:

"అందరూ సావధానంగా వినండి; నాకుమారుడు తాత్కా-

లికంగా పిచ్చివాడయ్యాడు. అతి చదువు మూలాన, ఎప్పుడూ కదలక మెదలక కూర్చోడంవల్ల ఇల్లా జరిగింది. అంతేగాని మరేంలేదు. ఇకనుంచీ పుస్తకాలు గిరాటెయ్యండి; మేష్టర్లని తరిమెయ్యండి. ఆటపాటలతో, విలాసాలతో అతన్ని సంతోషపెట్టండి. అతని ఆరోగ్యం త్వరలో బాగుపడుతుంది." గొంతుక ఇంకా హెచ్చించాడు; మాటలుతీవ్రంగా, బలంగా వస్తున్నాయి: "అతడు పిచ్చివాడయ్యాడు. అయినా అతడు నా కుమారుడు; ఇంగ్లండుసింహాసనానికి వారసుడు; పిచ్చెక్కినా, లేకపోయినా, అతడే రాజ్యంచేస్తాడు; చేసి తీర్తాడు. వినండి జాగ్రత్తగా; ఈ విషయాన్నందరికీ తెలియజెయ్యండి—యువరాజు అనారోగ్యాన్ని గూర్చి ఎవడు నోరెత్తినా రాజద్రోహనేరం చేసిన వాడవుతాడు; మరణశిక్షకు గురవుతాడు......కాసిని మంచి నీళ్లు... అబ్బా! కాలిపోతున్నా... ఈకొత్త పిచారంతో నాబలం ఉడిగిపోతోంది... చాలు, ఈకప్పతీసెయ్. కాస్త చెయ్యి ఆసరా ఇయ్యి... పిచ్చెక్కిందా? ఇంతకీ వెయ్యి రెట్లు పిచ్చెక్కినా సరే అతడే వేల్సు యువరాజు. సార్వభౌముడినైన నేను ఆజ్ఞాపిస్తున్నాను. ఈ రోజునే అతన్ని శాస్త్రప్రకారంగా యువరాజుని చెయ్యండి. తక్షణమే ఈ ఆజ్ఞ జరగాలి. విన్నావా, హెర్ట్‌ఫర్డ్ ప్రభూ!"

ప్రభువుల్లో ఒకడు రాజశయ్య పక్కన మోకరించి,

"వంశపారంపర్యా ఇంగ్లండుకు మహాసేనాధిపతియైన మనిషి లండన్ గోపురంలో ఖైదీగా ఉన్నాడని మహారాజుకు తెలుసు. రాజద్రోహియైన వానిచేత..."

"మాట్లాడకు. ఆద్రోహి పేరు నాచెవుల పడనివ్వకు. వాడింకా బతికున్నాడా? రాజభక్తుడైన మహాసేనాధిపతి లేనందు మూలంగా నాకుమారునికి యువరాజ పదవి లేకుండా పోవాలా! లేదు.. ఇదెంత మాత్రం జరగటానికి వీల్లేదు. నార్ఫోక్ ప్రభువుకు రేపు సూర్యుడుదయించేలోగా ఉరిశిక్ష విధించి తీరాలని నామాటగా పార్లమెంటు వాళ్లతో చెప్పు; పార్లమెంటు నామాట పాటించకపోతే నాశక్తిని రుచిచూస్తారు."

హెర్ట్‌ఫర్డు ప్రభువు, "రాజవాక్కు శాసనంగా శిరసావహిస్తాను," అంటూ లేచి తను మొదటనుంచున్న చోటికి వెళ్లి నుంచున్నాడు.

క్రమంగా రాజు మొహంలో కోపం తగ్గింది.

"యువరాజా! ఇలారా, ఒక్క ముద్దియ్. ఆ... ఏం, ఎందుకల్లా జంకుతావ్? నేను నీ తండ్రినిగానా?

"మహారాజా! నాలాంటి నీచుణ్ణి ఇంత ప్రేమతో ఆదరిస్తున్నారు... కాని ఉరిశిక్షకు గురికాబోయే ఆ ప్రభువును కూడా కనికరించండి."

"ఆ, ఆ, నీ హృదయం నాకు తెలుసును. నీ మనస్సు కొంచెం దెబ్బతిన్నా నీహృదయం బాగానే వుంది. నీది జాలిగుండె, నాకు తెలుసు. కాని ఈనార్ఫోక్ ప్రభువున్నాడే, అతడు నీకూ, సింహాసనానికీ మధ్య అడ్డంవచ్చాడు. మహాసేనాధిపతిగా మరొకరిని రాజభక్తుడైన వానిని చూసి నియమిస్తాను. శాంతించు యువరాజా! ఈవిషయంమీద ఆట్టే మథనపడి మనస్సు చెడగొట్టుకోకు."

"కాని ఆయనను ఉరికంబానికి పంపించేది నేనే గదా! నామూలానే గదా ఆయన అకాలంగా చచ్చిపోతున్నారు?"

"అతన్ని గూర్చి ఇంక ఆట్టే ఆలోచించకు. అందుకతడు తగడు. నన్ను మరొక్కసారి ముద్దుపెట్టుకో. ఇక నువ్వు పోయి ఆడుకోనాయనా! నాకు శరీరబాధ ఎక్కువగావుంది; నీరసంగావుంది; కాస్సేపు విశ్రాంతి తీసుకుంటాను. నీమేనమామ హెర్ట్‌ఫర్డ్ ప్రభువుతో పోయి, నీ యీడు వాళ్ళతో ఆడుకో. నేను కాస్త కుదటపడ్డ తర్వాత వద్దువుగాని."

ఈ ఆఖరి మాట విన్నాక టామ్ కిప్పటిదాకా వున్న కొంచెం ఆశా అంతరించింది. తన్నిక వదిలేస్తారు, హాయిగా ఆఫల్ కోర్టుకు పోవచ్చను కున్నాడు. కాని 'మళ్ళీ వద్దువుగాని' అంటున్నాడురాజు. బరువెక్కిన గుండెతో టామ్ అవతలికి నడిచాడు. మళ్ళీ ఆ పొడుగాటి నడవాల్లో ప్రభువుల, సేవకుల బారుల మధ్యగా పోవల్సి వచ్చింది. "యువరాజుగారు—అబ్బాయిగారు— వస్తున్నారు..." అని గుసగుసలు వినిపించాయి తిరిగి.

సంతోషమనేది ఏ కోశానా

లేదు ఈ బిచ్చగాళ్ల కుర్రాడికి. జరిగిన అనుభవం అతన్ని కుంగదీసేసింది. ఈ మహారాజ భవనంలో, వైభవాలలో, విలాసాలలో, గౌరవాలలో, ఈ బంగారు పంజరంలో తనని ఓ దౌర్భాగ్యపు చిలకని చేసి పారేసి ఖైదుచేశారని తెలుసుకున్నాడు. అతని మాట కనుక్కునేవారు, వినేవారు, జాలిపడేవారు లేరు. దేవుడు దయతలిస్తే తప్ప ఈ పంజరంనుంచి అతన్నెవరూ రక్షించలేరు.

అయిదారు వారాలకిందట చూసిన నార్ఫోక్ ప్రభువుముఖం ఇంకా టామ్‌కి జ్ఞాపకముంది. ఇప్పుడెక్కడ చూసినా ఆ ముఖమే, ఆకళ్లే తన్ని నిందిస్తూ కనిపిస్తున్నాయి. ఎటుచూసినా ఆ ప్రభువు తలకాయ మొండెంనుంచి వేరైనట్టు కనపడి భయపెడుతోంది.

పూర్వం అతనుకన్న కలలు ఎంత అందంగా, హాయిగా ఉండేవి! ఇప్పుడు జరుగుతున్న ఈ నిజమైన అనుభవం ఎంత దరిద్రంగా, దారుణంగా వుంది!

6

కోటలో యువరాజుకు చెందిన గదుల్లో ఒక విశాలమైన గదికి టామ్‌ని తీసుకుపోయారు. అక్కడ అతడు ఒక సుఖమైన ఆసనంమీద కూర్చోపెట్ట బడ్డాడు. ఇది అతనికి ఇష్టంలేదు. ఎందుకంటే వయస్సులోనే కాకుండా, అధికారంలో కూడా తనకంటే గొప్పవాళ్ళైన ప్రభువులు అంతమంది నుంచుని వుండగా తను కూర్చోవడం ఏమి బాగుంటుంది. వాళ్లని కూడా కూర్చోమని ప్రార్థించాడు. వాళ్లు 'చిత్తం, చిత్తం, ఫరవాలేదండి' అంటారేగాని కూర్చోరే! కూర్చోమని టామ్ ఇంకా బలవంతంచేసే వాడేగాని, కాని అతని "మేనమామ" హెర్ఫర్డ్ ప్రభువు చెవులో వూదాడు:

"ప్రభూ! వాళ్లని బలవంత పెట్టకండి. తమ సన్నిధిలో వాళ్లు కూర్చోడం భావ్యంకాదు."

సెంట్‌జాన్ ప్రభువు వచ్చాడు. టామ్‌కు మోకరించి లేచి ఇలాగన్నాడు:

"మహారాజు నన్ను పంపించారు. తమతో రహస్యంగా ఒక విషయం మనవిచెయ్యాలి. దయచేసి హెర్ట్‌ఫర్డ్ ప్రభువును తప్ప అందరినీ పంపించి వేస్తారా?"

టామ్‌కు ఏంచెయ్యాలో తోచలేదు. తను పొమ్మంటేమాత్రం అంత గొప్పగొప్పవాళ్లు వెడతారో లేదోనని అనుమానం వేసింది. ఇంతలో హెర్ట్‌ఫర్డ్ ప్రభువు వంగి చెవిలో మళ్ళీ చెప్పాడు: చేతితో సైగ చేసినంత మాత్రాన అందరూ వెళ్లిపోతారనీ, నోరు తెరవను కూడా అక్కర్లేదనీ చెప్పాడు. పెద్ద మనుషులంతా నమస్కారాలు చేసి వెళ్లిపోగానే, సెంట్‌జాన్ ప్రభువు ఇలా ప్రకటన చేశాడు:

"శ్రీ శ్రీ శ్రీ మహారాజులుంగారిలా ఆజ్ఞాపిస్తున్నారు: రాజ్యక్షేమానికి అవసరమైన కారణాల వల్ల, యువరాజుగారు తమ అనారోగ్యాన్ని సాధ్యమైనంత వరకూ దాచవలసిందని; తాము యువరాజు కాదనిగాని, సింహాసనానికి వారసుడు కాదనిగాని ఎవరితోనూ అనవద్దని; యువరాజ హోదాకు భంగం రాకుండా ఉంటూ, ఆనవాయితీగా వస్తున్న గౌరవ మర్యాదలను ఇతరులు చూపించేటప్పుడు తిరగగొట్టవద్దనీ; మనోవ్యాధి మూలంగా, తను పేదవాడినని భావిస్తున్నప్పటికీ ఆమాట ఎవ్వరితోనూ అనొద్దనీ; ఇదివరకు రోజూ చూస్తూవుండి కూడా ఇప్పుడు మరచిపోయిన మనుషుల్ని జాగ్రత్తగా జ్ఞాపకం చేసుకోవలిసిందనీ; జ్ఞాపకం రాకపోయినప్పటికీ వచ్చినట్టే నటించాలిగాని దొరికిపోగూడదనీ; బహిరంగ సభల్లోనూ అక్కడా, ఏంచెయ్యాలో, ఏమనాలో తోచని సందర్భంలో కంగారు పడకుండా హెర్ట్‌ఫర్డ్ ప్రభువును గాని, నన్నుగాని సంప్రదించాలనీ; ఈ ఆజ్ఞ రద్దయ్యేవరకూ హెర్ట్‌ఫర్డ్ ప్రభువూ, నేనూ తమకు సలహాదార్లుగా ఎప్పుడూ దగ్గిర్లోనే వుంటూ వుండాలనీ—ఈవిధంగా మహారాజు ఆజ్ఞచేశారు. మీకు భగవంతుడు త్వరగా ఆరోగ్యం ప్రసాదిస్తాడని కోరుతున్నారు."

ప్రకటన కాగానే సెంట్‌జాన్ ప్రభువు మళ్ళీ మోకరించి ఓపక్కకెళ్లి నిలబడ్డాడు. టామ్ గుండె రాయిచేసుకుని అన్నాడు:

"ఇది మహారాజు ఆజ్ఞ. దాన్నెవ్వరు జవదాటరాదు. శాయశక్తులా నేను దాన్ని నెరవేరుస్తాను."

హెర్ట్‌ఫర్డ్ ప్రభు వన్నాడు:

"మహారాజు వాంఛప్రకారం తమరు పుస్తకాల్లాంటి తలనొప్పి పదార్థాలు వదిలిపెట్టి, ఆటపాటల్లో

గడపటం మంచిదని నా మనవి. లేకపోతే ఆనక తమరు విందులో అవస్థపడవచ్చు."

టామ్ తెల్లమొహం వేశాడు; ఆ విందేమిటో అతనికి అంతుపట్టలేదు; సెంట్‌జాన్ ప్రభువు విచారంగా తనవంకే చూస్తూండటం గమనించి, టామ్ సిగ్గుపడ్డాడు. సెంట్‌జాన్ అన్నాడు.

"తమ జ్ఞాపకశక్తి ఇంకా ద్రోహంచేస్తూనేవుంది. కాని మీరు చింతించకండి, అదే పోతుంది. నగరంలో జరిగే ఒక విందుకు తమరు హాజరవుతారని రెండు నెలల క్రితం మహారాజు వాగ్దానమిచ్చివున్నారు. ఆ విందు విషయమే హెర్ట్‌ఫర్డ్ ప్రభు విప్పుడు విన్నవించారు. తమకిప్పుడు గుర్తువచ్చిందా ?"

"జ్ఞాపకం రాలేదని చెప్పటానికి విచారిస్తున్నాను," అని సందేహిస్తూ చెప్పి మళ్లీ సిగ్గుపడ్డాడు.

ఇంతలో సేవకుడొకడు వచ్చి ఎలిజబెత్, జేన్‌గ్రే వస్తున్నారని ప్రకటించాడు. ప్రభువులిద్దరూ తొందర తొందరగా చూపుల్తో ఏదో మాటాడుకున్నారు. హెర్ట్‌ఫర్డ్ ద్వారంకేసివెళ్లి బాలికలిద్దర్నీ ఎదుర్కొని రహస్యంగా చెప్పాడు:

"యువరాజుకు వంట్లో సరిగా లేదు. ఆయన ఏదైనా మరిచిపోయినప్పుడు తమరు దాన్ని గమనించనట్లు నటించాలి, ఆశ్చర్యపడినట్టు కనవడద్దు."

అదే సమయంలో సెంట్‌జాన్ ప్రభువు టామ్‌చెవిలో చెబుతున్నాడు:

"మహారాజు ఆజ్ఞను మరిచిపోకండి. మీకు చేతైనంతవరకు జ్ఞాపకంచేసుకోండి; మిగతా విషయాలు జ్ఞాపకమున్నట్టే నటించండి. మీరు మనోవ్యాధితో బాధపడుతున్నట్టు వాళ్లు గ్రహించగూడదు; మీకు తెలుసుగదా, ఆ బాలికలు మిమ్మల్ని ఎంత ప్రేమిస్తున్నారో. మీలో మార్పుచూసి వాళ్లు దుఃఖిస్తారు. కనుక జాగ్రత్తగా మసులుకోండి. నన్నూ, మీ మేనమామగార్ని ఇక్కడే ఉండమంటారా ?"

టామ్ తలవూపాడు. పాపం, ఎలాగైనా రాజాజ్ఞ ప్రకారం మసులుకోడానికి శాయశక్తులా ప్రయత్నించాలని అనుకున్నాడు.

(ఇంకావుంది)

★

"రైలందలేదా ఏం?"

"లేదు. చాలా ఆలస్యమైపోయింది—"

"ఎంతలో పోయిందేం?"

"ఒక్క నిమిషంలో. నిమిషం ముందర వచ్చివుంటే—"

"నిమిషానికేనా ఇంత రాద్ధాంతం చేసున్నావు? ఇంకా గంటో రెండు గంటలో ఆలస్యమైనా వనుకున్నా!"



టార్! టార్! టార్!

శ్రీ పాలంకి వెంకటేశ్వర్లు

మాధవపురి అనే గ్రామంలో మాధవుడనే కుఱ్ఱవాడున్నాడు. ఆతని తల్లి దండ్రులు అతడిని చిన్న తనంలోనే చని పోయారు. ఒక ముసలి అవ్వ అతనిని పెంచింది. అతనికి చదువు చెప్పిద్దా మంటే ఆమె దగ్గర డబ్బేమీ లేదు. ఆమెకు కొద్దిగా హిందీ వచ్చును. మాధవునకా హిందీ నేర్పింది. మూర్ఖుడగు మాధవుడు ప్రొద్దస్తమానం ఆటలలో కాలము వెళ్లబుచ్చుతూండేవాడు.

కొంతకాలానికి అవ్వకు జబ్బు చేసింది. వైద్యం చేయించు కోడానికి ఆమెవద్ద ఏమీ డబ్బు లేదు. అపుడా అవ్వ మాధవుణ్ణిపిలిచి, "మాధవా! ఇపుడు నా దగ్గర డబ్బేమీ లేదు. మనయింట్లో మేక ఒకటుంది. దానిని సంతలో అమ్మేసి డబ్బు జాగ్రత్తగా పట్టుకురారా!" అంది.


మాధవుడు మేకను సంతకు తోలుకొని పోయేడు. ఒక రైతుకు దానిని పదిరూపాయల కమ్మేశాడు. ఆరూపాయలు చాలాపర్యాయాలు లెక్క పెట్టేడు. ఇంటికి సంతోషముతో తిరిగి వస్తున్నాడు.

దారిలో ఓకొలనుంది. ఆ కొలనులో వేల కొలది కప్పలున్నాయి. ఆ కప్పలు "టార్!టార్!" అని అరుస్తున్నాయి.

మాధవుడా ధ్వని విని ఆకొలను ఒడ్డున ఆగి పోయాడు. ఆకప్పలు "టార్! టార్! టార్!" అని అరుస్తునే ఉన్నాయి. మాధవుడన్నాడు "ఓ తెలివి తక్కువ కప్పల్లారా! 'ఆర్! ఆర్! ఆర్!' అని అరుస్తున్నా రెందుకు? ఆ మేకను ఎనిమిది రూపాయల కమ్మటానికి నేను మూర్ఖుణ్ణను కొన్నారా? రైతు దానిని ఎనిమిది రూపాయల కడిగాడనుకోండి. కాని నేవప్పకున్నానా? పది రూపాయలు గుంజాను." అం

ఆకప్పలు మాత్రం "టార్! టార్! టార్! అని అరవటం మానలేదు. మాధవుడు తన దగ్గరున్న పదిరూపాయలూ చూపి "దస్! దస్! దస్" అన్నాడు. కాని ఆకప్పలు మాత్రం "టార్ టార్! టార్!" అనే అన్నాయి. మాధవునికి కోపము వచ్చి, "ఓ వెఱ్ఱికప్పల్లారా! మీకు బుద్ధిలేదు. నేని రూపాయిలను ఒక టొకటే మీదగ్గరకు విసుర్తాను. అవి పదో, ఎనిమిదో సరిగ్గా లెక్క పెట్టి నాకి చ్చెయ్యండని" ఆ పది రూపాయలను ఒక టొకటే ఆ కొలనులోకి విసిరేశాడు.

కప్పలు నీటిలో మునిగి పోయాయి. కొంచెం సేపటికి తిరిగి పైకి వచ్చాయి. మళ్ళీ "టార్! టార్! టార్" అని అరిచేయి. మాధవుడికి కోపం హెచ్చింది. "ఈమూర్ఖులకు చదువురాదు. ఎనిమిది కంటె ఎక్కువ లెక్క పెట్ట



గు రు భ క్తి

బాలలూ! మీకో చక్కని కథ చెప్తాను వినండి. పూర్వం మనదేశంలో నారాయణ అనే ఒక గొప్ప శిల్పి ఉండేవాడు. అతడెంత గొప్పవాడో తెలుసా! అతడు చెక్కి రంగులేసిన బొమ్మను విదేశీయులు లక్ష రూపాయలకు ఎక్కువగా కొనేవారు. అతనికో శిష్యుడుండేవాడు. వాడిపేరు శంకరం. శంకరానికి గురువుగారంటే ఎంతో భక్తి. శంకరం ఆ ఖరకు గురువు గారికి తన ప్రాణాన్ని సైతం అర్పించటానికి సిద్ధంగావుండేవాడు. నారాయణకు కూడా శంకరం అంటే ఎంతో ప్రేమ.

ఒక నాడు గురువు గారయిన నారాయణ చక్కని బొమ్మ నొకదానిని చెక్కి, యింటికి నాల్గవ అంతస్తు పైనుంచి రంగు వేస్తున్నాడు. ఆపై భాగాన యింటికి పిట్టగోడలు లేవు. శంకరం దావునే నిల్చొనిగురువుగారిశిల్పనైపుణ్యాన్ని పరీక్షిస్తున్నాడు. బొమ్మకు రంగు వేయటం పూర్తిఅయిన తరువాత దానిని ఒక్కసారి నిలువెల్లా పరీక్షించాడు. ఆబొమ్మ ఒక స్త్రీ మూర్తిది. చాలా చక్కగా చేసి రంగులు వేశాడు. బొమ్మ, బొమ్మకు వేసిన రంగులు బాగున్నయో, లేవో, నని పరీక్ష చేయాలనిపించింది.

బాలలూ! మీకు తెలుసో, తెలియదో కాని, శిల్పకారులెప్పుడూ ఒకశిల్పాన్ని చేసినపుడు బాగుందో లేదో చూసుకోటానికి దాన్నికంటికి దగ్గరగా నొకసారి దూరంగా ఒకసారి పరీక్షిస్తారు. అట్లా చేసినందువల్ల దానిలో ఉన్న లోపాలు తెలుస్తాయి.

అట్లాగే నారాయణ కూడా బొమ్మకు చాలా దగ్గరగా నిల్చొని చూశాడు. నారాయణ చిత్రించిన బొమ్మలో కూడా లోపాలుండటమే. దూరంగా నిలుచొని చూడటానికి మెల్ల మెల్లగా వెనక్కి నడవటం ప్రారంభించాడు. బొమ్మకు దూరంగా వెళ్లుతున్నకొద్దీ బొమ్మ చాలా

రచన:

శ్రీ పసుమర్తి సీతారామయ్య

లేరు. వీళ్ళతో వాదించడం కాలయాపనం. అవ్వ నాకోసం కని పెట్టుకుంటుంద'' నుకున్నాడు. అపుడాతడు ''బాబుల్లారా! మీకీ జన్మలో లెక్కెట్టం చేతకాదు. నాడబ్బు నాకు పారెయ్యండి'' అన్నాడు.

ఆ కప్పలు ''టాక్! టాక్! టాక్!'' అన్నాయి. మాధవుడు ఏడ్పు ప్రారంభించేడు. కాని అతనికి డబ్బు మాత్రం తిరిగి రాలేదు.

కథ కంచికి, మనం యింటికి.

★

మనోహరంగా కనపడుతున్నది. చూస్తూచూస్తూ బొమ్మ అందానికి తన్మయుడైపోతూ వెనక్కి చూడకుండానే మామూలుగా నడక సాగిస్తున్నాడు. అంతస్తు చివరకు సమీపించింది కూడా తోచలేదు. శంకరం గురువుగారి ఆనందాన్ని గమనిస్తూ నిలుచున్నాడు. వెంటనే శంకరాని కొక ఆలోచన కలిగింది. "గురువు గారట్లా వెనక్కి నడుస్తూ పిట్ట గోడలేకుండా నున్న చివర సమీపిస్తున్నారే. ఆనందంతో యింకా వెనక్కి నడుస్తున్నారే, పడిపోతారేమో" నని.

గురువుగారు వెనక్కి నడుస్తూనే ఇక అంచు బారెడు దూరం ఉండగా కూడా నడుస్తున్నాడు. గురువుగారిని రక్షించవలసిన బాధ్యత శంకరంపై పడింది. ఏం చేదామా అని ఆలోచించసాగాడు. "పెద్దగా ముందుకు రమ్మని అరుద్దామా! ఖంగారుపడి వెనక్కి అడుగేసి క్రింద పడిపోతారేమో.'' 'పోనీ తను పోయి పట్టుకుంటే! గాభరా పడి వెనక్కి విరుచుకు పడితనను కూడా పడేస్తారేమో! అప్పుడు తన ప్రాణానికి కూడా మోసం వస్తుంది. అట్లా కాదు, తన ప్రాణాన్ని రక్షించుకోవాలి. గురువుగారిని రక్షించాలి! ఇలా ఆలోచించే టప్పటికి గురువుగారు మరింత దగ్గిరికి సమీపించారు.

గత్యంతరం లేక ఆలోచిస్తుంటే అక్కడ ఒరంగు సీసావుంది. దాని రంగు నీళ్లతో కడిగితే పోతుంది. దాన్ని బొమ్మపై చల్లుదాము. ఏమైనా కానియ్ అనుకునే టప్పటికి గురువుగారు మరింత దగ్గరికి సమీపించారు. ఇంకొక్క అడుగు వెనక్కి వేస్తే గురువుగారు తనకు దక్కరని వుపేక్షించకుండా ధైర్యం చేసి బొమ్మపై రంగు పోశాడు.

గురువుగారి కండ్ల కొక మేఘం అడ్డపడ్డట్లయింది. శిష్యునిపై కోపం పట్టలేనంతగా వచ్చింది. వెంటనే ముందు కురికాడు. శంకరం ఆనంద పరవశుడైపోయినాడు. గురువుగారికి కోపం ఆగక కారణం కూడా ఆలోచించకుండా బడితె ఒకటి తీసుకొని శంకరాన్ని చావ మోదటం మొదలు పెట్టాడు. కాని శంకరం దుఃఖించటం లేదు. నవ్వుతున్నాడు. చావ మోది మోది గురువుగారి చేతులు నెప్పి పుట్టినయి. బడిత విరిగింది. కాని శంకరం నవ్వుతున్నాడు, ముందు తను పడే బాధ గుర్తించకుండా. గురువుగారికి విసుగెత్తి "ఓరీ వెధవా! నీది శరీరం కాదుటరా! బండ రాయా! ఎన్ని బాదినా ఏడవవేమిరా! అన్నాడు. కాని శంకరం ఆనందంగా "మోదండి గురువుగారు'' అన్నాడు.

శంకరం బాధచే మంచం పట్టాడు. గురువుగారికి శంకరంపై ఉండే మమకారం వల్ల "ఒరే! శంకరం! నువ్వు దానిపై రంగెందుకు పోయాలి. నాచే దెబ్బలెందుకు తినాలి'' అన్నాడు ప్రేమ పూర్వకంగా.

శంకరం "గురువుగారూ! మీరు వెనక్కి నడుస్తూ పిట్ట గోడ లేని అంచు దగ్గిర కెళ్ళారు. ఆ ఆనందంలో పైనుండి క్రిందకు పడిపోతారేమోనని చేశానుఆపని! అన్నాడు.

గురువు గారు నిజం తెలుసుకొని కారణం తెలియకుండా, ప్రాణాః రక్షించటానికి పూనుకున్న తన శిష్యుని యుక్తాయుక్త విచక్షణ లేకుండా తొందర పడి చావ మోదినందుకు విచారించాడు. శంకరం యొక్క నిర్మల మైన గురు. భక్తికి, శంకరం చేసిన ఉపాయానికి మెచ్చుకున్నాడు. బొమ్మపైపోసిన రంగును నీళ్లతో కడగగా బొమ్మ పూర్వ రూపం ఏర్పడింది.

కథ కంచికి - మనం యింటికి.

★

డైరీ

(3-వ పేజీ తరువాయి)

—నేపాల్ మంత్రివర్గపు తగవుల విషయమై ఉభయ పక్షాల నాయకులూ ఢిల్లీలో పండిట్ నెహ్రూతో సమాలోచనలు జరిపారు.

—పాకిస్తాన్‌లో భారతీయుల్ల వ్యాపార సంస్థలలో ఏ కొద్దో తప్ప మిగతా అన్నిటినీ ప్రభుత్వం వశపరుచుకున్నట్లు స్టేట్ మంత్రి జైన్ పార్లమెంట్‌లో చెప్పారు. పశ్చిమ పాకిస్తాన్‌కి మహమ్మదీయేతర శరణార్థు లెవరూ తిరిగి పోలేదనికూడా చెప్పారు.

—ఆహారధాన్యం సప్లైవిషయమై అమెరిన్ కాంగ్రెస్‌లో సెనేట్ బిల్లుకంటె కింబెటివ్ హౌస్ బిల్లు తమకు నచ్చిందని పండిట్ నెహ్రూ పార్లమెంట్‌లో చెప్పారు. ఈ బిల్లులలో రాజకీయపు షరతు లేవీ విధించబడలేదని తమ అభిప్రాయం కూడా తెలిపారు.

—50 వేల టన్నుల గోధుమ కొనుబడికి భారతదేశం రష్యాతో ఒడంబడిక చేసుకుందనీ, గోధుమ అప్పుడే ఓడల కెక్కించబడిందనీ నెహ్రూ పార్లమెంట్‌లో ప్రకటించారు.

—భారతదేశంలో వ్యావసాయికాభివృద్ధి ప్రణాళిక ఎలా సాగుతున్నదీ పరిశీలించడానికి ప్రపంచబాంక్ ప్రతినిధు లిద్దరు బయలుదేరారు.

—విద్యాలయాల్లో ప్రవేశానికీ, ఉద్యోగ నియామకానికీ కులనిష్పత్తి విధానం రద్దుపరచబడిందని ముఖ్యమంత్రి కుమారస్వామి రాజా ప్రకటించారు.

—ఉత్తరప్రదేశ్ జమీందారీ రద్దుబిల్లు రాజ్యాంగ నియమవిరుద్ధం కాదని అలహాబాద్ హైకోర్టు నిర్ణయించింది.

—యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియమాల సవరణలు ఢిల్లీలో వివరించబడ్డాయి.

—బాంక్ ఉద్యోగుల తగవును సామరస్య సంఘంవల్ల పరిష్కరించడానికి ప్రభుత్వం, యజమానులు, ఉద్యోగులప్రతినిధులు ఒప్పందం చేసుకున్నారు.

శుక్రవారం, మే 11:

—పెకింగ్ ప్రభుత్వం కొరియాయుద్ధం విషయమై శాంతి కెట్టి సూచనలు చెయ్యబోదని భారత రాయబారి పణికర్ ప్రధాని నెహ్రూకు తెలియపరిచినట్లు పెకింగ్ వార్త.

—కొరియాలో శాంతి స్థాపింపబడిన తరవాతనేగాని ఫార్మోజా సమస్య విషయమై బ్రిటిష్‌ప్రభుత్వం ఏమీ చేయబోదని మంత్రి మారిసన్ బ్రిటిష్ పార్లమెంట్‌లో ప్రకటించాడు.

—సోమనాథ దేవాలయ గర్భగుడిలో రిపబ్లిక్ అధ్యక్షులు డా॥ రాజేంద్రప్రసాద్ జ్యోతిర్లింగ ప్రతిష్ఠా మహోత్సవం జరిపారు.

—వ్యావసాయికశాస్త్ర పరిశోధకసంస్థవారు వ్యవసాయాభివృద్ధి నిమిత్తం "కర్షక సైన్యం" నిర్మించబడాలని సూచించారు.

—భారతదేశంలో రహదారుల అభివృద్ధి నిమిత్తం కేంద్రప్రభుత్వ ఆర్థికస్థాయీ సంస్థ రు 4 కోట్ల 96 లక్షలు మంజూరు చేసింది.

శనివారం, మే 12:

—అమెరికన్ రక్షణ శాఖామంత్రి జనరల్ మార్షల్ కాంగ్రెస్ విచారణ

సంఘంలో మాట్లాడుతూ, చీనా సైన్యాలను జేపరతుగా లొంగిపోవాలని కోరడం లేదని చెప్పారు.

—భారతదేశం ఈ సంవత్సరం ఇప్పటికి పదిదేశాలలో 40 లక్షల టన్నుల ధాన్యాన్ని కొన్నట్లు తేలింది.

—రాజ్యాంగ నిబంధనల ప్రథమ సవరణ శాసనాన్ని పండిట్ నెహ్రూ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు.

—ప్రపంచ సంస్కృత భాషాపరిషత్తునొకదానిని స్థాపించాలని సోమనాథ దేవాలయంవద్ద సమావేశమైన సంస్కృతభాషా పరిషత్తు నిర్ణయించింది.

—ధాన్యసేకరణ నిమిత్తం మద్రాసు ప్రభుత్వం కొత్త ఉత్తరువు ప్రకటించింది.

ఆదివారం, మే 13:

—పర్షియన్ ప్రధాని డా॥ ముసాదిక్ ప్రాణభయంతో పార్లమెంట్ భవనంలో శరణు తీసుకున్నాడు.

—కృపలానీ, టండన్‌గార్ల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు ప్రకటించబడినాయి. ★

★ అదీ - ఇదీ ★

రష్యాలో వాతావరణం:

రష్యాలో జీవితపరిస్థితులు చూస్తే అంతా ప్రశాంతంగా జరిగిపోతున్నట్టు తోస్తుంది. ప్రపంచయుద్ధం రాక తప్పదని అనుకొంటున్నట్టుగాని, అందుకు తయారవుతున్నట్టుగాని కనిపించడంలేదు. విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు, నీటిపారుదల ప్రాజెక్టులు బ్రహ్మాండమైనవి తయారవుతున్నాయి. వీటివలన రష్యాలో వ్యవసాయ క్షేత్రాల వైశాల్యం పెరగడమే కాకుండా సోవియెట్ వ్యవసాయం యావత్తూ విప్లవాత్మకమైన మార్పులు చెందుతున్నది; వ్యవసాయ క్షేత్రాలను పునర్వర్గీకరించడం, కొత్త భవనాలు నిర్మించడంద్వారా వ్యవసాయాన్ని ఒక యాంత్రిక పరిశ్రమగా నాగరీకరిస్తున్నారు. ప్రజోపయోగకరములైన వస్తువుల ఉత్పత్తికూడా పెరుగుతున్నట్టు స్పష్టమైన నిదర్శనాలున్నాయి. 1947 తరవాత నాలుగో సారిగా, ఇటీవలే చిల్లరధరలు తగ్గించబడ్డాయి. అంతమాత్రాన ఆయుధాలకు చాలా ధనం ఖర్చుచెయ్యడంలేదని కాదు; కాని 1938-40 సంవత్సరాలలో వలె ప్రజావసర వస్తూత్పత్తిని, జీవన స్థాయిని దెబ్బ తీసేంతగా పునరాయుధీకరణం జరుగుతోందనటానికి నిదర్శనాలు లేవు.

(న్యూస్టేట్స్‌మన్, ఏప్రిల్ 21-అలెగ్జాండర్ వెర్త్.)

గ్రంథస్వీకారం

ప్రాగ్జ్యోతి

రేడియో నాటికలు; రచన: "హితశ్రీ"; వెల 1-4-0. దొరకుచోటు: మంజువాణీ ప్రెస్, ఏలూరు.

చాక్‌లెట్

పిల్లల విజ్ఞాన కథల సంపుటి; రచన: బి. ఎల్. దేశపాండే; వెల 0-4-0; దొరకుచోటు: ది మోడరన్ న్యూస్ ఏజన్సీ, బిసెంట్‌రోడ్, గవర్నరుపేట, విజయవాడ-2.

వెండిపూవులు

పద్యసంపుటి; రచన: చెరుకూరి కాశీహ స్తీశ్వరశర్మ; వెల 0-8-0; పావనప్రెస్, బందరు.

కవిగంగన్న-గంగరామ:

పద్యసంపుటి; కవి-గంగాధర్; వెల 0-8-0; దొరకుచోటు: 893, నాంపల్లి, హైద్రాబాద్, లేక బాపూజీ జనరల్ స్టోర్స్, నారాయణగూడా, హైద్రాబాదు.

పునస్సంధానము:

పద్యకావ్యం; కవి-పి. హనుమయ్య; దొరకుచోటు: పి. హనుమయ్య, పండరిపురం, గుంటూరు.

ఆంధ్రమహిళ:

మే 1951 7వ జన్మదిన సంచిక; వెల 1-8-0; పది దాకా కథలు, పద్యాలు, వైజ్ఞానిక విషయాలు చాలా వుండి, చక్కని ముఖచిత్రంతో ఆకర్షణీయంగా వుంది. ★

కౌంట్ ఆఫ్ మాంట్‌క్రిస్టో

(7-వ పేజీ తరువాయి)

చేరినట్లు చెప్పుకునేవారు. అసలు రోమ్ నగర పరిసరాల్లో దొంగల బాధ ఎన్నడూ పోలేదు. ఆ దొంగలకి అప్పుడప్పుడు నాయకుడు లేకుండా పోవడం కద్దు. నాయకుడైనవాడు దొరికితే దొంగల గుంపులి కెన్నడూ లోటులేదు.

"నేపుల్స్‌లో యుద్ధం సాగించి, తరిమితే పారిపోయి వచ్చిన కకుమేటో ఇక్కడ చేరి అందర్నీ కూడ గట్టాడు. ఆ రోజుల్లో ఆ చుట్టుపట్ల నగరాల్లో అనేకమంది యువకులు మాయమై పోయేవారు. ఇలా మాయమవడం మొట్టమొదట అంతగా ఎవర్నీ బాధించలేదు. వాళ్లు వచ్చి కకుమేటో దండులో చేరే వారు. ఆతరవాత అతని పేరు లోకమంతా మోగిపోయింది. అతన్నిగురించి కథలు కథలుగా చెప్పుకునేవారు. అతని క్రౌర్యం, నిర్దాక్షిణ్యం, సాహసం విని అందరూ హడిలిపోయేవారు.

"లూగీ, థెరిసా నిత్యం ఈ కథలే చెప్పుకునేవారు. థెరిసా ఈ కథలు విని గజగజలాడిపోయేది. కాని వాంపా నవ్వుతూ, తన గురికి పేరుతెచ్చిపెట్టిన తుపాకీని దువ్వుతూ, ఆమెకి ధైర్యం చెప్పే వాడు. అప్పటికీ ఆమెకి భయంపోకపోతే, ఏ కొమ్మమీదనో ఉన్న కాకిని చూపించి గురిచూసి కొట్టేవాడు. కాకి చచ్చి పడిపోయేది. తనకి గురి ఉన్నంతవరకూ ఆమె భయపడనక్కరలేదని చెప్పే వాడు. అలా రోజులు గడిచిపోయేవి. ఇద్దరూ చివరికి పెళ్లిచేసుకో డానికి నిర్ణయించుకున్నారు. అప్పటికి వాంపాకి ఇరవైయేళ్లు, థెరిసాకి పందొమ్మిదేళ్లు ఉన్నాయి. ఒకనాడు వాళ్లిద్దరూ కూర్చుని కబుర్లు చెప్పుకుంటుండగా రెండుమూడుసార్లు తుపాకి చప్పుడు వినపడింది. అకస్మాత్తుగా ఒక మనిషి అడవివైపునించి పరుగెత్తు కుంటూ వాళ్లదగ్గరకు వచ్చాడు. 'నన్ను వెంటాడుతున్నారు. నన్ను దాచండి. రక్షించండి' అంటూ అరిచాడు. వీడు దొంగ అని వాళ్ళిద్దరికీ తెలుసును. రోమన్లలో దొంగలకీ, రైతులకీ చిత్రమైన దోస్తీ ఉంది. ఒకరికొక రెప్పుడూ సహాయపడుతారు. వాంపా మారు మాట చెప్పకుండా తన గుహాద్వారందగ్గర రాయి ఒత్తిగించి లోపల దాక్కోమని దొంగని పంపాడు. తరవాత మళ్లీ రాతితో ద్వారం మూసేసి థెరిసావద్దకువెళ్లి పక్కని కూర్చున్నాడు. ఇంత లోనే అడవిలోనించి నలుగురు పోలీసులు గుర్రాలపైని వచ్చారు. వారి చేతుల్లో పెద్ద తుపాకులున్నాయి. ముగ్గురు పారిపోయిన వాడికోసం వెతుకుతు న్నట్లున్నారు. నాలుగోవాడు మరొక దొంగని మెడపట్టుకుని లాక్కొస్తున్నాడు. కూర్చున్న ఇద్దరినీ చూసి పై ముగ్గురూ వచ్చి అడిగారు. వాంపా ఎవరినీ చూడలే దన్నాడు. 'అరే! వాడు దొంగలందరికీ నాయకుడు. వాడే పారిపోయాడే' అన్నాడు ఒకడు.

"'ఎవరు? కకుమేటో మాటేనా?" అన్నారు వాంపా, థెరిసా లిద్దరూ ఒక్కసారిగా.

"'అవును' అన్నాడతను. 'వాణ్ని పట్టుకుంటే వెయ్యి రోమన్ క్రౌన్లు బహుమతి. నువ్వు పట్టుకుని ఉన్నట్లయితే నీకు అయిదువందలు, నాకు అయిదువందలు వచ్చేది.' ఇద్దరూ ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు. అడిగినతనికి మళ్ళీ ఆశ కలిగింది. అయిదువందల క్రౌన్లు అంటే మూడువేల ఫ్రాంకులు. కొత్తగా పెళ్లిచేసుకునే దంపతులికి అది మహాభాగ్య మన్నమాట.

"వాంపా అన్నాడు 'నిజమే. చిక్కే మరి. కాని పాపం నేను చూడలేదు వాణ్ని.'

"నలుగురూ ఆచోటంతా వెతికివెతికి విసుగెత్తి చివరికి వెళ్లి పోయారు. అప్పుడు వాంపా రాయితీసి కకుమేటోని విడిచి పెట్టాడు. అతను వీళ్లు మాట్లాడినదంతా రాతివెనకనించి విన్నాడు. తన్ని విడిచిపెట్టకూడదని ఇద్దరూ పట్టుదలతో ఉండడం కని పెట్టాడు. తన జేబులోనించి ఒక పర్సుతీసి వాళ్ల కిచ్చాడు. పర్సు నిండా బంగారునాణేలున్నాయి. వాంపా నిరాకరించాడు. థెరిసాకిమాత్రం కన్నులుమిరుమిట్లు గొలిపాయి. ఇంత బంగారంతో ఎంత చక్కని గౌన్లు కొనుక్కోవచ్చునో, ఎన్ని నగలు చేయించు కోవచ్చునో ఊహించుకుని మురిసిపోయింది.

"కకుమేటో జిత్తులమారి కూడా. అసలు దొంగ కావలసిన వాడు కాడు. తాచుపామై పుట్టవలసినవాడు. థెరిసా అందం చూసేసరికి అతనికి భ్రమపుట్టింది. ఆమె పొందుకోసం ఎంత సాహ సానికైనా వెనుదియ్యరాదనుకున్నాడు. అడవిలోకి వెళ్లిపోతూ పదేపదే వెనక్కి తిరిగి ఆమెవంక చూస్తూ నడిచాడు. చాలరోజులు గడిచిపోయాయి. వాళ్లిద్దరికీ కకుమేటో మళ్లీ కనపడలేదు.

"అప్పటికి ఉత్సవాలు దగ్గిరపడ్డాయి. వాంపా ఎవరిదగ్గిర చాకిరీ చేస్తూన్నాడో, ఆకౌంట్ బ్రహ్మాండమైనవిందొకటి ఏర్పాటు చేసి, రోమ్‌నగరంలో పేరుగల వాళ్లందర్నీ ఆహ్వానించాడు. థెరి సాకి ఈ విందు చూడాలని కోరిక కలిగింది. లూగీ పరిచారకుల్లో ఒకడి సహాయం అడిగాడు. విందుసమయంలో ఇద్దర్నీ నౌకర్లతో జతచెయ్యడానికి అత నొప్పుకున్నాడు. ఈవిందుని తన కూతురు కార్మెల్ కోసమే కౌంట్ ఏర్పాటుచేశాడు. అతనికి కూతురంటే తగని ప్రీతి. ఆమె సరిగ్గా థెరిసా ఈడుదే. అందచందాల్లో ఇద్దరూ సమానంగా ఉంటారు. విందురోజు సాయంకాలం థెరిసా తన కున్న దుస్తులన్నిటిలోకీ అందమైనది ఏరి తొడిగింది. చక్కని హారాలు వేసుకుంది. రోమన్ రైతులు ఉత్సవాల్లో ధరించే దుస్తుల్నే వాంపా తొడిగాడు. ఇద్దరూ కలిసి పరిచారకులమధ్య తిరుగు తున్నారు.

"కార్మెలా కూడా అద్భుతంగా అలంకరించుకుంది. ఆమె టోపీకి ముత్యాలు కుట్టిఉన్నాయి. తలలో వజ్రాలు తాపిన బంగారు పిన్నులు గుచ్చుకుంది. నడుముకు టర్కిష్ పట్టురుమాలు కట్టింది. ఇద్దరు చెలికత్తెల్ని కూడా తగినట్లు అలంకరించింది, యువతీ యువకులమధ్య స్వేచ్ఛ అంటే, ఇటలీలో ఉన్నంత మరే దేశంలోనూ ఉండదు. కార్మెలా నలుగురు రాజబంధువులైన యువ కుల్ని వెంటబెట్టుకుంది.

"నలుగురేసి యువతులు, యువకులు చేరి నృత్యం చెయ్యా లని కార్మెల్ కోరిక. అయితే తన జట్టులో ఒక యువతి లోట యింది. కార్మెలా చుట్టూ చూసింది. కాని తనమాదిరిగా దుస్తులు ధరించిన యువతి కనపడలేదు. అప్పుడామె తండ్రి థెరిసావంక వేలితో చూపాడు. థెరిసా లూగీ చెయ్యిపట్టుకుని తిరుగుతోంది.

"'ఆ అమ్మాయిని తీసుకురానా నాన్నా?' అని కార్మెలా అడిగింది.

"'ఏం ఎందుకు తీసుకు రాకూడదు? ఇది ఉత్సవాలసమయ మన్నమాట మరిచిపోయావా?' అన్నాడు తండ్రి.

"కార్మెలా తన పక్కనున్న ఒక యువకునితో రహస్యంగా చెప్పి థెరిసావంక చూపింది. యువకుడు సమ్మతి చూపి ఆమె వద్దకు వెళ్ళాడు. నృత్యానికి థెరిసాని ఆహ్వానించాడు. థెరిసా ఇది వినేసరికి ఆనందంతో పరవశమైపోయింది. ముఖం ఎర్రబడింది. లూగీ ముఖంలోకి చూసింది. ఆమె కోరికను లూగీ కాదనలేక పోయాడు. మెల్లిగా ఆమెచెయ్యి విడిచిపెట్టాడు. థెరిసా ఆయువ

కుని అనుసరించింది. వేగంగా కొట్టుకుంటున్న గుండెలతో భాగ్యవంతుల మధ్యకు థెరిసా వెళ్లింది. నృత్యకళపట్ల అభిమానం కలవారందరికీ ఆ నృత్యం నేత్రపర్వంగా ఉంది. కార్మెలాకీ ఆమెకీ చాల వ్యత్యాసం ఉంది. థెరిసా చలాకీగా ఉంటుంది. ఆ పట్టు దుస్తులు, నగలు, వజ్రాలు చూసేసరికి ఆమెకి తల తిరిగిపోయినట్లయింది.

"లూగీ ఇదంతా చూస్తున్నాడు. ఇదివరలో ఎన్నడూ తెలియని చిత్రమైన భావోద్రేకం అతనికి అనుభవమయింది. గుండెల్లో నొప్పివలె బయలుదేరి అది శరీరమంతటినీ కంపింపచేసింది. థెరిసా ఒక యువకుని చేతుల్లో ఒదిరి నృత్యంచేస్తుండగా ఆమె కదలికల్ని అతిశ్రద్ధగా పరిశీలించాడు. ఆమె ఆయువకుని ఆలింగనంలో పరవశమైపోతున్నప్పుడు, లూగీకి మూర్ఛ వచ్చినట్లయింది. వాళ్లిద్దరూ మాట్లాడుతున్నప్పుడు లూగీకి ప్రపంచమంతా గిరగిర తిరిగిపోతున్నట్లనిపించింది. అతనిలో అనేక ఆలోచనలు చెలరేగాయి. హత్య అనేభావం అతని చెవుల్లో గుసగుస లాడినట్లుంది. తన ఒళ్లు, తన మనస్సు తనవశం తప్పిపోతున్నాయని భయపడి ఒక చెట్టుకొమ్మ నానుకుని నిలబడ్డాడు. ఒక చెయ్యి కత్తి పిడిని బిగబట్టింది. మాటిమాటికీ కత్తి ఒరలోనుంచి పైకి వస్తోంది. లూగీ అసూయతో అంధుడైపోయాడు. థెరిసా దురాశ అతనికి తెలుసును. ఆమె కోర్కెలు అతనికి తెలుసును. ఆమె చంచల ప్రవృత్తి అతనికి తెలుసును. తన చేతులనుంచి ఆమె జారిపోతుందని భయపడ్డాడు.

"మొదట జంకుతూ, భయపడుతూ వచ్చిన థెరిసా క్రమంగా స్థైర్యం కోలుకుంది. థెరిసా అందగత్తెమాత్రమే కాదు. ఆమె నడకలోనూ, ప్రతి భంగిమలోనూ సొగసుంది. ఆమెలో ఒయ్యారం ఉట్టిపడుతుంది. అవి తెచ్చిపెట్టుకున్నవి కావు. తెచ్చిపెట్టుకున్న సొగసుకంటె, ఆకర్షణీయమైన సహజవిన్యాసాలు. నృత్యంలో అందరిచూపులూ ఆమెపైనే ఉన్నాయి. అందరూ ఆమెనే స్తుతించారు. కార్మెలా భాగ్యభోగాలపట్ల థెరిసాకి అసూయ ఉన్నమాట నిజమే. కాని థెరిసా అందచందాలపట్ల కార్మెలాకి అసూయ బయలుదేరింది. నృత్యం అనంతరం ఆ యువకుడే ఆమెను చెయ్యిపట్టుకుని తిరిగి లూగీవద్దకు నడిపించుకు వెళ్లాడు. నృత్యం చేస్తున్నప్పుడు రెండుమూడుసార్లు థెరిసా లూగీ వంక చూసింది. అతనిముఖం పాలిపోయినట్లు, అతను ఉద్రేకానికి లోబడినట్లు ఆమె గమనించింది. ఒకసారి ఒరలోనుంచి పైకి వచ్చిన అతన్నికత్తికూడా ఆమె కళ్లలో తీక్షణంగా మెరిసింది. అందువల్ల ఆమె భయపడుతూ, వణుకుతూ మళ్లీ ప్రియుని చెయ్యి అందుకుంది. నృత్యం అద్భుతంగాఉందని అతిథులంతా అన్నారు. మరొకసారి నృత్యం చెయ్యాలని కార్మెలాను అర్థించారు. ఆమెకి తప్ప అందరికీ అది ఇష్టమే. ఆమె తండ్రి ఆమెను బ్రతిమాలాడు. ఆ యువకుడే మళ్లీ థెరిసాకోసం వెతికాడు. కాని ఆమె కనపడలేదు. అది లూగీకికూడా ఇష్టంలేదు. అందువల్ల కొంత ఆమెను ఒప్పించీ, కొంత బలవంతంపైనా ఆమె నక్కడనించి తీసుకుపోయాడు. థెరిసాకి ఇష్టం లేకపోయినా అతనిముఖం చూసి, అతనిలో ఏదో విచిత్రమై మార్పున్నట్లు గ్రహించి వెళ్లిపోడానికి ఒప్పుకుంది. అప్పుడతని కంఠస్వరంకూడా కంపిస్తోంది. ఆమెలోకూడా ఏదో తెలియని విచిత్రమైన భావం తోచింది. తనవల్ల ఏదో తప్పుందనీ, లూగీ నిరసించడంలో తప్పు లేదనీ ఆమెకి తోచింది. కాని లూగీ సాయంకాలంవరకూ ఒక్క మాటకూడా పలకలేదు. ఆమె కిది ఆశ్చర్యమయింది. రాత్రిపడగానే అతిథులందరూ సావిడిలో చేరారు. థెరిసాని ఆమె ఇంటివద్ద దిగబెట్టి లూగీ ఇలా అన్నాడు:

'థెరిసా, కార్మెలాతో కలిసి నృత్యం చేసినప్పుడు నువ్వు మనస్సులో ఏమనుకున్నావ్?'

"దాపరికంలేని సహజధోరణిలో ఆమె ఇలా చెప్పింది. 'ఆమె దుస్తుల్ని ధరించడానికి నా జీవితంలో సగం ధారపొయ్యవచ్చుననుకున్నాను.'

" 'ఆ యువకు డేమన్నాడు నీతో?'

" 'అదే నిజంగా కోరుకుంటే, నా నోట ఒక్కమాట చాలు నన్నాడు.'

" 'అవును అత నన్నది. నిజం. నిజంగా నువ్వు అంతగా కోరుకుంటున్నావా?'"

"'అవును'

"'అయితే అది నీకు లభిస్తుంది' అన్నాడు లూగీ.

"థెరిసా ఆశ్చర్యపడింది. అతని ముఖంలోకి చూసింది. అతని గంభీరభావం ఆమెకు భయం కలిగించింది. ఆమె నోరు కట్టుపడిపోయింది. లూగీ వెళ్లిపోతుండగా అతన్ని తదేకంగా చూసింది. అతను చీకటిలో మాయమై పోగానే ఆమె లోపలికి వెళ్లి పోయింది.

"ఆరాత్రి కార్మెలా తండ్రి, కౌంట్ సెంట్ ఫెలిప్ ఇంట్లో ఒక దుర్ఘటన జరిగింది. నౌకర్ల అశ్రద్ధవల్ల ఒక గదిలో దీపాలు ఆర్పబడలేదు. కార్మెలా గది ప్రక్కనే ఇంటికి నిప్పంటుకుంది. మంటలుచూసి కార్మెలా పడకలోనుంచి ఒక్క ఉదుటున లేచింది. ఒక దుప్పటి చుట్టబెట్టుకుని పారిపోడానికి ప్రయత్నించింది. కాని ద్వారంలో మంటలు లేస్తున్నాయి. గదిలోకివచ్చి సహాయం కోసం కేకలు పెట్టింది. అప్పుడు హఠాత్తుగా ఇరవై అడుగుల ఎత్తున్న కిటికీ తెరుచుకుంది. అందులోనుంచి ఒక రైతుదూకి వచ్చాడు. ఆమెనెత్తి ఒకచేతితో పొదివి పట్టుకుని తీసుకుపోయి మంటలనుంచి రక్షించాడు. ఆమెకు స్మృతివచ్చేసరికి తండ్రి ప్రక్కనున్నాడు. నౌకర్లు చుట్టూచేరి పరిచర్యలు చేస్తున్నారు. భవనం ఒక పెడంతా కాలిపోయింది. కాని కార్మెలా రక్షించబడినందువల్ల ఎవరూ లక్ష్యపెట్టలేదు. ఆమె నెవరు రక్షించారో అతనికోసం చుట్టూ వెతికారు. కాని కనపడలేదు. ఎవ్వరూ అతన్ని చూడ లేరు. భయంలో కార్మెలా అత నెవరో గుర్తుపట్టలేదు.

"ఆమరునాడు లూగీ థెరిసాలు మామూలుచోటికివచ్చి కూర్చున్నారు. లూగీముందు వచ్చాడు. అతని ఉత్సాహానికి మేర లేకుండా ఉంది. ముందు సాయంకాలం జరిగినదంతా అతను మరిచిపోయి నట్టున్నాడు. ఆమెను చెయ్యిపుచ్చుకుని గుహవద్దకు నడిపించుకు వెళ్లాడు. అక్కడ ఆగి ఇలా అన్నాడు: 'థెరిసా, నిన్న సాయంకాలం నువ్వన్నమాట జ్ఞాపకం ఉందా? కార్మెలా ధరించిన దుస్తులకోసం జీవితం అంతా ధారపోస్తా నన్నావు?'

"'అవును జ్ఞాపకం ఉంది. కాని అదొక పిచ్చిలో అన్నానంతే' అంది థెరిసా. కాని ఆమె ఆశ్చర్యపడింది అతన్ని చూసి.

"'తరవాత నేను నీకు మాటిచ్చాను, నీకు లభిస్తుందని' అన్నాడు లూగీ.

"'నిజమే,' అంది థెరిసా మరింత ఆశ్చర్యపడి. కాని 'సంతోషపెట్టడానికి ఊరికే అన్నావా మాట' అంది.

"'లేదు' అన్నాడు లూగీ. 'నీకు నిజంగానే ఇస్తానన్నాను. గుహలో కెళ్లి అది తొడుక్కుని రా' అన్నాడు. అతని ముఖంలో గర్వం ఉట్టిపడుతోంది. రాయి తొలగించి గుహలోకి

దారిచేశాడు. గుహలో రెండు కొవ్వొత్తి దీపాలున్నాయి. ఎదురుగా పెద్ద అద్దం ఒకటుంది. లూగీ స్వయంగా తయారుచేసిన ఒక మోటు మేజామీద ముత్యాలహారం, వజ్రాలు తాపిన బంగారు పిన్నులు, పక్కనే పట్టుదుస్తులు ఉన్నాయి.

"థెరిసా సంతోషంతో ఒక వెర్రికేక పెట్టింది. అదెలా తీసుకువచ్చాడో కూడా అడక్కుండా లోపలికి పరిగెత్తింది. గబగబా ఆదుస్తులు ధరించింది.

"ఇంతలో అతనికి గుర్రాల గిట్టల చప్పుళ్లు వినవచ్చాయి. గుహద్వారం మూసివేసి ఒక గుట్ట నెక్కి చూశాడు. దగ్గరలోనే ఒక రౌతు ఒక చోట నిలబడి దారి ఏదన్నట్లు యోచిస్తున్నాడు. లూగీని చూడగానే అతడు గుర్రాన్ని అదిల్చి సమీపించాడు. టివోలీ వెడుతూ అతను దారితప్పాడు. లూగీ అతనికి దారి చెప్పాడు. కాని ఆదారి రెండుఫర్లాంగుల తరవాత మూడు దిక్కులుగా చీలినందువల్ల అంతవరకూ వచ్చి చూపించమని అతను లూగీని కోరాడు. ఇద్దరూ కలిసి అంతదూరం వెళ్లాక లూగీ దారి చూపించాడు. అప్పుడా రౌతు మహారాజ ఠీవితో చెయ్యిచాపి 'ఇదిగో ఇది తీసుకో' అని చిల్లర కొంత ఇవ్వచూపాడు. లూగీ అది చూసి, 'నేను సహాయం చేస్తాను కాని డబ్బు తీసుకోను' అన్నాడు.

"'సరే పోనీ ఈ బహుమతి తీసుకో. ఇవి బంగారు పిన్నులు. నీ భార్య కియ్యి' అన్నాడు రౌతు.

"'అయితే మీరీ చురకత్తి తీసుకోండి. ఇటువంటిది మీకు సామాన్యంగా దొరకదు' అని లూగీ కత్తి ఒకటి తీసి రౌతు కిచ్చాడు. రౌతు అది తీసుకుని 'అయితే నేనే నీకు ఋణపడుతున్నాను. దీని విలువ బంగారు పిన్నులకంటె చాలా హెచ్చు' అన్నాడు.

"'వర్తకుడికైతే అది కావచ్చును. కాని ఇది నేను స్వయంగా తయారుచేశాను.' అన్నాడు లూగీ.

"'నీ పేరేమిటి?' అన్నాడు రౌతు.

"'లూగీ వాంపా' అన్నాడు గర్వంతో. 'మీ పేరు?' అని తిరిగి ప్రశ్న వేశాడు.

"'నన్ను సింద్‌బాద్ అంటారు' అన్నాడు రౌతు."

ఈ మాటవినేసరికి ఫ్రాంజ్ ఉలిక్కిపడ్డాడు. ఈ పేరు వినేసరికి అనేక విషయాలు అతనికి జ్ఞప్తికి వచ్చాయి. "సరే చెప్పుకుపోండి" అన్నాడు.

"వాంపా పిన్నులు జేబులో పెట్టుకుని మెల్లిగా నడిచి వెళ్లాడు. గుహ నూరడుగు లుండగా అతనికి కేకలు వినపడ్డాయి. తరవాత అతన్ని పేరుపెట్టి పిలిచినట్లు వినపడింది. కేకలు గుహ వైపునుంచే వినవస్తున్నాయి. తుపాకి ఎత్తి వాంపా పరుగెత్తాడు. గుహదగ్గర గుట్టెక్కి చుట్టూ చూశాడు. అడవివైపునుంచి కేకలు వస్తున్నాయి. ఎవరో ఒక వ్యక్తి థెరిసాను ఎత్తుకు పోతున్నట్లు చూశాడు. పరుగెత్తి పట్టుకోడం కష్ట మనుకున్నాడు వాంపా. తుపాకి నెత్తి గురిచూశాడు. క్షణం సేపు పరికించి మీట నొక్కాడు. పారిపోతున్న వ్యక్తి తక్కున ఆగిపోయాడు. అతని మోకాళ్లు వొంగిపోయాయి. థెరిసా చేతుల్లో ఉండగానే నేలమీద ఒరిగిపోయాడు. థెరిసా వెంటనే లేచి నిలబడింది. దుండగుడు గిలగిల్లాడుతున్నాడు. థెరిసా వాంపా వైపుకు పరుగెత్త నారంభించింది. కాని పది అడుగులు వచ్చేసరికి ఆమె కాళ్లు స్వాధీనం తప్పి కింద పడిపోయింది. వాంపా ఆమెవద్దకు పరుగెత్తుకు వెళ్లాడు. తుపాకి గుండు ఆమెకికూడా తగిలిందని భయపడ్డాడు. కాని ఆమెకి గాయం తగలలేదు. భయంవల్ల కాళ్లలో సత్తువపోయింది. ఆమెను బుజ్జగించి లూగీ దుండగునివంక చూశాడు. అతని కప్పుడే ప్రాణంపోయింది. దగ్గరకువెళ్లి చూసేసరికి అతను కకుమేటో అని గుర్తుపట్టాడు. వాంపా రక్షించిన రోజు నించీ అతనికి థెరిసాపైన వాంఛ కలిగింది. ఏమైనాసరే ఆమెను పొందాలని ప్రతిజ్ఞ తీసుకున్నాడు. ఆనాటినుంచీ ఇద్దరినీ కకుమేటో కనిపెట్టి చూస్తున్నాడు. ఆమె ఒంటరిగా ఉన్న అదనుచూసి ఇప్పుడెత్తుకుపోడానికి ప్రయత్నించాడు. కాని వాంపా గురిచూసి అతన్ని కొట్టాడు. వాంపా థెరిసా వంక తిరిగి 'ఓ! ఆదుస్తు లప్పుడే వేసుకున్నావా? చక్కగా ఉంది. ఇప్పుడింక నేను నాదుస్తులు వేసుకోవాలి' అన్నాడు.

"కార్మెలా ఆ సాయంకాలం ధరించిన దుస్తుల్ని, నగల్ని ఇప్పుడు థెరిసా ధరించింది. కకుమేటోశవాన్నెత్తి వాంపా గుహలోకి తీసుకెళ్లాడు. థెరిసా గుహద్వారంవద్ద రాతిమీద కూర్చుంది. పావుగంటలో వాంపా గుహలోనుంచి వచ్చాడు. సాటిన్ కోటు, సిల్కు పంట్లాం, బంగారు బొత్తాములతో అతని రూపు మారిపోయింది. రెండు గడియారాలు జేబులలోనుండి వేలాడుతున్నాయి. బెల్ట్‌నంటి ఒక కత్తి వేలాడుతోంది. థెరిసా అతన్ని చూసి ఆశ్చర్యచకితురాలయింది. వాంపా కకుమేటో దుస్తులు తీసుకున్నాడు. సగర్వంగా నవ్వి ఆమెతో అన్నాడు: 'నేనింక ఏ వృత్తిలో ఉన్నా సరే నాతో వస్తావా?'

"'తప్పకుండా' అంది థెరిసా ఉత్సాహంతో.

"'ఎక్కడికి వెడితే అక్కడికి వస్తావా?'

"'నిప్పులో దూకమన్నా సరే' అంది థెరిసా.

"'అయితే రా అని ఆమె చెయ్యి అందుకున్నాడు. 'మనం ఇంక క్షణం జాప్యం చెయ్యకూడదు.'

"ఎక్కడికి తీసుకు వెడుతున్నాడనైనా అడక్కుండా ఆమె అతన్ననుసరించింది. ఇద్దరూ అడవిలోకి వెళ్లారు. గంటన్నరసేపు అడవిలో నడిచారు. అక్కడ ఎండి పోయిన ఏటి దారి కనపడింది. పరిసరాలు చూసి భయపడి థెరిసా అతన్నానుకుని నడిచింది. కొద్ది దూరం వెళ్లిన తరవాత హఠాత్తుగా ఒక మనిషి ఎదురైనాడు. 'ఆగండి. ఒక్కడుగు ముందుకి వేస్తే ప్రాణాలు పోతాయి జాగ్రత్త' అన్నాడు ఆ మనిషి.

"వాంపా నిర్లక్ష్యంతో చెయ్యి విదల్చి, 'ఏమిటి? తోడేళ్లు తోడేళ్లని తింటాయా ఎక్కడైనా' అన్నాడు. థెరిసా భయానికి మితి లేదు. అతన్ని అంటి పెట్టుకుని నిలబడింది.

"'ఎవరు మీరు?' అని అడిగాడు పహరా.

"'నేను లూగీ వాంపా. కౌంట్ సెంట్ ఫెలిష్ ఎస్టేటులో రైతుని. రక్కా బయాంకాలో మీ మిత్రులితో నేను మాట్లాడాలి.'

"'అయితే నా కూడా రా' అన్నాడు పహరా. 'లేదా దారి తెలిస్తే నువ్వొక్కడవే వెళ్లు.'

"వాంపా నిర్లక్ష్య భావంతో నవ్వి, థెరిసాను వెంటబెట్టుకుని నడిచాడు. పది నిమిషాల తరవాత ఒక చోట పహరా ఆగమన్నాడు. తను కూడా ఆగి, కాకి అరిచినట్లు మూడుసార్లు అరిచాడు. మళ్లీ అదేమాదిరి అరుపు జవాబుగా వినవచ్చింది.

"'మీరు వెళ్లండి' అన్నాడు పహరా. ఇద్దరూ ముందుకి వెళ్లారు. చెట్లపై దుబ్బులలోనించి తుపాకులు, కత్తులు చూసి థెరిసా వొణికిపోతోంది. రక్కా బయాంకా చేరగానే అక్కడ ఇరవైమంది దొంగలు కనపడ్డారు.

సోమనాథ దేవాలయ జ్యోతిర్లింగ పునఃప్రతిష్ఠ

(5-వ పేజీ తరువాయి)

ఈరీతిగా సోమనాథ దేవాలయాన్ని గుజరాత్ సుల్తానులు, మొగల్ పాదుషాలు ధ్వంసం చెయ్యడం, తిరిగి హిందువులు నిర్మించడం 18 వ శతాబ్దం వరకూ సాగింది. చివరిసారిగా అహల్యాబాయి హోల్కార్ కొద్దిదూరంలో ఒక దేవాలయాన్ని నిర్మించింది. అదే ఇంతవరకూ నామ మాత్రంగా నిలిచి ఉంది.

జునాగఢసంస్థానం 1947 నవంబరులో భారతదేశంలో చేరిన తరవాత సర్దార్ వల్లభాయ్ పటేల్ ఈఆలయాన్ని దర్శించి పునర్నిర్మించాలని సంకల్పించుకున్నారు. పూర్వశిథిలాలన్నిటినీ భారతప్రభుత్వం పరిశోధింపచేసింది. పూర్వ దేవాలయాలన్నీ ఈక్షేత్రంలోనే నిర్మించబడినట్లు నిరూపించబడింది. అరవై అయిదులక్షల రూపాయల ఖర్చుతో దేవాలయాన్ని పునర్నిర్మించడానికి నిర్ణయమయింది.

పూర్వశిథిలాలలో దొరికిన శిల్పాలను ఒక ప్రత్యేక ప్రదర్శనశాలలో పదిలపరిచి ఆ ప్రాంతమంతటినీ చదునుచేసి ఆలయ నిర్మాణం ప్రారంభించారు. పూర్వం గర్భగృహం సరిగ్గా ఎక్కడుండేదో, ఇప్పుడు అక్కడే గర్భగృహం నిర్మించబడింది. ఈ ఆవరణంతా రాజపుత్ర స్థానపు పాలరాతితో కట్టబడింది. జైపూర్ నల్లరాతితో ఆరున్నర అడుగులు ఎత్తున అరడుగుల తొమ్మిదంగుళాల వెడల్పున లింగం నిర్మించబడింది. ధ్వజమండపం నిర్మించబడేచోట ఇప్పుడు నందివిగ్రహం నిర్మించబడింది.

ఇక్కడ తొమ్మిది శిఖరాలు కలనూరడుగుల గోపురం నిర్మించడానికి యత్నం జరుగుతుంది. ఈ నిర్మాణం అంతా పూర్తయేసరికి పదేళ్ళు పట్టవచ్చును. రిపబ్లిక్ అధ్యక్షులు డా॥ రాజేంద్రప్రసాద్‌గారు శుక్రవారం మే 11 వ తేదీ పూర్వాహ్ణం 9 గంటల 47 నిమిషాలకు జ్యోతిర్లింగ ప్రతిష్ఠా మహోత్సవం జరిపారు. దీనితో పూర్వ హిందూ మతానురక్తి, దైవభక్తి, ఆధ్యాత్మికచింతన తిరిగి హిందువులకు లభించగలవనీ, సంఘజీవనంలో ప్రజలమధ్య పరస్పరప్రేమ సహనాలు పెంపొందగలవనీ నిర్మాతల ఆశయం. ★

"'ఇతను మీతో మాట్లాడాలిట' అన్నాడు పహరా.

"'ఏమంటాడు?' అని ఒకడడిగాడు. నాయకుడక్కడ లేనందువల్ల అతని బదులు నాయకత్వం వహించినట్లున్నాడతను.

"'నాకీ గొడ్లకాపరితనం అంటే విసుగుపుట్టేసింది' అన్నాడు వాంపా.

"'అవును. అర్థమయింది. అంటే మాలో చేరాలనుకుంటున్నావన్నమాట.'

"'రా రా' అన్నారు కొందరు దొంగలు వాంపాని గుర్తుపట్టి.

"'వస్తాను. కాని మీతో చేరడమే కాదు. నాకు అంతకంటె ఎక్కువే కావాలి'

"'అదేమిటో?'

"'నేను మీకు నాయకుడిగా ఉంటాను.'

"దొంగలు పగలబడి నవ్వారు.

"'అంత పదవి కావాలనుకోడానికి నువ్వేం గొప్పపని చేశావ్?' అన్నాడొకడు.

"'నేను మీ నాయకుడు కకుమేటోను చంపేశాను. ఇప్పుడు నేనతని దుస్తులే వేసుకున్నాను. కౌంట్ సెంట్ ఫెలిష్ ఇంటికి నిప్పంటించాను. అతని ఇంట్లో నా థెరిసాకి పెళ్లిదుస్తులు, నగలు దోచాను.'

"గంటలో లూగీవాంపా దొంగల నాయకుడైనాడు."

కథంతా విని ఫ్రాంజ్ ఆల్బర్ట్ వైపు తిరిగి, "ఏమిటోయ్? లూగీ వాంపాని గురించి నీ ఉద్దేశమేమిటి?" అని అడిగాడు.

"అదంతా ఒట్టిది, అభూత కల్పన. అసలటువంటి వాడు లేడంటాను" అన్నాడు ఆల్బర్ట్.

ఫ్రాంజ్ హోటల్ యజమానివైపు తిరిగి "ఇప్పటికి అతను రోమ్‌నగరప్రాకారాల వద్ద తిరుగుతున్నాడంటారా?" అని అడిగాడు.

"తప్పకుండా తిరుగుతున్నాడు: పైగా అతనికున్న సాహసం ఎవరికీ లేదు."

"పోలీసులు పట్టుకోలేక పోయారా?"

"అందులో ఆశ్చర్యమేముంది? మైదానాల్లో పసుల కాపర్లకి అతనంటే అభిమానం. పల్లెవారితో అతనికి స్నేహం. తీర ప్రాంతంలో అక్రమ వ్యాపారం సాగించేవారితో అతనికి వ్యవహారాలున్నాయి. అతనికోసం కొండల్లో వెతికితే, తీరంవద్ద ఉంటాడు. తీరంవద్ద వెతికితే, సముద్రంలో ఉంటాడు. అతన్ని వెంటాడితే, మాంట్ క్రిస్టో ద్వీపంలోనో ఎల్ గిగిరో ద్వీపంలోనో దాక్కుంటాడు. అక్కడ వెతికితే మరొకచోటుంటాడు."

"ప్రయాణీకులపట్ల అతనెలా ప్రవర్తిస్తాడు?"

"అది నగరానికి అతనుండే దూరాన్నిబట్టి ఉంటుంది. చిక్కినవాళ్లని విడిచిపెట్టడానికి డబ్బడిగి వ్యవధి ఇస్తాడు. అది దూరాన్నిబట్టే ఉంటుంది. గడువు దాటగానే సరిగ్గా ఒక గంట చూస్తాడు. డబ్బు రాకపోయిందంటే చేతికి చిక్కినవాణ్ని బుర్ర బద్దలు కొట్టేస్తాడు. లేదా కత్తితో పొడిచి చంపేస్తాడు."

అప్పుడు గడియారం తొమ్మిదిగంటలు కొట్టింది. ఒక నౌకరువచ్చి "బండి సిద్ధంగా ఉందండి" అని చెప్పాడు.

"అయితే నదు. కలోసియంకి వెడదాం" అన్నాడు ఫ్రాంజ్.

"ఏమిటి? అనుకున్న దారినే వెడతారా?" అని అడిగాడు యజమాని.

"లేదు, లేదు. నగర వీథుల్లోనించే వెడతాం" అన్నాడు ఫ్రాంజ్.

ఆల్బర్ట్ చుట్ట వెలిగించి అన్నాడు: "అయిందీ! నిజంగా నీకు చాలా ధైర్యం ఉందనుకున్నానే!" ★

Regd. No. M 4479

Edited, Printed & Published by S. Sambhu Prasad .at the Andhra Patrika Press, 7,Thambu Chetty St. Madras